Postel No. MBN/08/2016-2018


పురాతనమైన సమస్తరోగాలకు
ఆయుర్వేద చికిత్స
మూల వ్యాధి, తెల్లమచ్చలు, చర్మవ్యాధులతోపాటు అన్ని రకాల నొప్పులకు వనమూలికలతో వైద్యం చేయబడును.
శ్రీ దత్తత్రిలింగేశ్వరాలయము
నారాయణపేట రోడ్డు, ఊట్కూర్‌మండలం
మహబూబ్‌నగర్ జిల్లా సెల్ 9640418895

# వార్తాతరంగాలు

జాతీయ తెలుగు దిన పత్రిక
website: www.vaarthatarangalu.com email:vtarangalu.222208@gmail.com
Published from mahabub nagar సంపుటి :24 సంచిక :111 సంపాదకులు: కోటకొండ ఎడ్ల విజయరాజు శనివారం 09 ఆగస్టు 2025 పేజీలు :12 వేల రూ5 /-




## రిజర్వేషన్లు లేకుండానే
# స్థానిక ఎన్నికలు

**హైదరాబాద్, ఆగస్టు 8:**తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్ నెలాఖరులోపు పూర్తి చేయాలని కోర్టు డెడ్ లైన్ పెట్టింది. ఈ క్రమంలో ప్రభుత్వం తీసుకు వచ్చిన రిజర్వేషన్ల బిల్లు, ఆర్డినెన్స్ ఆమోదం పొందలేదు. ఢిల్లీలో ధర్నా చేసిన సీఎం రేవంత్ ప్రధానిగా రాహుల్ బాధ్యతలు చేపట్టిన తర్వాత బీసీలకు 42 శాతం కోటా ఇస్తామని ప్రకటించారు. అంటే ఇప్పుడు.. రిజర్వేషన్లకు అవకాశం లేదని ప్రభుత్వం కూడా నిర్ణయానికి వచ్చినట్లే అనుకోవచ్చు. మరి ఇప్పుడు స్థానిక ఎన్నికల విషయంలో సీఎం రేవంత్ ఏం చేయబోతున్నారన్నది ఆసక్తికరంగా మారింది. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లపై రాష్ట్రపతి నుండి ఎలాంటి స్పందన లేనందున సాధ్యాసాధ్యాలపై ప్రభుత్వం కసరత్తు చేస్తోందని సీఎం రేవంత్ అంటున్నారు. మా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది కాబట్టే.. ఇక్కడి వరకు వచ్చామమని.. ప్రస్తుతం ప్రభుత్వం ముందు మూడు ఆప్షన్లు ఉన్నాయని రేవంత్ అంటున్నారు. అందులో ఒకటి కేంద్రం ఆమోదం తెలిపే వరకు వేచి చూడాలి. ఇప్పుడల్లా ఆమోదిస్తారన్న నమ్మకం లేదు. స్థానిక ఎన్నికలు నిర్వహించి తీరాల్సిన పరిస్థితి



ఏర్పడింది. అదే సమయంలో ఇక జీవో ఇచ్చి ఎన్నికలకు వెళ్లడం. అయితే జీవో ఇచ్చి ఎన్నికలకు వెళ్తే.. అది న్యాయపరమైన వివాదాల్లో ఇరుక్కుంటుంది. దీని వల్ల స్థానిక సంస్థల ఎన్నికలు ఆలస్యమవుతాయి. మూడో ఆప్షన్ గా 42 శాతం బీసీలుక రిజర్వేషన్ పార్టీ పరంగా ఇచ్చి ఎన్నికలకు వెళ్ళడమని రేవంత్ అన్నారు. ప్రభుత్వం జీవో ఇచ్చి ఎన్నికలకు ఎవరైనా కోర్టుకు పోతే స్టే ఇస్తుంది. రిజర్వేషన్ గురించి అబద్ధపు హామీలు ఇచ్చి నేను ఎన్నికలకి నేను పోలేనన్నారు. సెప్టెంబర్ 30 కల్లా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలి కోర్టు తీర్పు ఉన్న నేపథ్యంలో ఎలా ముందుకు వెళ్ళాలన్నదానిపై చర్చిస్తున్నామన్నారు. తొందరలోనే %ూూజ% సమావేశం ఏర్పాటు చేస్తాం చర్చ చేస్తామని.. గ్రామాల్లో ఎలా ఉంది పరిస్థితి అనేది అడిగి తెలుసుకుంటామంటున్నారు. ఇప్పటికే స్థానిక సంస్థలకు కేంద్రం నుండి వచ్చే నిధులు ఆగిపోయాయాని రేవంత్ అన్నారు. జంతర్ మంతర్ లో నిన్నటి దీక్ష మా నిరసన దేశవ్యాప్తంగా తెలంగాణ బిసి రిజర్వేషన్ కోసం చేస్తున్న పోరాటం తెలియాలి అనే చేశామన్నారు. రాహుల్ గాంధీ శిబు సోరేన్ కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్ళడం జరిగిందన్నారు. రాహుల్ గాంధీ రాలేదు అని ప్రతిపక్షాలు చేసే వ్యాఖ్యలు తాను పట్టించుకోనని తేల్చేశారు. పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలకు వెళ్లడానికి ప్రభుత్వానికి ఎలాంటి ఆటంకాలు ఉండవు.కానీ పాత కోటాతోనే ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వాల్సి ఉంటుంది. దాని వల్ల విపక్షాలు ఎదురుదాడి చేయడానికి అవకాశం ఉంది.

## ఫిరాయింపుల పై
# స్పీకర్ కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్:** బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేల అనర్హత విషయంలో, సుప్రీంకోర్టు ఆదేశాలను అనుసరించి చర్యలు తీసుకుంటున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. అక్టోబర్ 31,2025లోపు నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు పంపించామని వారు సమయం కావాలని కోరినట్టు తెలిపారు.



## రామచంద్రరావుతో
# గువ్వల భేటీ

**హైదరాబాద్, ఆగస్టు 8:** బీఆర్ఎస్‌కు ఈ మధ్య రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బీజేపీలో చేరుతున్నట్టు ప్రకటించారు. ఈ ఉదయం ఆయన బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచందర్‌రావుతో సమావేశమయ్యారు. అనంతరం ఈ విషయాన్ని ప్రకటించారు. సన్నిహితులు అనుచరులతో చర్చించిన తర్వాత కమలం కండువా కప్పుకోవాలని నిర్ణయించుకున్నట్టు బాలరాజు తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీ అనే ప్రచారం జరుగుతున్న వేళ్ల పార్టీ వైపు కొందరు బీఆర్ఎస్‌నేతలు చూస్తున్నారు. ఈ మధ్యే కారు దిగిన గువ్వల బాలరాజు కమలం గూటికి చేరేందుకు సిద్ధమయ్యారు. బీఆర్ఎస్‌కు రాజీనామా చేసిన తర్వాత అచ్చంపేట నియోజకవర్గంలో అనుచరులతో సమావేశమయ్యారు. ఎందుకు గులాబీ పార్టీకి రాజీనామా చేశారో వారికి వివరించారు. చాలా కాలంగా బీఆర్ఎస్ అవమానాలు ఎదుర్కొన్నట్టు బాలరాజు ఆరోపించారు. బడుగు బలహీన వర్గాలు ఏ పదవుల్లో ఉన్నా సరే వారికి బానిసలుగానే ఉండాలనే సిద్ధాంతం పార్టీలో ఎక్కువైందని ఆరోపించారు. ప్రజా సమస్యలపై పోరాటంలో బీఆర్ఎస్ వెనకబడిందని విమర్శించారు. క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో తెలుసుకునే ఆలోచన కూడా అధినాయకత్వం చేయలేదని అన్నారు. ఇప్పుడు తెలంగాణలో ప్రజలకు ప్రత్యామ్నాయంగా బీజేపీ కనిపిస్తోందని బాలరాజు అభిప్రాయపడ్డారు. బీజేపీతో బీఆర్ఎస్ పొత్తు పెట్టుకోవడానికి సిద్ధమవుతోందని ముందే వెళ్లడం మంచిదని ఈ మధ్య ఓ ఫోన్ సంభాషణలో బాలరాజు చెప్పినట్టు ప్రచారం సాగింది. గువ్వల బాలరాజు 2007లో బీఆర్ఎస్‌లో చేరారు. అప్పటి నుంచి పార్టీకి పూర్తి కమిట్‌మెంట్‌తో పని చేశారు. ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. అందుకే 2009లో నాగర్‌కర్నూలు నుంచి లోక్‌సభ స్థానానికి అప్పటి బీఆర్ఎస్ తరఫున పోటీ చేసి ఓడిపోయారు. ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత 2014, 2018లో అచ్చంపేట ఎమ్మెల్యేగా విజయం సాధించారు. గత ఎన్నికల్లో ఓడిపోయారు. ఆ తర్వాత నుంచి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ ఉంచారు. ఇప్పుడు సడెన్‌గా బీఆర్ఎస్‌కు రాజీనామా చేయడంతో అంతా షాక్ అయ్యారు.

## ఉంటే ఆధారాలివ్వు.. లేదంటే
# దేశానికి క్షమాపణ చెప్పు'..
### రాహుల్‌గాంధీ ఆరోపణలకు ఈసీ కౌంటర్...

**న్యూ ఢిల్లీ ఆగస్టు 8**:ఓటర్ల జాబితా లో అక్రమాలు జరుగుతున్నాయని, అధికార బీజేపీ కోసం ఎన్నికల సంఘం ఓట్ల చోరీ కి పాల్పడుతోందని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై భారత ఎన్నికల సంఘం తీవ్రంగా స్పందించింది. రాహుల్ వ్యాఖ్యలను అర్థం పర్థం లేనివిగా అభివర్ణించింది.రాహుల్‌గాంధీ తన ఆరోపణలకు కట్టుబడి ఉంటే తన సంతకంతో ప్రమాణపూర్వకంగా ఫిర్యాదు చేయాలని, లేనిపక్షంలో దేశానికి క్షమాపణ చెప్పాలని ఎన్నికల సంఘం కౌంటర్ ఇచ్చింది. గురువారం సాయంత్రం జరిగిన ఇండియా కూటమి సమావేశంలో పాల్గొన్న రాహుల్ గాంధీ.. 2024 లోక్‌సభ ఎన్నికల సందర్భంగా కర్ణాటకలోని ఓ అసెంబ్లీ సెగ్మెంట్‌లో భారీగా ఓట్ల అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ ఒక ప్రజెంటేషన్ ఇచ్చారు.ఒకే ఓటరు పేరు పలుమార్లు నమోదు కావడం, ఇతర రాష్ట్రాల ఓటర్ల జాబితాలోనూ అదే వ్యక్తి పేరు ఉండటం, ఉనికిలో లేని చిరునామాలలో ఓటర్లు ఉండటం, ఒకే ఇంటి నంబర్‌పై వందలాది ఓట్లు ఉండటం, ఫొటోలు సరిగా లేని గుర్తింపు కార్డులు, కొత్త ఓటర్ల కోసం ఉద్దేశించిన ఫారం-6 దుర్వినియోగం లాంటి అనేక అవకతవకలను తాము తమ సర్వేలో గుర్తించామని తన ప్రజెంటేషన్‌లో రాహుల్‌గాంధీ వివరించారు.అదేవిధంగా అధికార బీజేపీకి ప్రయోజనం




చేకూర్చేలా ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్‌ను రూపొందించిందని, డిజిటల్ ఓటర్ల జాబితాను తమకు ఇవ్వడానికి నిరాకరించిందని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ ఆరోపణలను ఈసీ తీవ్రంగా ఖండించింది. 'రాహుల్ గాంధీ తన విశ్లేషణకు, ఈసీపై చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉంటే ప్రమాణ పత్రంపై సంతకం చేయడానికి ఎలాంటి అభ్యంతరం ఉండకూడదు. ఒకవేళ సంతకం చేయకపోతే ఆయన తన విశ్లేషణను నమ్మడం లేదన్నట్టు. అప్పుడు ఆయన దేశానికి క్షమాపణ చెప్పాలి' అని ఈసీ వర్గాలు స్పష్టం వ్యాఖ్యానించాయి.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులను
# పారదర్శకంగా ఎంపిక
**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



**హైదరాబాద్ ఆగస్టు 8:** ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులను పారదర్శకంగా ఎంపిక చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఏ పార్టీ కార్యకర్త అని కూడా చూడకుండా లబ్దిదారులను ఎంపిక చేశామని అన్నారు. ఏడేళ్ల క్రితం నిర్మించిన 592 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పొంగులేటి ప్రారంభించారు. హనుమకొండ బాలసముద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా పేదవాడైతే చాలు ఇళ్లు ఇవ్వాలని అధికారులకు చెప్పామని, పేదల ముఖంలో నవ్వు చూడటమే లక్ష్యం అని తెలియజేశారు. గత ప్రభుత్వం రెండుపడకల గదులను పార్టీ కార్యకర్తలు, కొందరు ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే ఇచ్చిందని అన్నారు. మొదటి విడతలో 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, గత ప్రభుత్వం పదేళ్లపాటు ఎవరికీ రేషన్ కార్డులు ఇవ్వలేదని విమర్శించారు.ఈ ప్రభుత్వం 6.50 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇచ్చిందని కొనియాడారు. గత ప్రభుత్వం రేషన్ కార్డులో భార్య పేరు, పిల్లల పేర్లు చేర్చే అవకాశం కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. రైతుభరోసా కింద రైతుల ఖాతాల్లో 9 రోజుల్లోనే రూ. 9 వేల కోట్లను జమచేశామని పొంగులేటి చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వేల కోట్ల కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించిందని, రూ. లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిందని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అక్రమాలను విచారణ కమిషన్ బయటపెట్టిందని అన్నారు. బిసిలకు రిజర్వేషన్లను పెంచుతూ కాంగ్రెస్ ప్రభుత్వ చట్టం చేసిందని ప్రశంసించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన బిల్లులను కేంద్రంలోని బిజెపి ఆమోదించలేదని పేర్కొన్నారు. బిసి రిజర్వేషన్లకు అడ్డుపడుతున్న బిజెపికి వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు

## ట్యాపింగ్ కేసు నిందితులకు
# ఉరిశిక్ష వేసినా తప్పు లేదు
**కేంద్ర మంత్రి బండి సంజయ్**

**హైదరాబాద్:**వావి వరసుల్లేకుండా, ఎవరు ఏమిటో చూసుకోకుండా ఫోన్లను ట్యాప్ చేశారని.. ట్యాపింగ్ కేసు నిందితులకు ఉరిశిక్ష వేసినా తప్పు లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సాక్షిగా ఆయన సిట్ ఎదుట హాజరయ్యారు. దాదాపుగా గంట సేపు విచారణ తర్వాత బయటకు వచ్చి మీడియాతో మాట్లాడారు. తన ఫోన్లను ట్యాప్ చేసిన విధానం చూసి తాను షాక్‌కు గురయ్యానన్నారు. మావోయిస్టుల ఫోన్ లు ట్యాప్ చేయాల్సింది పోయి మా ఫోన్లు ట్యాప్ చేశారన్నారు. సిట్ అధికారులకు ఆధారాలు సమర్పించే సమయంలో నేనే షాక్ కి గురయ్యానని తెలిపారు. కేవలం నా ఒక్కడి ఫోనే అనేక సార్లు ట్యాప్ చేశారన్నారు. ఫోన్ ట్యాపింగ్ బాధితుల్లో హరీష్ రావు, కవిత కూడా ఉన్నారని.. వావీవరసలు లేకుండా ఫోన్ ట్యాపింగ్ కి పాల్పడ్డారని విమర్శించారు. బండి సంజయ్ తన ఫోన్‌తో పాటు తన కుటుంబ సభ్యులు, సిబ్బంది, అనుచరుల ఫోన్‌లను కూడా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ట్యాప్ చేశారని తాను తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్‌కు అత్యధికంగా గురైన వ్యక్తిని అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, బంధువుల ఫోన్‌లను కూడా ట్యాప్ చేశారని



వెల్లడించారు. తన ఫోన్‌ను మావోయిస్టుల జాబితాలో చేర్చి ట్యాపింగ్ చేసినట్లు తెలిపారు. ఆశ్చర్యకరంగా, కేసీఆర్ అల్లుడి పేరు కూడా ఈ జాబితాలో ఉందని సంచలన వ్యాఖ్యలు చేశారు. సిట్‌కు తన వద్ద ఉన్న ఆధారాలు, సమాచారాన్ని అందజేసినట్లు బండి సంజయ్ తెలిపారు. సిట్ అధికారులు ఫోన్ ట్యాపింగ్ వివరాలను వెల్లడించినప్పుడు తాను షాక్‌కు గురైనట్లు, భార్యాభర్తల ఫోన్‌లను కూడా ట్యాప్ చేసినందుకు బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని "మూర?ంగా" వ్యవహరించిందని విమర్శించారు.

## నిండు కుండలా మారిన
# హుస్సేన్ సాగర్..
**దిగువ ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేసిన**



**హైదరాబాద్ ఆగష్టు 8**:గురువారం రాత్రి హైదరాబాద్ వ్యాప్తంగా వాన దంచికొట్టిన సంగతి తెలిసిందే. దీంతో హైదరాబాద్ నగరం నలు వైపులా వరద పోటెత్తింది. కూకట్‌పల్లి, ఖైరతాబాద్, బేగంపేట్ వైపు నుంచి వరద నీరు భారీగా హుస్సేన్ సాగర్‌కు వచ్చి చేరింది. దీంతో హుస్సేన్ సాగర్ నిండు కుండలా మారింది.హుస్సేన్ సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 514 మీటర్లు కాగా, శుక్రవారం ఉదయం 11 గంటలకు సాగర్ నీటిమట్టం 513.63 మీటర్లకు చేరుకుంది. ప్రస్తుతం హుస్సేన్ సాగర్‌కు 1234 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుంది. ఔట్ ఫ్లో 1523 క్యూసెక్కులుగా ఉంది. ఈ క్రమంలో హుస్సేన్ సాగర్ దిగువ ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు.

# సంపాదకీయం

# సుంకాలు... శాపనార్థాలు!

రాక తప్పదనుకుంటున్న ముప్పు ముంగిట్లోకొచ్చింది. అమెరికా అధ్యక్షపీఠం అధిష్ఠించింది మొదలు నిలకడలేనితనంతో, పొంతనలేని వ్యాఖ్యలతో మిత్రుల్ని, వ్యతిరేకుల్ని కూడా సమానంగా ఇరకాటంలో పడేస్తున్న డోనాల్డ్ ట్రంప్... గతంలో హెచ్చరించినట్టే సుంకాల మోత మోగించారు. శుక్రవారం నుంచి భారత్ నుంచి వచ్చే సరుకులపై 25 శాతం సుంకాలు విధిస్తామని, ఇవిగాక రష్యా నుంచి ముడిచమురు, రక్షణ సామగ్రి కొంటున్నందుకు అదనంగా జరి మానా ఉంటుందని ప్రకటించారు. అది ఎంత శాతమో చెప్పకపోయినా రష్యాతో వాణిజ్యం సాగించే భారత్, చైనాలపై 500 శాతం వరకూ అదనపు సుంకాలుంటాయని ఆయన లోగడ ప్రకటించారు. కనుక ఈ సుంకాల కన్నా జరిమానా వాటాయే ఎక్కువుంటుందని అంచనా వేయొచ్చు. తన ఆదేశాలను ఔదలదాల్చనందుకు మన ఆర్థిక వ్యవస్థను 'మృత ఆర్థిక వ్యవస్థ'గా దూషించారు. అనాల్సిన వన్నీ అన్నాక 'ఇంకా భారత్‌తో చర్చలు జరుగుతున్నాయి. ఏం జరుగుతుందో చూద్దాం' అని ముక్తాయించారు. ఆయన హుకుం అమలైతే వస్త్రాలు, రొయ్యలు, ఆభర ణాలు, వజ్రాలు, తోలు ఉత్పత్తులు వగైరాలపై తీవ్ర ప్రభావం పడుతుందనీ, ఆ రంగాల్లో ఉపాధి దెబ్బతింటుందనీ నిపుణుల అంచనా. ఈ రంగాల్లో 8,700 కోట్ల డాలర్ల విలువైన ఎగుమతులుంటున్నాయి. ఈ ఏడాది జీడీపీ 6.5 శాతానికి మించి వుండొచ్చని అంచనాలున్నాయి. తాజా పరిణామాల నేపథ్యంలో అది బాగా తగ్గవచ్చంటున్నారు. ట్రంప్‌కు దౌత్య మర్యాదల సంగతి అటుంచి వ్యక్తిగా ఎలా మెలగాలో కూడా తెలియదు. బహిరంగ బెదిరింపులకు దిగటం, అన్యాయమని అందరికీ తెలిసేలా ప్రవర్తించటం ఆయన నైజం. బ్రెజిల్ సంగతే తీసుకుంటే అక్కడ ఆ మధ్య అధికారం కోల్పోయిన బోల్సొనారో ఆయ నకు ఇష్టుడు. కనుక అతనిపైవున్న నేరారోపణలు ఉపసంహరించి వదిలేయమని తాఖీదు పంపారు. అంగీకరించనందుకు అదనపు సుంకాలు విధించారు. దేశాలకు సార్వభౌమత్వం ఉంటుందనీ, దానికి లోబడి సంబంధాలు నెరపాలనీ ఆయన భావించరు. వాణిజ్య ఒప్పందాలు సాకారం కావాలంటే వాటిని కుదుర్చుకోదల్చుకున్న రెండు పక్షాలకూ పరస్పర విశ్వాసం, నమ్మకం ఉండాలి. ఓపిగ్గా చర్చించాలి. బ్రిటన్‌తో మనకు ఇటీవల కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందమే ఇందుకు ఉదాహరణ. దాదాపు మూడేళ్లపాటు ఆ ఒప్పందంపై చర్చలు సాగాయి. ఒప్పందం అన్నాక ఇచ్చిపుచ్చుకోవడా లుంటాయి. 'మేం పుచ్చుకుంటాం... ఇవ్వం' అంటున్నారు. 'మాతో ఒప్పందానికి భారత్ సుముఖంగా వుంది... ఇక సంతకాలే తరువాయి' అంటూ చాన్నాళ్ల క్రితమే మన ప్రభుత్వం తరఫున తానే ప్రకటించారు. ట్రంప్ ఆగ్రహావేశాలకు వేరే కారణాలున్నాయి. మన సాగు, పాడి రంగాలను పరిరక్షించేందుకు అమెరికా నుంచి వచ్చే ఆ ఉత్పత్తులపై మన దేశం అధిక సుంకాలు విధిస్తోంది. ఇందులో సహేతుకత ఉంది. అమెరికాలో ఆ రంగాలకు భారీ సబ్సిడీలుంటాయి. దాంతో తమ ఉత్పత్తుల్ని వేరే దేశాల్లో కారుచౌకగా అమ్ముకోవటానికి వీలుంటుంది. అమెరికాతో పోలిస్తే మన సబ్సిడీలు చాలా తక్కువ. అవి రైతులకు లాభదాయకం కాకపోగా, ఆ రెండు రంగాల్లోనూ వ్యయం విపరీ తంగా పెరిగింది. రైతులు అధిక వడ్డీకి బయట అప్పులు చే యాల్సి వస్తోంది. తీరా గిట్టుబాటు ధర లభించక, అప్పులు తీరక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ట్రంప్ ఒత్తిడి చేస్తున్నట్టు అధిక సుంకాలు తొలగిస్తే ఈ సంక్షోభం మరింత పెరుగుతుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఆసరాగా ఉన్న ఆ రంగాలు తీవ్రంగా దెబ్బతింటాయి. నిజానికి ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీవో)లో చేరినప్పుడే మన పాలకులు నిక్కచ్చిగా ఉండాల్సింది. కానీ దాటవేత ధోరణి ప్రదర్శించారు. రష్యాతో వాణిజ్యంపైనా ఇంతే. అంత్య నిష్ఠూరం కన్నా ఆది నిష్ఠూరం మేలన్నట్టు ఉంటే వేరుగా ఉండేది. కానీ మన దేశం వారి ఆదేశాలు పాటించింది. 2009%–%13 మధ్య మన ఆయుధ కొనుగోళ్లలో రష్యా వాటా 76 శాతం. అదిప్పుడు 36 శాతానికి పడిపోయింది. దీన్ని ఆపేయాలని, తన ఎఫ్%–%35 యుద్ధ విమానాలు, ఎంక్యూ%–%9బి డ్రోన్లు, పీ%–%81 సాగర ప్రాంత గస్తీ విమానాలు కొనితీరాలని అమెరికా ఒత్తిడి తెస్తోంది. నిజానికి భారత్‌కు ఆయుధ అమ్మకాలపై 1960 ప్రాంతాల్లో అమెరికా నిషేధం విధించబట్టే రష్యాపై ఆధారపడటం పెరిగింది. ముడి చమురు విషయానికొస్తే మొన్న ఫిబ్రవరికి రష్యా నుంచి కొనుగోళ్లు 25 శాతం మేర పడిపోయాయి. అదే సమయంలో అమెరికా నుంచి కొనుగోళ్లు వంద శాతం పెరిగాయి. తన అంధభక్త గణాన్ని సంతృప్తిపరచటం కోసం, ఓటుబ్యాంకు పెంచుకోవటం కోసం ట్రంప్ దశాబ్దాల తరబడి ఎంతో ఓపిగ్గా నిర్మించుకుంటూ వచ్చిన ఇరు దేశాల సంబంధాలపైనా గొడ్డలి వేటు వేశారు. దీని పర్యవ సానాలు మనపై ఉన్నట్టే, అమెరికాపైనా ఉంటాయి. ఆయన ధోరణి మారకపోతే మన ఆర్థిక వ్యవస్థ మాటేమోగానీ... అమెరికా ఆర్థిక వ్యవస్థ 'మృతప్రాయం' కావటం ఖాయం.

# నేడు రాఖీ పౌర్ణమి

## అక్కతమ్ముళ్ళ, అన్నచెల్లెల అనుబంధానికీ ప్రతిక ఈ రక్ష బంధన్

రాఖీ, రక్షా బంధన్ లేదా రాఖీ పౌర్ణమి అని పిలిచే ఈ పండుగను కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి లేదా జంద్యాల పౌర్ణమి అని కూడా పిలుస్తారు. అన్నాచెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారు. కొంతకాలం క్రితం వరకూ ఉత్తర, పశ్చిమ భారతదేశాలలో ఈ పండుగను చాలా వైభవంగా జరుపుకునేవారు. ఇప్పుడు దేశమంతా జరుపుతున్నారు. అన్నకుగాని తమ్మునికిగాని ప్రేమ సూచకంగా సోదరి కట్టే రాఖీ అని పిలిచే ఒక పట్టీని కట్టడం ఈ పండుగ ప్రధాన విశేషం. రాఖీ అనగా రక్షణ బంధం. ఇది అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముల్లు జరుపుకునే మహోత్తరమైన పండుగ. చెల్లి తన అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేదే ఈ రాఖీ. ఈ రోజు బ్రాహ్మణులు నూతన యజ్ఞోపవీతధారణలు చేసి విద్యార్థులకు వేదపఠనం ప్రారంభిస్తారు. వేదపండితులు వేదాలను వల్లెవేయడం అంటేటీ ఆ వృత్తి చెయ్యడం ఈ రోజునుండే ప్రారంభిస్తారు. ఆ విధంగా వీరు ఈరోజు వేదాలన్నింటిని ప్రారంభ ఋక్కును, చివరి ఋక్కును పఠిస్తారు. కాలక్రమంలో ఈ రోజు "రక్షాబంధన్ లేక రాఖీ" పండుగగా ప్రాచుర్యం పొందసాగింది. ఈ రక్షాబంధనము ఈ దిగువ మంత్రాన్ని పఠిస్తూ భార్య – భర్తకు, సోదరి – సోదరునకు యుద్ధానికి వెళ్ళే వీరునకు విజయప్రాప్తి కోసం ఈ రక్షాబంధనన కడుతూఉంటారు. యేన బద్ధో బలీరాజా దానవేంద్రో మహాబలఃఐ తేన త్వామభి బధ్నామి రక్షమాచల మాచలఃఐ శ్రీ మహావిష్ణువు శక్తిచే మహాబలుడు అయిన బలిచక్రవర్తిని బంధించినట్లుగా ఓ రక్షాబంధనమా! నీవు చలించక వీనికి రక్షణ కల్పించుము అని మంత్రార్థం. ఈ – రక్షాబంధన్ ఎలా ప్రారంభమైనది అంటే! ఈ గాథ మనకు మంచి ప్రామాణిక మవుతుంది. పూర్వం దేవతలకు – రాక్షసులకు మధ్య



పుష్కరకాలం యుద్ధము సాగింది. ఆ యుద్ధములో ఓడిపోయిన దేవతల రాజు దేవేంద్రుడు నిర్వీర్యుడై తన పరివారమంతటిని కూడగట్టుకుని 'అమరావతి' లో తలదాచుకుంటాడు. అట్టి భర్తనిస్సహాయతను గమనించిన ఇంద్రాణి 'శచీదేవి' తగు తరుణోపాయమునకై ఆలోచిస్తూ ఉన్న సమయాన ఆ రాక్షసరాజు చివరకు 'అమరావతి'ని కూడా దిగ్బంధన చేయబోతున్నాడు అని గ్రహించి, భర్త దేవేంద్రునకు 'సమరోత్సాహము' పురికొలిపినది. సరిగా ఆరోజు "శ్రావణ పూర్ణిమ" అగుటచేత 'పార్వతీ పరమేశ్వరులను', లక్ష్మీ నారాయణులను పూజించి ఆ పూజించబడిన "రక్షా" దేవేంద్రుని చేతికి కడుతుంది. అది గమనించిన దేవతలందరు వారు పూజించిన రక్షలు తెచ్చి ఇంద్రునకు కట్టి ఇంద్రుని విజయాత్రకు అండగా నిలచి, తిరిగి 'త్రిలోకాధిపత్యాన్ని' పొందారు. ఆనాడు శచీదేవి ప్రారంభించిన 'ఆ రక్షాబంధనోత్సవం' నేడు అది 'రాఖీ' పండుగ ఆచారమైనది. ప్రాచీన గాథ " యేన బద్ధో బలీ రాజా దానవేంద్రో మహాబలః తేన త్వా మభిబధ్నామి రక్షే మా చల మా చల" భావం– ఓ రక్షాబంధమా! మహాబలవంతుడూ,రాక్షసరాజు అయిన బలిచక్రవర్తిని బంధించినావు. కాబట్టే నేను నిన్ను ధరస్తున్నాను. శ్రీ మహావిష్ణువు బలిచక్రవర్తికోరిక మేరకు అతనితోపాటు పాతాళంలో ఉండిపోతాడు. శ్రీమహాలక్ష్మీ వెళ్లి బలిచక్రవర్తికి రక్షాబంధంకట్టి, తన భర్తను వైకుంఠానికి తీసుకొనిపోతుంది. అందుకే రక్షాబంధానికి ఇంత ప్రాధాన్య ఏర్పడింది. ఈ రాఖీకి ఉన్న పవిత్రత ఏమిటంటే భార్య – భర్తకు, సోదరి – సోదరులకు కట్టే రఖీద్వారా వారి వారు తలపెట్టే కార్యములు విజయవంతమై సుఖసంపదలు కలగాలని, వారి మాన మర్యాదలకు వారు బాసటగా ఉండాలని ఆకాంక్షించే సత్ సంప్రదాయమే ఈ 'రాఖీ' విశిష్టత. అలా రాఖీలు కట్టించుకున్న భర్తలు, సోదరులు వార్కి నూతన వస్త్రాలు చిరుకానుకలు సమర్పించి, అందరు కలసి చక్కని విందు సేవిస్తారు. విదేశీయులు మనదేశాన్ని పాలిస్తున్న రోజులలో మొగాలాయిల దుర్నీతికి దురంతాలకు ఏమాత్రం అడ్డూ అపూ అనేది లేకుండా పోయేది. హిందూ జాతి వారి కబంధహస్తాలలో నలిగిపోయేది. స్త్రీలు వారి మాన ప్రాణరక్షణకై వీరులైన యోధులను గుర్తించి వార్కి 'రక్షాబంధనం' కట్టి వారు చూసే సోదర భావముతో, రక్షణ పొందేవారు. ఒకసారి 'రాణి కర్ణావతి' శత్రువులు తన దుర్గాన్ని ముట్టడించినప్పుడు 'ఢిల్లీపాదుషాకు' రాఖీ పంపగా ఆమెను సోదరిగా భావించి శత్రువులను తరిమికొట్టి ఆ సోదరి ఇంట భగినీ హస్తభోజనంచేసి, కానుకలు సమర్పించినట్లు గాథలు ఉన్నాయి. అట్టి శ్రావణ పూర్ణిమ లేక జంధ్యాల పూర్ణిమ, రాఖీ లేక రక్షాబంధన్ పండుగ అమితానందంతో జరుపుకుని మన చక్కని భారతీయ సంప్రదాయ విలువలను కాపాడుదాం.

# సుంకాల సవాల్..

# ఇండియాకు ఇదో అవకాశం..

**ముంబై ఆగస్టు 8:**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై విధించిన 50% సుంకాలు భారతీయ ఎగుమతులపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు గానూ ఈ అదనపు 25% సుంకాలను విధించారు. ఈ సంక్షోభ సమయంలో ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా ఈ సవాలును అవకాశంగా మలచుకోవాలని సూచిస్తూ కీలక సంస్కరణలపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. 1991లో విదేశీ మారక నిల్వల సంక్షోభం భారత్‌ను ఆర్థిక సంస్కరణల దిశగా నడిపించినట్లే, ఈ సుంకాల మథనం భారత్‌కు 'అమృతం' లభించే అవకాశాన్ని కల్పించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై విధించిన 50% సుంకాలు, ఇప్పటికే ఉన్న 25% సుంకాలకు అదనంగా 25% 'పెనాల్టీ' సుంకంగా రష్యా నుంచి చమురు కొనుగోలు కారణంగా విధించబడ్డాయి. ఈ సుంకాలు ఆగస్టు 27 నుంచి అమలులోకి రానున్నాయి, ఇవి భారత్ యొక్క 86 బిలియన్ డాలర్ల ఎగుమతులపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి. వస్త్రాలు, ఆక్వా ఉత్పత్తులు, తోలు, ఔషధాలు, ఆటోమొబైల్ రంగాలు వంటి కీలక రంగాలు వెంటనే నష్టపోయే అవకాశం ఉంది. భారత ప్రభుత్వం ఈ సుంకాలను 'అన్యాయం, అసమంజసం' అని విమర్శిస్తూ, దేశ ఆర్థిక భద్రత మరియు ఇంధన అవసరాల కోసం రష్యా నుంచి చమురు కొనుగోలు అవసరమని సమర్థించింది. అయినప్పటికీ, ఈ సుంకాలు భారత ఆర్థిక వృద్ధిని 0.2%–%0.3% వరకు తగ్గించవచ్చని ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు. ఆనంద్ మహీంద్రా ఈ సుంకాల యుద్ధాన్ని 1991 విదేశీ మారక నిల్వల సంక్షోభంతో పోల్చారు, ఇది భారత్‌లో ఆర్థిక సంస్కరణలకు దారితీసింది. ఈ 'సుంకాల మథనం' నుంచి 'అమృతం' పొందేందుకు రెండు కీలక సూచనలను ఆయన ప్రతిపాదించారు. మొదటిది, వ్యాపార సౌలభ్యతను గణనీయంగా మెరుగుపరచడం. సమర్థవంతమైన సింగిల్ విండో క్లియరెన్స్ వ్యవస్థను సృష్టించడం ద్వారా పెట్టుబడులకు భారత్‌ను ఆకర్షణీయ గమ్యస్థానంగా మార్చాలని సూచించారు. రాష్ట్రాలు, కేంద్రం సమన్వయంతో ఈ వ్యవస్థను అమలు చేయాలని, వేగం, సరళత, ఊహాజన్యతను నిర్ధారించాలని ఆయన నొక్కి చెప్పారు. రెండోది, పర్యాటక రంగాన్ని విదేశీ మారక నిల్వలు, ఉపాధి సృష్టికి శక్తివంతమైన సాధనంగా మార్చడం. వీసా ప్రాసెసింగ్‌ను వేగవంతం చేయడం, పర్యాటక కారిడార్‌లను అభివృద్ధి చేయడం, భద్రత, పరిశుభ్రత వంటి అంశాలను మెరుగుపరచడం ద్వారా ఈ రంగాన్ని బలోపేతం చేయాలని ఆయన సూచించారు. మహీంద్రా సూచనలు కేవలం ఈ రెండు అంశాలకే పరిమితం కాదు. ఆయన మరింత విస్తృతమైన సంస్కరణలను ప్రతిపాదించారు, వీటిలో సూక్ష్మ, చిన్న, మధ్య తరగతి పరిశ్రమలకు ద్రవ్య సహాయం, మౌలిక సదుపాయాల అభివృద్ధిని వేగవంతం చేయడం, ఉత్పాదన%–%లింక్డ్ ఇన్సెంటివ్ పథకాల విస్తరణ, తయారీ రంగంలో దిగుమతి సుంకాలను క్రమబద్ధీకరించడం వంటివి ఉన్నాయి. ఈ చర్యలు భారత ఉత్పత్తుల యొక్క పోటీతత్వాన్ని పెంచడంలో సహాయపడతాయని, దీర్ఘకాలంలో ఆర్థిక స్థిరత్వాన్ని నిర్ధారిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఇతర దేశాలు తమ జాతీయ ప్రయోజనాలను ప్రాధాన్యతగా భావిస్తున్నట్లే, భారత్ కూడా స్వావలంబన, ఆర్థిక శక్తిని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. యూరోపియన్ దేశాలైన ఫ్రాన్స్, జర్మనీ సుంకాల ఒత్తిడిని ఎదుర్కొంటూ, రక్షణ ఖర్చులను పెంచడం ద్వారా ఆర్థిక విధానాలను



సవరించడం ద్వారా ఆర్థిక పునరుజ్జీవనానికి పునాది వేశాయి. అదేవిధంగా, కెనడా తన రాష్ట్రాల మధ్య ఉన్న వాణిజ్య అడ్డంకులను తొలగించడం ద్వారా ఆర్థిక సమైక్యతను సాధిస్తోంది. ఈ 'అనూహ్య పరిణామాలు' దీర్ఘకాలంలో ప్రపంచ ఆర్థిక వృద్ధికి దోహదపడతాయని మహీంద్రా అభిప్రాయపడ్డారు. భారత్ కూడా ఈ విధమైన వ్యూహాత్మక సంస్కరణల ద్వారా గ్లోబల్ ఆర్థిక వేదికపై తన స్థానాన్ని బలోపేతం చేసుకోవచ్చని ఆయన సూచించారు. డొనాల్డ్ ట్రంప్ విధించిన 50% సుంకాలు భారత ఎగుమతులపై తీవ్ర ప్రభావం చూపనున్నప్పటికీ, ఆనంద్ మహీంద్రా ఈ సంక్షోభాన్ని ఒక అవకాశంగా మలచుకోవాలని సూచిస్తున్నారు. తయారీ రంగంలో పోటీతత్వాన్ని పెంచే సంస్కరణల ద్వారా భారత్ తన ఆర్థిక స్థిరత్వాన్ని బలోపేతం చేసుకోవచ్చు. మహీంద్రా పిలుపు భారత్‌ను స్వావలంబన, గ్లోబల్ ఆర్థిక వేదికపై నమ్మకమైన శక్తిగా నిలబెట్టే దిశగా ఒక బలమైన మార్గనిర్దేశం.

# డ్రగ్స్ కు ఎడిక్ట్ అవుతున్న డాక్టర్లు

## ఒకే కాలేజీలో 32 మంది

**హైదరాబాద్, ఆగస్టు 8:**వైద్యో నారాయణో హరి అన్నారు..! అంటే వైద్యుడు దేవుడితో సమానం. సమాజంలో డాక్టర్‌కు అంతటి హోదానిచ్చాం మనం. కానీ వరుస ఘటనలు వైద్య వృత్తికే మచ్చ తెచ్చేలా ఉన్నాయి. గతకొన్ని రోజులుగా డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతూ వందలాది మందిని అరెస్ట్ చేసిన ఈగల్ టీమ్.. పక్కా సమాచారంతో మెడిసిటీ మెడికల్ కాలేజీపై ఫోకస్ పెట్టింది. ఆ కాలేజీకి డ్రగ్స్ ఎలా వెళు తున్నాయి..? ఎవరు తీసుకెళ్తున్నారు..? అంటూ నిఘా పెట్టి పలువురిని అరెస్ట్ చేయడంతో పాటు షాకింగ్ విషయాలు వెల్లడించారు అధికారులు. లేటెస్ట్‌గా ఈగల్ టీమ్‌కి దొరికిన డాక్టర్స్ డ్రగ్స్ డైరీ షాక్‌కి గురిచేస్తోంది. అటు పెడ్లర్ల లావాదేవీలు చూసి అధికారులే అవాక్కయ్యారు. జరీనాభాను, అర్ఫాత్ ఖాన్.. ఇద్దరు డ్రగ్స్ పెడ్లర్లను పట్టుకున్నారు ఈగల్ టీమ్ అధికారులు. ఆ ఇద్దరి ఫోన్ కాల్స్, యూపీఐ ట్రాన్సాక్షన్‌ను ట్రాక్ చేసి 100 మంది డ్రగ్స్ కన్స్యూమర్స్‌ను పట్టుకున్నారు. ఆ వందమందిలో 32మంది మెడిసిటీ కాలేజీకి చెందిన మెడికోలు ఉండటం షాక్‌కు గురిచేస్తోంది. ఆ ముప్పై రెండు మందికి డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా.. తొమ్మిది మందికి పాజిటివ్ వచ్చింది. పాజిటివ్ వచ్చినవారిలో ఇద్దరు మహిళా డాక్టర్లు ఉన్నట్లు తేల్చారు. ఈగల్ టీమ్‌కి దొరికిన ఇద్దరు పెడ్లర్లు మామూలోళ్లు కాదు..! అర్ఫాత్‌ఖాన్, జరీనాభానును అరెస్ట్ చేసిన అధికారులు విస్తుపోయే వాస్తవాలు వెల్లడించారు. అర్ఫాత్‌ఖాన్ దగ్గర నుంచి 6కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. జరీనాభాను అకౌంట్ నుంచి జరిగిన ట్రాన్సాక్షన్స్ చూసి అధికారులే షాక్ అయ్యారు. కోటి యాభై లక్షల రూపాయల లావాదేవీలను గుర్తించారు. అందులో 26 లక్షల రూపాయలు హైదరాబాద్‌కు చెందిన డీలర్స్ నుంచి వచ్చినట్లు తెలిపారు. డ్రగ్స్ సరఫరా, ఆర్థిక లావాదేవీలు అటుంచితే%ౌ% ముంబై, గోవా నుంచి డ్రగ్స్ తీసుకొచ్చి విక్రయిస్తున్నట్లు వెల్లడించారు అధికారులు. ఈ ఇద్దరికి సుమారు 100మంది డ్రగ్స్ డీలర్లతో లింకులున్నట్లు గుర్తించారు. అందులో 51మంది హైదరాబాద్‌లో ఉన్నట్లు తేల్చారు. వాళ్లను పట్టుకునేందుకు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇతర రాష్ట్రాలకు చెందినవాళ్లను వదిలిపెట్టే ప్రసక్తే లేదంటున్నారు. మొత్తంగా%ౌ% మెడిసిన్ వెళ్లాల్సిన మెడికల్ కాలేజీకి డ్రగ్స్ వెళ్లడం ఆందోళన కలిగిస్తోంది..! ఒకే కాలేజీకి చెందిన 32 మంది మెడికోలు డ్రగ్స్‌కు బానిసవ్వడం షాక్‌కి గురిచేస్తోంది. ఈ ఘటనను సీరియస్‌గా తీసుకున్న అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. దొరికిన ఇద్దరు పెడ్లర్లతో లింక్స్ ఉన్న ఏ ఒక్కరినీ వదిలేదే లేదంటున్నారు.



# బీసీలపై ఒక్కసారి ప్రేమ...

హైదరాబాద్, ఆగస్టు :కుల రాజకీయాలు బాగా పెరిగిపోయాయి కాబట్టి ఓసీల్లో కూడా ఫలానా కులంవారి ఓట్లు ఎన్ని ఉన్నాయి, బీసీల్లో ఫలానా వర్గం వారి ఓట్లు ఎన్ని ఉన్నాయనే లెక్కలు బయటకు తీసిమరీ గెలుపు లెక్కలు వేసుకుంటారు నాయకులు. ఈ లెక్కలు ఎలా ఉన్నా.. దాదాపు అన్ని నియోజకవర్గాల్లో బీసీలకు మెజార్టీ ఓట్లు ఉంటాయి. గంపగుత్తగా బీసీ ఓట్లు కొల్లగొడితే చాలు ఆ అభ్యర్థి విజయం గ్యారెంటీ. కానీ అది అసాధ్యం అని అందరికీ తెలుసు. అందుకే ఒక్కోసారి ఒక్కో రకంగా బీసీలకు దగ్గరయ్యే ప్రయత్నం చేస్తుంటాయి రాజకీయ పార్టీలు. తెలంగాణలో బీసీ రాజకీయాలు.. తెలంగాణకు ఒక ఎస్సీని తొలి ముఖ్యమంత్రిగా చేస్తామని చెప్పి అప్పట్లో ఆ సామాజిక వర్గానికి మరింత దగ్గరయ్యారు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్. కానీ పార్టీ అధికారంలోకి వచ్చాక కేసీఆర్ ఎన్ని పిల్లిమొగ్గలు వేశారో అందరికీ తెలుసు. ఇక అధికారంలో ఉన్నప్పుడు బీసీలకు ఆ పార్టీ చేసింది శూన్యం అనే చెప్పాలి. కాంగ్రెస్ విషయానికొస్తే.. అధికారంలోకి వచ్చిన వెంటనే కులగణన చేపట్టి అతి పెద్ద సాహసం చేసింది కాంగ్రెస్. అంతే కాదు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లు ఆమోదించి, కేంద్రానికి పంపించారు సీఎం రేవంత్ రెడ్డి. అక్కడితో కథ సుఖాంతం కాలేదు. ఆ రిజర్వేషన్లకు కేంద్రం మోకాలడ్డింది. దీంతో మళ్లీ గొడవ మొదలైంది. బీసీలకోసం పాటుపడేది మేమంటే మేమంటూ అన్ని పార్టీలూ చెప్పుకుంటున్నాయి. అదే సమయంలో బీసీలకు అన్యాయం చేస్తోంది మీరంటే మీరంటూ ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారు నేతలు. కాంగ్రెస్ పాత్ర ఏంటి..? బీసీ రిజర్వేషన్ బిల్లుని అసెంబ్లీలో ఆమోదింపజేసి కేంద్రానికి పంపించింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఆ రిజర్వేషన్ పై రాష్ట్రపతి ఆమోదముద్ర వేస్తే చట్టం చెల్లుబాటవుతుంది. కానీ రాష్ట్రపతి




కేంద్రం అనుమతితోనే ఆ పనిచేయాలి, అంటే ఇక్కడ కేంద్రానికి బీసీ రిజర్వేషన్లను 42శాతానికి పెంచడం ఇష్టం లేదని చెప్పాలి. దీంతో కాంగ్రెస్ పోరుబాటకు సిద్ధమైంది. అవసరమైతే ఢిల్లీలో ధర్నాకు దిగుతామని హెచ్చరించారు సీఎం రేవంత్ రెడ్డి. ఈలోగా తెలంగాణలో స్థానిక ఎన్నికలు రాబోతుండటంతో తమ పార్టీ తరపున బీసీలకు 42శాతం సీట్లు కేటాయించడానికి ఆయన సిద్ధమవుతున్నారు. అదే జరిగితే, బీసీల ఓట్లు కాంగ్రెస్ వైపు మరలుతాయనడంలో సందేహం లేదు. బీజేపీ ఏమంటోంది? బీసీ బిల్లుని అడ్డుకుంటున్నారన్న అపవాదు బీజేపీపై ఉంది. అయితే తెలివిగా ఆ పార్టీ తప్పించుకోవాలని చూస్తోంది. తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లు ప్రకారం 42 శాతంలో ముస్లింలకు 10శాతం రిజర్వేషన్లు కలిపే ఉన్నాయని, కేవలం బీసీలకు 32శాతం రిజర్వేషన్లు మాత్రమే అమలవుతాయని అంటున్నారు బీజేపీ నేతలు. అందుకే తాము ఆ బిల్లుని వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. ముస్లింలకు కేటాయించిన 10శాతం రిజర్వేష్లు తీసేసి కేవలం బీసీలకే 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తే వెంటనే ఆ బిల్లుకి ఆమోద ముద్ర వేయిస్తామని అంటున్నారు. మతపరమైన రిజర్వేషన్లకు తాము వ్యతిరేకం అంటున్న బీజేపీ, బీసీలపై ప్రేమ చూపిస్తున్నట్టుగా కలరింగ్ ఇస్తోంది. బీఆర్ఎస్ వాదన ఏంటి? బీసీ రిజర్వేషన్ బిల్లు విషయంలో బీఆర్ఎస్ సందిగ్ధంలో ఉంది. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని, బీజేపీ బిల్లు ఆమోదానికి అడ్డుపడుతోందని అంటోంది బీఆర్ఎస్. తమ హయాంలో బీసీ రిజర్వేషన్ గురించి ఎందుకు ఆలోచించలేదనే ప్రశ్న వస్తే మాత్రం సమాధానం చెప్పడానికి బీఆర్ఎస్ నేతలు తడబడుతున్నారు. బీసీ గర్జన అంటూ హడావిడి చేశారు కానీ, చివరకు చప్పబడ్డారు. కొత్తగా కవిత బీసీ రాగం అందుకోవడం కూడా పరోక్షంగా బీఆర్ఎస్ ని ఇరుకునపెడుతోంది. బీఆర్ఎస్ 9 ఏళ్లు అధికారంలో ఉన్నప్పుడు పూలే విగ్రహం ఊసే ఎత్తని కవిత, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బీసీ నాయకుల విగ్రహాలంటూ హడావిడి చేయడం హాస్యాస్పదంగా మారింది. ఇక బీసీ బిల్లు విషయంలో కవిత కాంగ్రెస్ ని సమర్థిస్తున్నా.. అది చట్టంగా మారకపోవడంలో ఆ పార్టీ ఉదాసీనత కూడా ఉందని అంటోంది. మూడు పార్టీల్లో ఎవరికి బీసీలపై ఎక్కువ ప్రేమ ఉంది, ఎవరిది కపట ప్రేమ అని చెప్పడం కాస్త కష్టమే. కానీ అన్ని పార్టీలకు బీసీల ఓట్లు మాత్రం కావాలి, వాటి ద్వారా వచ్చే ప్రతిఫలాన్ని అనుభవించాలి అని ఉంటుంది. అయితే ఇక్కడ కాంగ్రెస్ ముందడుగు వేయడం మిగతా పార్టీలకు ఇబ్బందిగా మారింది. బీసీ బిల్లు చట్టంగా మారితే కచ్చితంగా అది కాంగ్రెస్ ఘనతే అవుతుంది. రాష్ట్ర విభజన విషయంలో కాంగ్రెస్ అన్నీ తానై చేసినా.. తెలంగాణలో 9 ఏళ్లు అధికారానికి దూరం కావాల్సి వచ్చింది. ఇటు ఏపీలో పార్టీ పూర్తిగా శవాసనం నుంచి కదలనంటోంది. బీసీ బిల్లు విషయంలో అయినా క్రెడిట్ తీసుకోవడంలో కాంగ్రెస్ ముందుంటుందో లేక వెనకబడుతుందో చూడాలి.

## 'బీజేపీలోకి 5 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు'



హైదరాబాద్, ఆగస్ట్ : తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు బాంబు పేల్చారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలు బీజేపీలో చేరేందుకు తమతో టచ్‌లో ఉన్నారని స్పష్టం చేశారు. ఆ ఎమ్మెల్యేలు ఎవరనేది త్వరలో చెబుతామన్నారు. వారు.. మా పార్టీలోకి చేరే తేదీలు సైతం తెలియజేస్తామని చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఏబీఎన్‌తో రాష్ట్ర బీజేపీ చీఫ్ రాంచందర్ రావు మాట్లాడుతూ.. ఆ పార్టీ నాయకత్వంపై నమ్మకం లేక తమ వైపు వారు చూస్తున్నారని పేర్కొన్నారు. అయితే ఆ పార్టీ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలే కాదని.. ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశముందన్నారు. ఇక ఆగస్ట్ 10వ తేదీన బీజేపీలో అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు చేరనున్నారని తెలిపారు. ఇది ఆరంభం మాత్రమేనని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఇలా పార్టీలో చేరే వారి సంఖ్య భారీగా పెరుగుతుందన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగిస్తేనే అసలు దోషులు బయటకు వస్తారని ఆయన అభిప్రాయపడ్డారు. ఓటమి భయం తోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లడం లేదని తెలిపారు. అయితే ఓటర్ల జాబితా అంశంపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు అయన అసహనానికి పరాకాష్ట అని అభివర్ణించారు. బీసీల మీద ప్రేమ.. సీఎం రేవంత్ రెడ్డికి కొత్తగా వచ్చిందంటూ ఎద్దేవా చేశారు.

## సుంకాలకు బెదరం..
# ప్రధాని మోదీ స్పష్టం

**భారతీయ ప్రయోజనాలకే తాము అత్యంత ప్రాధాన్యత**

**అందుకు ఎంత మూల్యం చెల్లించడానికైనా వెనుకాడబోము**



న్యూఢిల్లీ ఆగస్టు 8: భారతదేశం ప్రయోజనాలు, భారతీయ రైతుల ప్రయోజనాలకే తాము అత్యంత ప్రాధాన్యత ఇస్తామని అందుకు ఎంత మూల్యం చెల్లించడానికైనా వెనుకాడబోమని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు కొనసాగిస్తున్నందుకు భారత్‌పై 50శాతం సుంకాలను వి ధించిన ట్రంప్ ఇదే మా సమాధానం అని ప్రధాని వెల్లడించారు. ఎం.ఎస్. స్వామినాథన్ శతాబ్ది ఉత్సవాలో బాగంగా ఓ అంతర్జాతీయ సమావేశంలో ప్రధాని ప్రసంగించారు. భారతీయ రైతులకు అండగా నిలుస్తూ నే, అమెరికా విధించిన సుంకాల భారాన్ని ఎదుర్కొంటామని మోది అన్నారు. మాకు మా రైతుల ప్రయోజనాలే ముఖ్యం అన్నారు. భారతీయ రైతులు, మత్స్యకారులు, పాడి రైతుల ప్రయోజనాలపై రాజీ పడే ప్రసక్తే లేదని నరేంద్ర మోదీ విస్పష్టమైన ప్రకటన చేశారు. ఈ వైఖరి వల్ల భారీ మూల్యం చెల్లించాల్సివస్తుందని తనకు వ్యక్తిగతంగా తెలుసునని అందుకు తాను, భారతదేశం కూడా సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. భారతీయ వస్తువులపై ట్రంప్ అదనంగా 25 శాతం సుంకం విధించిన తర్వాత మొత్తం సుంకాలు 50 శాతం చేరిన నేపథ్యంలో నరేంద్రమోదీ స్వరంలో ధిక్కారం సుస్పష్టమైంది. అమెరికా ఏ దేశం పైనా ఇంత అత్యధికంగా సుంకాలు విధించలేదు. రష్యా నుంచి చమురు, సైనిక సామగ్రి కొనుగోలులో అమెరికా ఆంక్షలకు కట్టుబడి ఉండేందుకు భారతదేశం స్పష్టంగా నిరాకరించడంతో శిక్షగా ట్రంప్ ప్రత్యక్ష చర్యకు పూనుకొన్నారని తేటతెల్లం అయింది. దీని వల్ల భారత- అమెరికా మధ్య వ్యూహాత్మక సంబంధాలను దెబ్బతినడం ఖాయం అని భావిస్తున్నారు. భారతదేశాన్ని అత్యంత మిత్రదేశం అని పిలుస్తూనే, ట్రంప్ కొన్నిరోజులక్రితం రష్యాతో సంబంధాలు కొనసాగిస్తే చర్య తప్పదని హెచ్చరించారు. మొదట 25 శాతం మేరకు సుంకాలు వడ్డిస్తూ, గత బుధవారం మరో 25 శాతం సుంకాలను పెంచనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. డోనాల్డ్ ట్రంప్ చర్యను తీవ్రంగా గర్హిస్తూ, ఇది అన్యాయం, అసమంజసం అని భారత ప్రభుత్వం అభివర్ణించింది. జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు అవసరమైనఅన్ని చర్యలు తీసుకుంటామని ప్రకటించింది. రష్యన్ చమురు దిగుమతుల విషయంలో అమెరికా ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తూనే ఆ దేశంతో యురేనియం, హెక్సాఫ్లోరైడ్ పల్లాడియం, ఎరువులను కొనుగోలు చేయడం విశేషం. భారతీయ రైతులు, మత్స్యకారులు, పాడి రైతులను దెబ్బతీసేవిధంగా అమెరికా వ్యవసాయ మార్కెట్ లో డిజిటల్ వాణిజ్య రంగాలపై నియమాలను వదులుకోడానికి భారతదేశం నిరాకరించడంతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలకు గండి పడింది. ఈ చర్చలు విఫలం కావడంతో సుంకాల కొరడా ఝుళిపించడం అమెరికా నిరాస నిస్పృహలను ప్రతిబింబిస్తోంది

## సిట్ అధికారులకు
## రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్వేచ్ఛ ఇవ్వట్లేదు...

**ఫోన్ ట్యాఫింగ్ కేసులో సిట్ విచారణకు బిజెపి కేంద్రమంత్రి బండి సంజయ్**



హైదరాబాద్ ఆగస్టు 8:సిట్ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్వేచ్ఛ ఇవ్వట్లేదని బిజెపి కేంద్రమంత్రి బండిసంజయ్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సిట్ అధికారుల మీద తనకు నమ్మకం లేదని అన్నారు. ఫోన్ ట్యాఫింగ్ కేసులో సిట్ విచారణకు బండి సంజయ్ హాజరయ్యారు. ఫోన్ ట్యాపింగ్ పై తన వద్ద ఉన్న ఆధారాలను సిట్ విచారణలో సమర్పించారు. మార్గమధ్యలో ఖైరతాబాద్ హనుమాన్ ఆలయానికి వెళ్లి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కమిషన్లు, విచారణ పేరుతో కాలక్షేపం చేస్తున్నారని విమర్శించారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి నాటకాలు ఆడుతున్నాయని, ఎన్ని ఆధారాలు ఉన్నప్పటికీ మాజీ సిఎం కెసిఆర్ కుటుంబంలో ఇప్పటి వరకు ఎవరినీ అరెస్టు చేయలేదని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ కేసును సిబిఐకు అప్పగిస్తే మొత్తం బయటపెడతామని సూచించారు. విచారణకు రావాలని గత నెల తనకు సిట్ నోటీసులు ఇచ్చిందని, పార్లమెంటు సమావేశాల దృష్ట్యా విచారణకు రాలేకపోతున్నట్లు చెప్పానని అన్నారు. ఇవాళ సిట్ విచారణకు హాజరై అడిగిన వివరాలు ఇచ్చానని, తన వద్ద ఉన్న రికార్డులు, ఆధారాలు సిట్ కు అందజేశానని తెలియజేశారు. కేంద్రమంత్రిగా, బాధ్యత గల పౌరుడిగా ఆధారాలు సమర్పించానని, తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ ను మొదట బయటపెట్టిందే తాను అని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ కు మొదటి బాధితుడిని తానే అని అన్నారు. తన కుటుంబ సభ్యులందరిపై ఫోన్లపై నిఘా పెట్టారని బండి సంజయ్ ధ్వజమెత్తారు.

## అలీ బాబా నలభై దొంగల కు
# కేసీఆర్ కుటుంబానికి తేడా లేదు

**కానీ వాళ్ళంతా ప్రతివ్రత లేరు అన్నట్టు మాట్లాడుతున్నారు**

**కేసీఆర్ కుటుంబం అవినీతికి ప్రొఫెసర్లు**

**ఖజానా దోచేయడం ఎలా అనే దాంట్లో ఎక్స్ పర్ట్ లు కేసీఆర్ కుటుంబ సభ్యులు**

**అడ్డంగా దోచి..నంగా నాచి మాటలు మాట్లాడుతున్నారు**

**దొంగలముటలోని సబ్యుడు కొత్త ప్రభాకర్ రెడ్డి మరీ సుద్దపూస మాటలు**

**కొత్త ప్రభాకర్ రెడ్డి నువ్వు నీ ఆస్తి పంచు.. మొగోడివ్ అనిపించుకో**

**దొంగలు మీరు.. నిందలు మాకా..?**

**టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గ రెడ్డి**




హైదరాబాద్ ఆగష్టు 8:రాష్ట్రాన్ని దొరికిందల్లా అంచనాలకు లేకుండా దోసేశారు కేసీఆర్ కుటుంబం అని,అలీ బాబా నలభై దొంగల కు కేసీఆర్ కుటుంబానికి తేడా లేదు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గ రెడ్డి విమర్శించారు.శుక్రవారం గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లడుతు దొంగలముటలోని సబ్యుడు కొత్త ప్రభాకర్ రెడ్డి వాళ్ళంతా ప్రతివ్రత లేరు ప్రతివ్రత లేరు అన్నట్టు మరీ సుద్దపూస మాటలు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేసారు.. కేసీఆర్ కుటుంబం అవినీతికి ప్రొఫెసర్లని, అవినీతిని ఏలా చేయాలో నేర్పడం లో వారు దిట్ట అన్నారు. ఖజానా దోచేయడం ఎలా అనే దాంట్లో ఎక్స్ పర్ట్ లు కేసీఆర్ కుటుంబ సభ్యులుఅడ్డంగా దోచి..నంగా నాచి మాటలు మాట్లాడుతున్నారు దొంగలముటలోని సబ్యుడు కొత్త ప్రభాకర్ రెడ్డి మరీ సుద్దపూస మాటలు విని కార్యకర్తల మీటింగ్ లో ఎమోషన్ అయ్యా.. అది నా బలహీనత అని,కొత్త ప్రభాకర్ రెడ్డి..నా క్యారెక్టర్ ను అంచనా వేయలేవు,జగ్గారెడ్డి గురించి ఎవరిని అడిగినా చెప్తారు నా క్యారెక్టర్...నీ క్యారెక్టర్ కి తేడా చాలా ఉంది నీ దగ్గర ఉన్నంత ఆస్తి నాకు ఉంటే... రైతులకు పంచె వాణ్ణి అని అన్నారు.నా టైం బాగుంది వెయ్యి కోట్లు సంపాదించినా... జనం కి పంచుతానీవెంత...నీ జీవితం ఎంత.. నా వెంట్రుక కు కూడా పనికి రావు నువ్వు కొత్త ప్రభాకర్ రెడ్డి అని తీవ్ర స్థాయిలో జగ్గారెడ్డి ఫైర్ ఐనారు.నీవెంత... నీ జీవితం ఎంత..?నా వెంట్రుక కు కూడా పనికి రావు నువ్వు.మంత్రులు ప్రజలకు ఏదైనా చేద్దాం అంటే డబ్బులు ఎక్కడ ఉన్నాయి...మొత్తం నాకేశారు..నాశనం చేశారుజగ్గారెడ్డి గురించి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా మాట్లాడు. గరిబుల చుట్టూ నేను తిరుగుత . ప్రభాకర్ రెడ్డి చుట్టూ ఎవరు తిరుగుతరు. కేసీఆర్ కి పైసలు ఇవ్వాలి... బి ఫార్మ్ తెచ్చుకోవాలి ప్యాకేజీ ఇవ్వాలి బీ ఫారం తెచ్చుకోవాలి నువ్వు నేను నీలాగా ప్యాకేజీ లీడర్ కాదు నీ తిరుగ బి ఫార్మ్ కొనుక్కొని వచ్చిన నాయకుణ్ణి కాదుఅలీబాబా 40 దొంగల్లో ప్రభాకర్ ఒకడుకాళేశ్వరం లక్ష కోట్లలో 30 శాతం వేసుకున్న.. 30 వేల కోట్లు తినేసి ఉంటారుహరీష్ రావు ప్రాజెక్టు దగ్గర అందుకే పడుకున్నాడుదమ్ముందా ప్రభాకర్ రెడ్డి సమాధానం చెప్పు అని అవాల్ విసిరారు.

## బీసీ రిజర్వేషన్ పై
# మాటల యుద్ధం




హైదరాబాద్, ఆగస్టు 8:బీసీ రిజర్వేషన్ల వ్యవహారం తెలంగాణలో పార్టీల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ముఖ్యంగా కాంగ్రెస్- బీజేపీ మధ్య సవాల్ ప్రతిసవాల్‌లు సాగుతున్నాయి. ఢిల్లీ కేంద్రంగా ధర్నా చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కాషాయ నేతలు మండిపడుతున్నారు. రాహుల్ ప్రధానమంత్రి కాలేదని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పదవి ఊడటం ఖాయమని అంటున్నారు. ఈ క్రమంలోనే కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.తెలంగాణలో బీసీ రిజర్వేషన్ అమలు విషయంలో రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్ చేశారు. ముస్లింలకు ఇచ్చిన పది శాతం రిజర్వేషన్ తీసేసి బిల్లు పంపిస్తే ఆమోదింపజేసేందుకు తాను చొరవ తీసుకుంటానని అన్నారు. ఆ పని చేస్తే తానే రాష్ట్రపతి, ప్రధానమంత్రితో సమావేశమై వారిని ఒప్పిస్తానని అన్నారు. అసదుద్దీన్, అజారుద్దీన్, షబ్బీర్ అలీలు బీసీలు ఎలా అవుతారని వాళ్లను బీసీల్లో చేర్చడం ఏంటని ప్రశ్నించారు. ఈ విషయంలో రేవంత్ సర్కారు పునరాలోచించాలని సూచించారు.ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా ఇప్పుడు తప్పును బీజేపీ, కేంద్రంపై నెట్టేందుకు రేవంత్ సర్కారు ప్రయత్నిస్తోందని కిషన్ రెడ్డి ఫైర్ అయ్యారు. అధికారంలోకి వచ్చిందేకు అమలు కాలని హామీలు ఇచ్చారని ఇప్పుడు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను నాశనం చేశారని అంటున్నారు. వాటిని సరిగా చేయలేకపోయారని ఇప్పుడు బీసీ రిజర్వేషన్ విషయంలో అదే మోసం కంటిన్యూ చేస్తున్నారని అన్నారు. డిక్లరేషన్‌ల పేరుతో ఊదరగొట్టిన కాంగ్రెస్ ఇప్పుడు ఏ వర్గానికి న్యాయం చేయలేదని ఆరోపించారు. చేసిన మోసాలు అన్నింటికీ రాహుల్ గాంధీ, సోనియా గాంధీయే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.బీసీ రిజర్వేషన్‌పై కాంగ్రెస్‌కు, రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి లేదని కిషన్ రెడ్డి ఆరోపించారు. ఢిల్లీలో ధర్నా పెట్టి బీసీ రిజర్వేషన్‌పై మాట్లాడుకుండ గాంధీ కుటుంబం గొప్పలు, ప్రతిపక్షాలు, కేంద్రంపై విమర్శలు చేశారని అన్నారు. ఇలాంటి చిత్తశుద్ధి లేకుండా చేసే డ్రామాలు ప్రజలు గమనిస్తున్నారని అభిప్రాయపడ్డారు.బీసీ రిజర్వేషన్ అంశంలో కిషన్ రెడ్డి చేసిన కామెంట్స్‌పై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. తమ చిత్తశుద్ధిని ప్రజలకు అర్థమైందని అన్నారు. ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్ చేసిన రేవంత్ రెడ్డి తమ కమిట్‌మెంట్ నిరూపించుకున్నామని తెలిపారు. ఢిల్లీ ధర్నాతో గట్టిగానే వాయిస్ వినిపించామన్నారు. ఇప్పుడు బంతి మోదీ కోర్టులో ఉందని వివరించారు. రాష్ట్రపతికి రాజకీయాలతో సంబంధం లేదని చెప్పిన రేవంత్ రెడ్డి.... రాష్ట్రపతి మోదీ చేతుల్లో ఉన్నారా అని బీజేపీ నేతలు చెప్పాలని సెటైర్లు వేశారు.

## కమీషన్ల కోసమే
# కాళేశ్వరం..



: మంత్రి పొంగులేటి

హనుమకొండ: గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును కమీషన్ల కోసమే కట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. జిల్లా కేంద్రంలో డబుల్ బెడ్రూం ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను ఆపేందుకు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కుట్రచేస్తున్నాయని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని మంత్రి పొంగులేటి తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ చూసి, బీఆర్ఎస్ నేతలను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు. అయినా కూడా బీఆర్ఎస్ నేతలు నిస్సిగ్గుగా తమపై ఎదురుదాడి చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పేదవాళ్లకు సక్రమంగా ఇల్లు ఇస్తే ఇవాళ ఇల్లు అడిగేవారు కాదని స్పష్టం చేశారు. ప్రతి పథకంలో కమీషన్ కోసమే నాటి ప్రభుత్వం పని చేసిందని మంత్రి పొంగులేటి ఆరోపించారు. కులం, మతం, పార్టీలతో సంబంధం లేకుండా జిల్లా కేంద్రంలో 592 మందికి డబుల్ బెడ్రూం ఇళ్లు పంపిణీ చేసినట్లు స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం వచ్చిన 18 నెలలుగా సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా దూసుకుపోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమకారిణి రహిమున్నీసాబేగానికి తొలి పట్టా అందించినట్లు మంత్రి పొంగులేటి వెల్లడించారు.

వార్తాతరంగాలు



## కేటీఆర్ కు రాఖీ కట్టిన లగచర్ల గ్రామం రోటిబండ తండాకు చెందిన గిరిజన మహిళలు

**జీవనాధారమైన వ్యవసాయ భూములను లాక్కున్నప్పుడు, తమకు ఒక అన్నలా అండగా నిలిచిన కేటీఆర్ రాఖీ కట్టి తీవ్ర భావోద్వేగానికి గురయిన జ్యోతి అనే మహిళ**



**హైదరాబాద్ ఆగస్టు 8:** భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కొడంగల్ నుంచి వచ్చిన గిరిజన సోదరీమణులు రాఖీ కట్టి తమ కృతజ్ఞతను చాటుకున్నారు. ప్రభుత్వం తమ జీవితాలను, జీవనాధారమైన వ్యవసాయ భూములను లాక్కున్నప్పుడు, తమకు ఒక అన్నలా అండగా నిలిచిన కేటీఆర్‌కు రాఖీ కట్టామని వారు తెలిపారు. కొడంగల్ మండలం లగచర్ల గ్రామం రోటిబండ తండాకు చెందిన జ్యోతి, మరికొంతమంది మహిళలు కేటీఆర్ నివాసానికి వెళ్లి రాఖీ కట్టారు. లగచర్ల భూ పోరాటం సమయంలో నిండు గర్భిణిగా ఉన్న జ్యోతిపై రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, పోలీసులు దౌర్జన్యం చేశారని, ఆమె భర్తను జైలుకు పంపిన, సమయంలో కేటీఆర్ ఢిల్లీ వెళ్లి పలు కమిషన్లకు ఫిర్యాదులు చేసి, జ్యోతితో పాటు లగచర్ల గిరిజనులకు, పేద రైతన్నలకు జరుగుతున్న అన్యాయాన్ని ఢిల్లీ వేదికగా ఎండగట్టారు. దీని ఫలితంగా, ప్రభుత్వం భూసేకరణను వెనక్కి తీసుకుందని వారు తెలిపారు. కేసుల కారణంగా జైలుపాలైన లగచర్ల సోదర సోదరీమణులందరికీ కేటీఆర్ అన్నగా అండగా నిలబడి, న్యాయ సహాయం అందించారని, అందరినీ జైలు నుంచి విడిపించారని వారు తెలియజేశారు. రాఖీ కట్టిన సందర్భంగా జ్యోతి తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. 'ప్రభుత్వం మా భూములు లాక్కొని అన్ని వైపుల నుంచి దాడులు చేసి, మా కుటుంబ సభ్యులను జైల్లో పెడితే, నిండు గర్భిణిగా ఉన్న నాకు కేటీఆర్ అన్న అండగా నిలబడ్డారు. దగ్గరుండి నా బాగోగులు చూసుకున్నారు. నా ఆరోగ్యంతో పాటు నా ప్రసవం వరకు, నా బిడ్డ 'భూమి నాయక్' యోగక్షేమాల కోసం ఒక సొంత సోదరుడిలా అన్ని బాధ్యతలు తీసుకున్నారు' అని జ్యోతి కన్నీళ్లు పెట్టుకున్నారు. కేటీఆర్ మేనమామలా తన బిడ్డకు పేరు పెట్టారని జ్యోతి సంతోషం వ్యక్తం చేశారు. కేటీఆర్ తనకు దేవుడు ఇచ్చిన సోదరుడని ఆమె అన్నారు. కేవలం తమకు మాత్రమే కాకుండా, రాష్ట్రంలో ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ ఆయన అన్నలా ఆదుకుంటారని, అలాంటి కేటీఆర్‌కు, ఈరోజు ఆయన ఇంటికి వచ్చి రాఖీ కట్టడం తమకు చాలా సంతోషంగా ఉందని జ్యోతి తెలిపింది.

## ఆ 20 మంది ఎవరు...



**హైదరాబాద్ ఆగస్టు 8:** తెలంగాణ రాజకీయాల్లో వేడి రాజుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద కాంగ్రెస్ నేత, మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్ర రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. రేవంత్ రెడ్డి వెనక 20 మంది ఆంధ్ర పెట్టుబడిదారులు ఉన్నారు. వారంతా తెలంగాణ సంపదను దోచుకుంటున్నారు. త్వరలోనే వారి బండారం బహిర్గతం చేస్తాను" అంటూ ఆయన సంచలనంగా ప్రకటించారు. ఈ వ్యాఖ్యలతో కాంగ్రెస్ వర్గాల్లో అంతర్గత కలహాలు మళ్ళీ ముదిరే అవకాశాలు కనిపిస్తున్నాయి. రేవంత్ రెడ్డి తాను ముఖ్యమంత్రిగా ఉన్నా, తన మాటలు, వైఖరిని మార్చుకోవాలని సూచించారు. "తన భాష మార్చుకోవాలి.. హావభావాలు మార్చుకోవాలి. గంటల తరబడి మాట్లాడటం కాదు, ఆ శ్రద్ధను పరిపాలనపై చూపించాలి," అని ఆయన హితవు పలికారు. రాజగోపాల్ రెడ్డి, "ఇంకో మూడున్నరేళ్లు ఆయనే సీఎం. ఆ తర్వాత ఎవరు అవుతారు అనేది అధిష్ఠానం, ప్రజలు నిర్ణయిస్తారు," అని చెప్పారు. దీనితో కాంగ్రెస్ పార్టీ లోపలే లీడర్షిప్ పై ఒక స్థిరత్వం లేకపోవడం స్పష్టమవుతోంది. ఇటీవలే కాంగ్రెస్ విజయం సాధించినప్పటికీ, నేతల మధ్య విభేదాలు బయటపడటం పట్ల పౌర సమాజం ఆందోళన వ్యక్తం చేస్తోంది. ముఖ్యంగా రేవంత్ రెడ్డి నాయకత్వంపై పార్టీలోని సీనియర్ నేతల అసంతృప్తి ఇప్పటికీ కొనసాగుతుందనే సంకేతాలు స్పష్టమవుతున్నాయి. ఈ ఆరోపణలపై రేవంత్ రెడ్డి ఎలా స్పందిస్తారో, కాంగ్రెస్ అధిష్టానం ఏమేరకు మధ్యవర్తిత్వం చేస్తుందో చూడాల్సి ఉంది. రాజకీయంగా ఇది తెలంగాణలో కొత్త దిశగా చర్చలకు దారి తీసే అవకాశం ఉంది.

## హ్యామ్ రోడ్లకు వచ్చే వారం టెండర్లు



**హైదరాబాద్, ఆగస్టు :** రాష్ట్రంలో ప్రతిపాదిత హ్యామ్ (హైబ్రిడ్ యాన్యూటీ మోడ్) రోడ్లకు వచ్చే వారం టెండర్లు పిలుస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. తొలి దశలో రూ. ఆరువేల కోట్ల నిధులతో రోడ్ల మరమ్మతులు, అభివృద్ధి పనులు చేపట్టి, వాటిని మూడేండ్లలో పూర్తిచేస్తామని పేర్కొన్నారు. మంత్రి వెంకటరెడ్డి అధ్యక్షతన జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ), కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వశాఖ (మోర్త్) ప్రాజెక్టులపై వివిధ శాఖల అధికారులతో కూడిన టాస్క్‌ఫోర్స్ కమిటీ సచివాలయంలో గురువారం సమావేశమైంది. అనంతరం మంత్రి కోమటిరెడ్డి మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠి నిర్వహించారు. రాష్ట్రంలో జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారుల పనులు, అనుమతులపై ఈ సమావేశంలో చర్చించామని తెలిపారు.

**12న కాంట్రాక్టర్లతో సమావేశం**

ఈ నెల 12న హ్యామ్ రోడ్లపై కాంట్రాక్టర్లతో సమావేశాన్ని ఏర్పాటుచేస్తున్నట్టు వెంకటరెడ్డి వెల్లడించారు. ఫ్యూచర్‌సిటీ నుంచి విజయవాడ వరకు గ్రీన్‌ఫీల్డ్ హైవేను కేంద్రం మంజూరు చేస్తుందన్న ఆశాభావం వ్యక్తంచేశారు. ట్రిపుల్ ఆర్ ఉత్తర భాగానికి ఈ నెలాఖరులోగా కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపే అవకాశం ఉన్నదని గడ్కరీ హామీ ఇచ్చారని చెప్పారు. నల్లగొండ రింగ్‌రోడ్ నిర్మాణానికి టెండర్లు పిలిచినట్టు వెల్లడించారు. సనత్‌నగర్ టిమ్స్ దవాఖాన పనులు తుది దశకు చేరుకున్నాయన్నారు. ఉప్పల్-నారపల్లి ఫ్లైఓవర్ వచ్చే దసరా నాటికి పూర్తవుతుందని చెప్పారు. సినీ కార్మికుల సమస్య కొలిక్కొస్తుందన్న ఆశాభావం వ్యక్తంచేశారు.

## దక్షిణ తెలంగాణకు భారీ వర్ష సూచన..!

**హైదరాబాద్ :** రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. అయితే దక్షిణ తెలంగాణకు భారీ వర్ష సూచన ఉన్నట్టు వాతావరణ శాఖ తెలిపింది. ఉపరితల ఆవర్తనంతో మరో నాలుగు రోజులు వానలు దంచికొట్టనున్నాయని పేర్కొంది. నల్లగొండ, యాదాద్రి, నాగర్‌కర్నూల్, వనపర్తి, మహబూబ్‌నగర్, నారాయణపేట, గద్వాల జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లోనే బయటకు రావాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇక క్యుములో నింబస్ మేఘాల వల్ల ఇవాళ, రేపు రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఇవాళ సాయంత్రం, రాత్రి సమయాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. శుక్రవారం సాయంత్రం కూడా నగరంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. నిన్నటి అంత వర్షం కురిసే అవకాశం లేదని స్పష్టం చేశారు. మధ్యాహ్నం వరకు ఎలాంటి వర్ష సూచన లేదన్నారు. సాయంత్రం వేళ పలుచోట్ల ఉరుములు, మెరుపులు సంభవించనున్నాయి.

# నీట మునిగిన నగరం...



**హైదరాబాద్, ఆగస్టు 8:** కుండపోత వర్షానికి హైదరాబాద్ ఆగమైంది. రాత్రంతా పడుతున్న వాన జనాలను టెన్షన్ పెట్టించింది. ఆకాశానికి చిల్లుపడిందా అన్నట్టుగా క్లౌడ్ బరస్ట్ అయినట్టుగా మేగమంతా వచ్చి భాగ్యనగరంపై పడింది. సాయంత్రం ఇళ్లకు బయల్దేరే ఉద్యోగులు, శ్రావణ శుక్రవారం పూజల కోసం సామాగ్రి కొనుక్కునేందుకు బయటకు వచ్చిన వారంతా తడిసి ముద్దై దారులు వెతుక్కొని ఇంటికి చేరారు. రికార్డు స్థాయిలో కురిసిన వాన భయపెట్టిందిఉదయం ఉక్కపోతతో అల్లాడిపోయిన జనం సాయంత్రానికి వాతావరణం చల్లబడటంతో కాస్త ఉపశమనం పొందారు. అయితే వాన ముంచెత్తుతుందని వారు అనుకోలేదు. ప్రశాంతంగా చల్లగాలిలో ఇంటికి బయల్దేరారు. నాలుగు చినుకులు పడేలోపు ఇంటికి చేరుకుందామని కొందరు, అలాషికారుకు వెళ్లిన వాళ్లు మరికొందరు, ఇలా వివిధ కారణాలతో వెళ్లిన వాళ్లంతా టెన్షన్ పడేలా వాన దంచి కొట్టింది. ఈ రాత్రికి ఇంటికి చేరుకోగలమా అనేలా కమ్మేసింది. ఊపిరి తీసుకునే ఛాన్స్ కూడా అన్ని ప్రాంతాలను కుమ్మిపడేసింది. కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు నీట మునిగిపోయాయని సాధారణంగా చెప్పుకుంటారు. కానీ ఈసారి అన్ని ప్రాంతాలు నీట మునిగాయి. అపార్ట్‌మెంట్‌లలోకి నీరు వచ్చి చేరింది. ఆఫీసుల్లోకి నీరు వచ్చింది. లిఫ్టుల్లోకి కూడా వరద నీరు చేరింది. ఈ ప్రాంతం ఆ ప్రాంతం అని తేడా లేకుండా ఈ చివరి నుంచి ఆ చివరి వరకు ఎక్కడ చూసిన ముంపు సీన్లు కనిపిస్తున్నాయి. అపార్ట్మెంట్‌లలోకి వరద నీరు చేరడంతో కార్లు, ఇతర వాహనాలు నీట మునిగాయి. కొన్ని ప్రాంతాల్లో వాహనాలు కొట్టుకుపోయాయి. వ్యక్తులు కూడా కొట్టుకుపోయారు. బయటకు వెళ్లిన వాళ్లంతా అతి కష్టమ్మీద ఇంటికి చేరుకున్నారు. ఓలా ఉబర్‌లో వాహనాలు కూడా బుక్ కాలేదు. ఇంటికి చేరే దారి నడుచుకుంటూనే వర్షం లో తడుస్తూ చేరుకున్నారు. వర్షం ధారళంగా కురిసింది రెండు గంటలే కానీ దాని ప్రభావం మాత్రం రాత్రంతా ఉంది. ఆ తర్వాత కూడా వాన తెలిపిరి ఇవ్వలేదు. జల్లుల రూపంలో పడుతూనే ఉంది. నీరు నిలిచిపోయిన ప్రాంతాల్లో పర్యటించిన అధికారులు అక్కడి ప్రజలను వేరే ప్రాంతాలకు తరలించారు. వర్షాలు వదిలే వరకు ఎవరూ బయటకు రావద్దని సూచించారు. చాలా ప్రాంతాల్లో డ్రైనేజీలు ఉప్పొంగుతూ కనిపించాయి. ఇది కూడా వరద ఉప్పొంగడటానికి కారణమైంది. హైదరాబాద్‌లో మరోసారి కుండపోత వాన కురిసింది. సరిగ్గా సాయంత్రం వేళ భారీ వర్షం కుమ్మేయడంతో జనజీవనం అస్థవ్యస్తమైంది. తక్కువ సమయంలోనే ఎక్కువ వర్షపాతం నమోదు కావడంతో రోడ్లపై వరద పోటెత్తింది. పలు ప్రాంతాల్లో వరద నీరు చేరింది. పలు కాలనీల్లో లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి వరద నీరు చేరింది. ట్రాఫిక్ క్లియర్ చేసేందుకు జీహెచ్ఎంసీ, ఎస్డీఆర్ఎఫ్, హైడ్రా బృందాలు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. దాదాపు హైదరాబాద్‌లోని అన్ని ప్రాంతాలను వర్షం కుమ్మేసింది. హైదరాబాద్‌లో వర్షపాతం విషయానికి వస్తే.. సిటీలో శేరిలింగంపల్లి జోన్‌లో అత్యధిక వర్షపాతం నమోదైంది. ఇక్కడ 14.3 సెంటీమీటర్ల వర్షం కురిసింది. శ్రీనగర్ కాలనీ, ఖైరతాబాద్, సరూర్‌నగర్ ప్రాంతాల్లో 12 సెంటీమీటర్లకు పైగా వర్షం పడింది. ఉప్పల్, ఎల్బీనగర్, బంజారాహిల్స్ ప్రాంతాల్లో 11 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఇక అమీర్‌పేట్, గచ్చిబౌలి, జూబ్లిహిల్స్, నాగోల్, హయత్‌నగర్ ప్రాంతాల్లో 10 సెంటీమీటర్ల వర్షం కురిసిందని వాతావరణ అధికారులు చెబుతున్నారు.

# పెనాల్టీలు కాదు..బహుమతులు



**కరీంనగర్, ఆగస్టు 8:** వాహనం నడిపే వారైనా ట్రాఫిక్ నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాల్సి ఉంటుంది. లేదంటే భారీగా జరిమానాలు విధిస్తారు. సిగ్నల్ జంపింగ్, రాంగ్ రూట్, ర్యాష్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే.. మీ జేబులు గుల్ల కావాల్సిందే. అయితే ఇక్కడ జరిమానాలు ఒక్కటే చెల్లిస్తే సరిపోతుంది అనుకుంటే పొరపాటే.. చాలా మంది కూడా ఇలానే ఆలోచిస్తారు. అయితే హెల్మెట్ లేకుండా వాహనం నడిపే సమయంలో పొరపాటున ప్రమాదం జరిగితే ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుంది. అప్పుడు ఎంత జరిమానా చెల్లించినా ప్రాణాలు తిరిగి రావు. వీటి అవసరంపై ట్రాఫిక్ పోలీసులు అవగాహన కార్యక్రమాలతో పాటు.. హెల్మెట్ ధరించిన వారికి ప్రోత్సాహకాలు కూడా అందిస్తున్నారు. ట్రాఫిక్ నిబంధనల ప్రకారం ద్వి చక్ర వాహనం నడిపిన వారు ఎవరైనా హెల్మెట్ పెట్టుకోవాల్సిందే. ఇలా చేయని వారికి జరిమానాలు విధించడం జరుగుతుంది. అయితే కొంతమంది వీటిని ట్రాఫిక్ పోలీసుల నుంచి తప్పించుకునే ప్రయత్నంలో భాగంగానే వాడుతున్నారు. దీని వల్ల ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోయే పరిస్థితి వస్తుంది. ఇటువంటి ఘటనలు ఇటీవల హైదరాబాద్‌తో పాటు.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చోటు చేసుకుంటున్నాయి. అయితే.. హెల్మెట్ ధరించడం వల్ల వచ్చే ప్రయోజనాల గురించి ట్రాఫిక్ పోలీసులు నిరంతరం అవగాహన కల్పిస్తున్నారు. అంతే కాకుండా.. హెల్మెట్ పెట్టుకొని డ్రైవింగ్ చేసిన వారికి ప్రోత్సాహకాలు కూడా అందిస్తున్నారు. తాజాగా ఇలా హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనం నడిపిన మహిళలకు ట్రాఫిక్ పోలీసులు చీరలు పంపిణీ చేశారు. రామగుండం ట్రాఫిక్ పోలీసుల వెరైటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని పెద్దపల్లి జిల్లా రామగుండం పోలీస్ కమిషనరేట్ ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ సూచించారు. ఈ మేరకు రామగుండం కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఈరోజు వినూత్న కార్యక్రమానికి ట్రాఫిక్ పోలీసులు శ్రీకారం చుట్టారు. హెల్మెట్ పెట్టుకుని ద్విచక్ర వాహనం నడిపిన మహిళలకు ట్రాఫిక్ పోలీసులు చీరలను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీసులకు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ.. దేశంలో అధికంగా రోడ్డు ప్రమాదాల వల్ల మరణాలు సంభవిస్తున్నాయని అన్నారు. అయితే మనం అజాగ్రత్తగా నడిపినట్లు అయితే మనతోపాటు రోడ్డుపై నడిచేవారు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, రాష్ డ్రైవింగ్, సిగ్నల్ క్రాసింగ్ చేసినట్లయితే చట్ట పరంగా చర్యలు తప్పవన్నారు. అంతేకాకుండా వాహనాలకు సంబంధించి అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలు ఉండాలని సూచించారు. పలుమార్లు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే జైలుకు కూడా వెళ్లాల్సి వస్తుందని హెచ్చరించారు. హెల్మెట్ ధరించడం వల్ల అకస్మాత్తుగా ప్రమాదం సంభవించినా.. తలకు ఎలాంటి గాయం కాకుండా.. ప్రాణాలను నిలుపుకోవచ్చునన్నవారు. హెల్మెట్ ధరించకపోవడం వల్లే ఎంతో మంది తమ ప్రాణాలు కోల్పోయినట్లు రిపోర్ట్స్ తెలుపుతున్నట్లు తెలియజేశారు. ఆగస్టు 1వ తేదీ నుంచి మధ్య ప్రదేశల్ లోని ఇండోర్ జిల్లాలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని.. హెల్మెట్ పెట్టుకోని వారికి పెట్రోల్ బంద్ చేయాలని ఆ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఇలా దేశవ్యాప్తంగా కూడా హెల్మెట్ ధరించడం ఎంత ముఖ్యమో ఇలాంటి కార్యక్రమాల ద్వారా తెలియజేస్తున్నారు.

## అవే ఆరోపణలు...

# మారని రాహుల్ తీరు



**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** చింత చచ్చినా పులుపు చావదంటే ఇదే రాహుల్ జీ. ఎన్నికల్లో దశాబ్దాల మీ పార్టీ కుంభకోణాలు చూసి.. విసిగి వేసారి జనాలు మోడీజీకి పట్టం కడితే ఆయన పాలనను మెచ్చి మూడు సార్లు గద్దెనెక్కిస్తే.. అమెరికా తొత్తుల మాయలోపడి.. ఫండింగ్ అనుసారం బీజేపీని ఎలా తొక్కేయాలో బాగానే ప్లాన్లు వేస్తున్నాడు మన ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ.. బీజేపీని ఎన్నికల్లో ఓడించే దమ్ము, ధైర్యం కాంగ్రెస్ కు ఎలాగూ లేదు. ప్రతిపక్ష పార్టీలకు వచ్చినన్నీ ఓట్లు, సీట్లు కూడా కాంగ్రెస్ కు రాలేదు. దీంతో ఏం చేయాలో పాలుపోక ఇప్పుడు ఇక మహారాష్ట్రలో, మధ్యప్రదేశ్ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందంటే పాడిందే పాడరా పాసుపండ్ల దాస అన్నట్టుగా వల్లెవేశారు. దానికి సరైన ఆధారాలు చూపించడం లేదని బీజేపీ వాదులు మండిపడుతున్నారు. కొన్ని ఓట్లు చూపిస్తే గోల్ మాల్ అవుతుందా? ఇంత పెద్ద దేశంలో కొన్ని ఓట్లను ఎలా ప్రమాణికంగా తీసుకుంటారని బీజేపీ వాదులు ఎదురు ప్రశ్నిస్తున్నారు. ఢిల్లీ ఇందిరాభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు వింటుంటే కామెడీ బాగా చేశారనిపిస్తోంది.. ఎన్నికల అనంతరం ఓట్ల చోరీ, నకిలీ ఓటర్లు, దళారీ వ్యవస్థలు అంటూ ప్రతిసారి ఓటమిని ధ్వంసపరిచేందుకు ఆయన చేసే ప్రయత్నం కొత్తేమీ కాదు. కానీ ప్రజలు మాత్రం ఇదే కథకు ఏడాదికేడాది విసుగుతో కూడిన వ్యతిరేకతను వ్యక్తపరిచారు. రాహుల్ చెప్పింది నిజంగా నిజం అయితే.. తెలంగాణలో , కర్ణాటకలో కాంగ్రెస్ ఎలా గెలుస్తుంది. ఇక్కడ కూడా బీజేపీ ఓట్ల గోల్ మాల్ చేసి గెలవొచ్చు కదా.. ఈ పాయింట్ ను రాహుల్ ఎందుకు ప్రస్తావించడం లేదన్నది బీజేపీ వాదుల ప్రశ్న. ఓటమికి అసలు కారణం తమ పక్షంలో లేదని రుజువు చేయాలనేలా రాహుల్ ఆరోపణలు చేస్తూ మళ్లీ బీజేపీపై తప్పుడు విమర్శలు గుప్పిస్తున్నారు. "ఆటంబాంబు లాంటి ఆధారాలు" తమ వద్ద ఉన్నాయట! ఆ బాంబ్ ఎప్పుడు పేలుతుందో తెలీదు కానీ, కాంగ్రెస్ పార్టీ రాజకీయంగా రోజుకో మాయబాంబ్ పేలుస్తూ ప్రజల మనస్సుల్లోకి ప్రవేశించేందుకు ప్రయత్నిస్తుంది. అయితే ఇప్పటి ప్రజలు మాత్రం అవే పాత స్టోరీలు వినేంత అమాయకులు కాకపోవడం గమనార్హం. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, లోక్‌సభ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని ఆయన ఆరోపించినా తన వద్ద ఉన్నటువంటి ఆధారాలను ఎప్పటికీ ప్రజల ముందు ఉంచలేరు. ఎన్నికల సంఘాన్ని హెచ్చరించడమో, అధికారులను బెదిరించడమో కాంగ్రెస్‌కు పరిష్కార మార్గంగా మారిపోయింది. కానీ ప్రజలు మాత్రం ఈ ఆరోపణలపై ఏ మాత్రం విశ్వాసం పెట్టడంలేదు. ఇదే మోడీజీని మూడుసార్లు ప్రధానిగా గద్దెనెక్కించిన దేశ ప్రజల తీర్పు. కాంగ్రెస్, రాహుల్ గాంధీకి ఓట్లు వేయకుండా మోడీ పాలనపై ప్రజల విశ్వాసాన్ని మరోసారి ధృవీకరించారు. నిజాయితీ, దేశభక్తి, అభివృద్ధి అజెండాతో ముందుకు సాగుతున్న నాయకుడు నరేంద్ర మోడీకి తిరుగులేదని సమీక్షలో స్పష్టమైంది. ఓటమి వచ్చినప్పుడల్లా ఎన్నికల వ్యవస్థను నిందించడం, ఈసీపై శంకలు వేయడం ఒక రాజకీయ పాత అలవాటు అయ్యిందని ప్రజలు గుర్తించారు. ఇది నాయకత్వ లోపాన్ని దాచేందుకు చేసే ప్రయత్నం తప్ప మరొకటి కాదు. మొత్తంగా చెప్పాలంటే ప్రజలు ఇప్పుడు ఓటు వేస్తున్నారు వ్యక్తిత్వానికి, నేతల మౌలిక విలువలకు. దానికి వ్యతిరేకంగా కేవలం ఆరోపణలతో రాజకీయం చేయడం వల్ల కాంగ్రెస్ పార్టీకి మేలు జరగదు. పరిణతి, ప్రత్యామ్నాయ ఆలోచనలతో ప్రజల మధ్యకు వచ్చి విశ్వాసాన్ని గెలుచుకోలేకపోతే.. ఓటమి తర్వాత బీజేపీపై, ఎన్నికల సంఘంపైనే తప్పుడు విమర్శలు చేయడం రాహుల్ గాంధీకి శాశ్వతంగా అంటుకున్న అలవాటుగా మారిపోయింది. ఈ కాకమ్మ కథలు ఎన్నిరోజులైనా ప్రజలు ఇక నమ్మే రోజులు పోయాయి రాహుల్ గాంధీ గారు.. ఎందుకంటే వారు ఓట్లు వేసి నమ్మింది మోడీని.. ఆయన్ను ఓడించే దమ్ములేని రాహుల్ ఇలా ఓట్ల గోల్ మాల్ అంటూ ఎంత రచ్చ చేసినా బీజేపీపై, మోడీపై దేశ ప్రజల విశ్వాసం అస్సలు చెక్కు చెదరదు.

## స్కూలు బస్సు, ఆటో ఢీ..



**విద్యార్థులు క్షేమం**

**సిద్దిపేట:** సిద్దిపేట జిల్లా పాఠశాలకు వెళ్తున్న స్కూల్ బస్ ను ఎదురుగా వచ్చిన ఆటొ ఢీ కొంది. మండల కేంద్రమైన ములుగులో ఘటన జరిగింది. ఆ సమయంలో బస్ లో సుమారు 30 మంది విద్యార్థులు వున్నారు. బస్ డ్రైవర్ చాకచక్యంతో పెను ప్రమాదం తప్పింది. రోడ్డు డైవర్షన్, ఆటో డ్రైవర్ ఫోన్ మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వాహనం నడపడంతోనే ప్రమాదం అని సమాచారం

## రాజన్న ఆలయంలో శ్రావణ శుక్రవారం ప్రత్యేక పూజలు

**రాజన్న సిరిసిల్ల జిల్లా:** తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున శ్రీ రాజ రాజేశ్వరి దేవి అమ్మవారికి సుగంధ ద్రవ్యాలు, జలంతో మహాభ్యంగనాన్ని సువాసినిలు గావించారు. అనంతరం అమ్మవారికి షోడశోపచార పూజలు, చతుషష్టి పూజలను వేదమంత్రాలతో అర్చకులు చేశారు. శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి చతుషష్టి పూజలు, షోడశోపచార పూజలు జరిగాయి. అమ్మవారిని ఉదయం నుండి మహిళలు దర్శించుకుని ఓడి బియ్యం సమర్పించి, తమ కుటుంబ సభ్యులందరూ చల్లగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఆలయంలో సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. సాయంత్రం మహాలక్ష్మి అమ్మవారికి షోడశోపచార పూజలు నిర్వహిస్తారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆలయంలో భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ అధికారులు గర్భాలయంలో ఆర్జిత సేవలు రద్దుచేసి, లఘు దర్శనానికి ఏర్పాట్లు చేశారు.

సినిమా



# హీరోగా ఎంట్రీ ఇవ్వనున్న స్టార్ దర్శకుడి కొడుకు



హీరో లేదా దర్శకుడు లేదా నిర్మాత.. ఇలా ఎవ్వరైనా సరే ఇండస్ట్రీలో మంచి పేరు సంపాదించారంటే వాళ్ల పిల్లలు కూడా సినిమాల్లోకి రావాల్సిందే. ఒకప్పుడు తమ పిల్లల్ని సినిమాల్లోకి తేవాలా వద్దా.. ప్రేక్షకులు ఆమోదిస్తారా లేదా అని కొంచెం సంకోచించేవారు కానీ.. ఇప్పుడు అలాంటిదేమీ లేదు. అన్ని క్రాఫ్ట్స్ వాళ్లూ వారసులను సినీ రంగంలోకి తెచ్చేస్తున్నారు. అమ్మాయిలు సైతం ఈజీగా సినిమాల్లోకి వచ్చేస్తున్నారు. ఇక అబ్బాయిలు అయితే హీరోలు అయిపోవాల్సిందే. కోలీవుడ్ లెజెండరీ డైరెక్టర్లలో ఒకరైన శంకర్ ఇప్పటికే తన కూతురు అదితిని హీరోయిన్ని చేశారు.ఆ అమ్మాయి తమిళంలో కథానాయికగా మంచి పేరే సంపాదించింది. కొన్ని హిట్లు కూడా ఖాతాలో వేసుకుంది. ఈ మధ్యే 'భైరవం' సినిమాతో టాలీవుడ్లోకి కూడా అడుగు పెట్టింది. ఐతే శంకర్‌కు ఓ కొడుకు కూడా ఉన్న సంగతి సామాన్య జనానికి పెద్దగా తెలియదు. ఇప్పుడు అతను కూడా హీరోగా అరంగేట్రం చేస్తున్నాడు. తన పేరు అర్జిత్ శంకర్.అర్జిత్ ఇప్పటికే సినీ రంగంలోకి అడుగు పెట్టాడు. సీనియర్ దర్శకుడు మురుగదాస్ దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేశాడు. ఆ సంగతి తెలిసిన వాళ్లు అతను తండ్రి బాటలో దర్శకుడు అవుతాడేమో అనుకున్నారు. కానీ సినిమాకు సంబంధించి అన్ని విషయాలూ తెలుసుకోవడం కోసమే అతను ఏడీగా పని చేశాడు. తన లక్ష్యం హీరో కావడమేనట. ముందు ప్రభుదేవా దర్శకత్వంలో అర్జిత్ ఎంట్రీ అని వార్తలు వచ్చాయి కానీ.. అది నిజం కాదట. స్టార్ డైరెక్టర్ అట్లీ దగ్గర పని చేసిన ఓ కొత్త దర్శకుడితో అర్జిత్ జట్టు కట్టబోతున్నాడట.

# గొడవ తప్పదని తెలిసినా..



బాలీవుడ్లో మోస్ట్ కాంట్రవర్శల్ డైరెక్టర్లలో వివేక్ రంజన్ అగ్నిహోత్రి ఒకరు. కొన్నేళ్ల ముందు వరకు ఈ దర్శకుడికి పెద్దగా పేరు లేదు. ఐతే 2022లో 'కశ్మీర్ ఫైల్స్' అనే సినిమా తీసి సంచలనం రేపాడు. కశ్మీర్ పండిట్ల ఊచకోత నేపథ్యంలో సాగే ఈ సినిమా తీవ్ర వివాదం రేపింది. అదే సమయంలో బాక్సాఫీస్ దగ్గర భారీ విజయాన్నందుకుంది. కొందరు కశ్మీర్ పండిట్ల దీన గాథలను అద్భుతంగా చూపించారంటూ వివేక్ మీద ప్రశంసలు కురిపిస్తే.. ముస్లింల మీద ద్వేషాన్ని పెంచేలా తీసిన ప్రాపగండా మూవీ ఇదంటూ ఈ చిత్రాన్ని దుయ్యబట్టారు. వివేక్ విమర్శలను పట్టించుకోకుండా ఈ సక్సెస్‌ను మాత్రమే తీసుకుని.. ఆ తర్వాత కూడా ఈ తరహా సినిమాలే తీయడంలో నిమగ్నమయ్యాడు. 'వ్యాక్సిన్ వార్' సినిమా వివేక్‌కు ఆశించిన ఫలితాన్ని ఇవ్వకపోగా.. ఇప్పుడు 'బెంగాల్ ఫైల్స్' మూవీతో రెడీ అయ్యాడు. 1947లో పశ్చిమ బెంగాల్‌లో జరిగిన మతపరమైన దాడుల నేపథ్యంలో సాగే సినిమా ఇది. దీని టీజర్ లాంచ్ కాగానే దుమారం రేగింది. బెంగాల్‌కు చెందిన అనేకమంది రాజకీయ నాయకులు వివేక్ మీద విరుచుకుపడ్డారు. ముఖ్యంగా అధికార టీఎంసీ పార్టీ వాళ్లు వివేక్‌ను టార్గెట్ చేశారు. ఇక్కడ మత కలహాలు సృష్టించడానికి ప్రయత్నిస్తున్నాడంటూ ఆ రాష్ట్రంలో పదుల సంఖ్యలో వివేక్ మీద కేసులు నమోదయ్యాయి. ఈ సినిమాను తమ రాష్ట్రంలో రిలీజ్ చేయనివ్వమని.. వివేక్ ఇక్కడికి వస్తే అతడి అంతు చూస్తామని వార్నింగ్‌లు ఇచ్చారు. ఐతే ఇంత వివాదం చెలరేగాక.. తాను పశ్చిమ బెంగాల్‌ను బెంగాల్‌కు వెళ్తే తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు తలెత్తుతాయని తెలిసి కూడా వివేక్ అగ్నిహోత్రి పెద్ద స్టేట్మెంట్ ఇచ్చాడు. పశ్చిమ బెంగాల్‌లోనే 'బెంగాల్ ఫైల్స్' ట్రైలర్ లాంచ్ చేస్తానని.. అక్కడ తనను ఎవరు ఆపుతారో చూస్తానని వివేక్ అన్నాడు. అంతే కాక 'బెంగాల్ ఫైల్స్' సినిమాను బెంగాల్‌లో రిలీజ్ చేసి తీరుతానని కూడా ఆయన తేల్చి చెప్పారు.

# అతడు ముందు పెద్ద టార్గెట్ ఉంది




ఈ వారం విడుదల కాబోతున్న కొత్త సినిమాల కన్నా రీ రిలీజ్ అవుతున్న అతడుదే డామినేషన్ అయ్యేలా ఉంది. కన్నడ బ్లాక్ బస్టర్ 'సు ఫ్రమ్ సో'ని మైత్రి తీసుకొస్తున్నా జనాలకు రీచ్ అవుతున్న దాఖలాలు పెద్దగా లేవు. మౌత్ టాక్ కనక వేగంగా స్ప్రెడ్ అయితే మంచి వసూళ్లు కళ్లజూడవచ్చు. మంజుమ్మల్ బాయ్స్ తరహాలో తమకు సర్ప్రైజ్ హిట్ అవుతుందనే నమ్మకం మైత్రి టీమ్ లో ఉంది. నిన్న రాజ్ బి శెట్టితో పాటు టీమ్ మొత్తాన్ని తీసుకొచ్చి ఈవెంట్ చేయడం సోషల్ మీడియాలో కొంత బజ్ తీసుకొచ్చింది. ఇక అతడు విషయానికి వస్తే రెండు రోజుల ముందే అడ్వాన్స్ బుకింగ్ లో రెండు కోట్ల దాకా గ్రాస్ వచ్చేసింది. ఆగస్ట్ 9 మహేష్ బాబు పుట్టినరోజు కాబట్టి దాన్ని పెద్ద ఎత్తున అతడుతో సెలబ్రేట్ చేద్దామని ప్లాన్ చేసుకున్న ఫ్యాన్స్ కి పలు బ్రేకులు పడుతున్నాయి. మొదటిది కింగ్డమ్ ఫలితంతో సంబంధం లేకుండా వార్ 2 వచ్చే దాకా కొనసాగేలా మెయిన్ థియేటర్లతో అగ్రిమెంట్లు చేసుకుంది. ఇంకోవైపు మహావీర్ నరసింహ తగ్గేదేలే తరహాలో బుక్ మై షోలో రోజుకు కనీసం లక్షన్నర టికెట్లు అమ్ముతోంది. అతడు కోసం దీన్ని తీసేంత సీన్ ఎంత మాత్రం లేదు. వచ్చే వారం కూలి, వార్ 2 కేవలం అయిదు రోజుల గ్యాప్ లో వస్తున్నాయి. సో అతడు ఎంత రాబట్టుకున్న ఈ లోపే పూర్తి చేయాలి. అందుకే రికార్డులు అనుమానంగానే ఉన్నాయి. ట్రేడ్ టాక్ ప్రకారం అతడు రీ రిలీజ్ హక్కులు మూడున్నర కోట్లకు తీసుకున్నారట. అది కూడా కేవలం ఎడాది కాలానికి మాత్రమే. ఇది రికవర్ కావాలంటే పది కోట్ల గ్రాస్ ని టచ్ చేయాల్సి ఉంటుంది. ఇది కొంచెం టఫ్ గానే ఉంది.

# విడాకులపై క్లారిటీ ఇచ్చిన నటి



2000 తర్వాత అటు తమిళంలో, ఇటు తెలుగులో ఎన్నో మిడ్ రేంజ్ సినిమాల్లో నటించి మంచి పాపులారిటీ సంపాదించిన హీరోయిన్ సంగీత. 'ఖడ్గం' సహా అనేక తెలుగు చిత్రాల్లో కథానాయికగా నటించిన ఆమె.. లీడ్ రోల్స్ తగ్గాక క్యారెక్టర్ రోల్స్‌లోకి మారింది. ఇప్పుడు కూడా తెలుగు, తమిళ భాషల్లో పలు చిత్రాల్లో నటిస్తోంది. ఇటీవల నైంటీస్ రీ యూనియన్ ఈవెంట్లో కూడా మెరిసన సంగీత.. ఇప్పుడు ఓ నెగెటివ్ న్యూస్‌తో వార్తల్లోకి వచ్చింది. ఆ న్యూస్ సంగీత వ్యక్తిగత జీవితానికి సంబంధించింది.సంగీత తన భర్త క్రిష్ నుంచి విడిపోతున్నట్లుగా మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతోంది. అందుక్కారణం.. సోషల్ మీడియాలో తన పేరు వెనుక 'క్రిష్' అన్న పేరును తొలగించేయడమేనట. సంగీత క్రిష్ కాస్తా ఉత్త సంగీతగా మారిపోయిందని.. ఇది ఆమె విడాకులు తీసుకుంటోందనడానికి సంకేతమని నెటిజన్లు చర్చించుకోవడం మొదలుపెట్టారు. మీడియాలోనూ ఈ మేరకు వార్తలు మొదలయ్యాయి. ఐతే ఈ రూమర్లకు సంగీత వెంటనే చెక్ పెట్టేసింది. తాను మొదట్నుంచి సోషల్ మీడియాలో తన పేరును సంగీతగానే పెట్టుకుంటున్నాని.. ఇప్పుడు కొత్తగా మార్పేమీ లేదని ఆమె స్పష్టం చేసింది. తన భర్తతో తాను చాలా సంతోషంగా ఉన్నానని.. తమ మధ్య ఏ ఇబ్బందీ లేదని.. తాము విడాకులు తీసుకుంటున్నట్లు జరుగుతున్న ప్రచారం అబద్ధమని ఆమె స్పష్టం చేసింది. క్రిష్ తమిళంలో పేరున్న గాయకుడు. అతణ్ని సంగీత 16 ఏళ్ల కిందట పెళ్లి చేసుకుంది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. సంగీత త్వరలోనే 'పరదా' అనే బహు భాషా చిత్రంలో ప్రేక్షకులకు ముందుకు రానుంది.

# తమన్నాకు సారీ చెప్పిన స్టార్



కేవలం 15 ఏళ్లకే కథానాయికగా అరంగేట్రం చేసి.. టీనేజీలోనే పెద్ద స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది తమన్నా. రెండు దశాబ్దాలకు పైగా సాగిన కెరీర్లో ఇటు దక్షిణాదిన.. అటు బాలీవుడ్లో ఆమె భారీ చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు సంపాదించింది. గత కొన్నేళ్లలో కథానాయికగా అవకాశాలు తగ్గినప్పటికీ.. ఐటెం సాంగ్స్‌లో మెరుస్తూ, వెబ్ సిరీస్‌ల్లో నటిస్తూ తన ప్రత్యేకతను చాటుకుంటున్న తమ్మూ.. తాజాగా ఒక ఇంటర్వ్యూలో తన కెరీర్ ఆరంభంలో ఎదురైన ఓ చేదు అనుభవం గురించి పంచుకుంది. ఒక సౌత్ బిగ్ స్టార్ తన మీద సెట్స్‌లో అందరి ముందు కేకలు వేశారని.. ఆ తర్వాత తనకు సారీ చెప్పారని ఆమె వెల్లడించంది.ఆ స్టార్ ఎవరన్నది చెప్పలేదు కానీ.. ఆ హీరో టాలీవుడ్‌కు చెందిన వాడే అయ్యుంటాడనే చర్చ జరుగుతోంది. ఇంతకీ ఆ అనుభవం గురించి తమన్నా ఏం చెప్పిందంటే?"నేను చాలా చిన్న వయసులోనే ఇండస్ట్రీలోకి వచ్చేశాను. దీంతో నాకు పెద్దగా ఏమీ తెలియదని అనుకునేవాళ్లు. నా కాన్ఫిడెన్స్‌ను దెబ్బ తీయాలని చూసేవారు. నన్ను అవమానించడానికి ప్రయత్నించారు. ఐతే ఇండస్ట్రీలోకి వచ్చిన కొంత కాలానికే నాకు ఓ పెద్ద హీరో సినిమాలో నటించే అవకాశం దక్కింది. కానీ ఆయనతో కొన్ని సీన్లు చేసేటపుడు ఇబ్బందిగా అనిపించేది. ఆ విషయాన్ని దర్శక నిర్మాతలకు కూడా చెప్పాను. ఆ సీన్లు నా వల్ల కాదన్నాను. అప్పుడు ఆ హీరో హీరోయిన్ని మార్చమంటూ నాపై కేకలు వేశాడు. సెట్లో అందరి ముందూ ఆయన అరిచాడు. ఐతే ఒకరు మన పట్ల అవమానకరంగా ప్రవర్తించినా.. తిరిగి మనం అలా చేయకూడదని సైలెంట్‌గా ఉన్నా. ఐతే తర్వాతి రోజు ఆ హీరో తనంతటే తనే నా దగ్గరికి వచ్చి సారీ చెప్పాడు. కోపంలో అరిచానని.. నాతో అలా ప్రవర్తించి ఉండకూడదని పశ్చాత్తాపం వ్యక్తం చేశాడు. దీంతో ఆ గొడవ సమసిపోయింది" అని తమన్నా వివరించింది.

# కుర్చీల్లోంచి కిందపడేంతలా నవ్వుకునే సినిమా



మౌళి తనుజ్, శివానీ నాగరం లీడ్ రోల్స్ లో నటిస్తున్న మూవీ 'లిటిల్ హార్ట్స్'. ఈ చిత్రా న్ని ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ బ్యానర్ పై దర్శకుడు సాయి మార్తాండ్ రూపొందించారు. ఆదిత్య హాసన్ ఈ మూవీకి నిర్మాతగా వ్యవహరించారు. ఈ సినిమా కంటెంట్ నచ్చి నిర్మాతలు బన్నీ వాస్, వంశీ నందిపాటి సెప్టెంబర్ 12న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నారు. గురువారం ఈ చిత్రం నుంచి రాజా గాడికి సాంగ్ లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సాయి మార్తండ్ మాట్లాడుతూ "లిటిల్ హార్ట్ కథను ఫస్ట్ మౌళి నమ్మాడు. మౌళి మీద నమ్మకంతో ఆదిత్య హాసన్ నమ్మారు. అలా ఈ ప్రాజెక్ట్‌కు దర్శకుడిగా మారాను"అని అన్నారు. ప్రొడ్యూసర్ ఆదిత్య హాసన్ మాట్లాడుతూ "ఈ సినిమా ప్రివ్యూను వంశీ, బన్నీ వాస్ చూస్తున్నంతసేపూ నవ్వుతూనే ఉన్నారు. వాళ్లిద్దరికీ ఈ మూవీ థియేట్రికల్‌గా పెద్ద సక్సెస్ అందిస్తుందని నమ్ముతున్నా"అని తెలియజేశారు. ప్రొడ్యూసర్, డిస్ట్రిబ్యూటర్ బన్నీ వాస్ మాట్లాడుతూ సెప్టెంబర్ 12న థియేటర్స్ లో ఈ సినిమా చూసే ప్రేక్షకులు సీట్ల మీద నుంచి కింద పడేలా నవ్వుకుంటారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్, డిస్ట్రిబ్యూటర్ వంశీ నందిపాటి, హీరో మౌళి తనుజ్, హీరోయిన్ శివానీ నాగరం పాల్గొన్నారు.

# నాకు అవకాశం వస్తే..

# కచ్చితంగా అకీరాతో సినిమా చేస్తాను:

పవన్‌కళ్యాణ్ కుమారుడు అకీరా నందన్ సినిమా ఎంట్రీ కోసం ఫ్యాన్స్ ఎప్పటినుంచో ఎదురు చూస్తున్నారు. అతడిని పరిచయం చేసేందుకు కొందరు డైరెక్టర్లు, నిర్మాతలు కూడా సిద్ధంగా ఉన్నారు. అలాంటి అవకాశం వస్తే తాను కూడా వదులుకోనని నిర్మాత టీజీ విశ్వప్రసాద్ అన్నారు. ప్రస్తుతం ఆయన 'ది రాజాసాబ్' చిత్ర షూటింగ్‌తో బిజీగా ఉన్నారు. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా విశ్వప్రసాద్ పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇటీవల వచ్చిన 'హరిహర వీరమల్లు' చిత్రం కోసం విశ్వ ప్రసాద్ సహాయం చేశారు. దీంతో అకీరాతో సినిమా కోసమే సహాయం చేశారని వార్తలు వచ్చాయి. ఈ విషయంపై ఆయన క్లారిటీ ఇచ్చారు. "అకీరాతో సినిమా చేయాలని చేయాలని అందరు నిర్మాతలకు ఉంటుంది. నాకు అవకాశం వస్తే నేను కచ్చితంగా చేస్తాను. అయిన ఎవరితో సినిమా చేయాలని అకీరానే నిర్ణయం తీసుకుంటాడు. ఆ విషయంలో వచ్చే వార్తలు చాలానే ఉన్నాయి. నేను హరిహర వీరమల్లుకు సాయం చేయలేదు. నిర్మాత ఏఎం రత్నంకి అవసరం ఉందని చేశాను. ఆ సమయంలో నన్ను చూసిన పవన్.. వీరమల్లు ప్రీ రిలీజ్ వేడుకలలో నాకు థ్యాంక్స్ చెప్పారు. అంతేకానీ, అకీరా సినిమా కోసం సాయం చేశానన్న మాట అవాస్తవం" అని విశ్వప్రసాద్ వెల్లడించారు.



# క్రీడలు



## టీమిండియాకు బ్యాడ్ న్యూస్.. గాయంతో స్టార్ ప్లేయర్ దూరం



క్రికెట్ అభిమానులకు ఇది ఒక చేదు వార్త. మరో నెల రోజుల్లో ప్రారంభం కానున్న ఆసియా కప్ 2025 టోర్నమెంట్‌కు భారత వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ రిషబ్ పంత్ గాయం కారణంగా దూరమయ్యే అవకాశం ఉంది. ఆసియా కప్‌తో పాటు వెస్టిండీస్‌తో జరగనున్న టెస్ట్ సిరీస్‌కు కూడా అతను అందుబాటులో ఉండదని తెలుస్తోంది. ఆసియా కప్ 2025 మొదలవడానికి కేవలం ఒక నెల మాత్రమే సమయం ఉంది. ఈ లోగా క్రికెట్ అభిమానులకు షాకింగ్ న్యూస్. సెప్టెంబర్ 9 నుంచి యూఏఈలో ఈ టోర్నీ ప్రారంభం కానుంది. వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్ రిషభ్ పంత్ గాయం కారణంగా ఆసియా కప్ నుంచి తప్పుకుంటున్నారని సమాచారం. ఆసియా కప్ మాత్రమే కాకుండా, దీని తర్వాత వెస్టిండీస్‌తో జరిగే సిరీస్‌కు కూడా ఆయన అందుబాటులో ఉండరని తెలుస్తోంది. ఇంగ్లాండ్‌తో జరిగిన నాలుగో టెస్టులో పంత్‌కు ఈ గాయం అయింది. ఆ మ్యాచ్‌లో గాయంతోనే బ్యాటింగ్ చేసి హాఫ్ సెంచరీ సాధించినా, చివరి టెస్టుకు ఆయన దూరమయ్యారు. టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం, పంత్ ఆసియా కప్‌కు దూరంగా ఉండనున్నారు. ఇంగ్లాండ్‌తో జరిగిన నాలుగో టెస్టులో క్రిస్ వోక్స్ వేసిన ఒక బంతి రిషభ్ పంత్ కుడి కాలి బొటనవేలికి బలంగా తగిలింది. రివర్స్ షాట్ ఆడబోయినప్పుడు ఈ గాయం జరిగింది. గాయం తర్వాత పంత్ మైదానాన్ని వీడారు. స్కానింగ్‌లో ఆయన బొటనవేలికి ఫ్రాక్చర్ అయినట్లు తేలింది. అయినప్పటికీ, ధైర్యంగా బ్యాటింగ్‌కు వచ్చి కీలకమైన హాఫ్ సెంచరీ సాధించారు. దీని తర్వాత ఐదో టెస్టుకు ఆయన దూరమయ్యారు. వైద్య నిపుణుల ప్రకారం.. పంత్ కోలుకోవడానికి దాదాపు 6 వారాల సమయం పడుతుంది. ఈ కారణంగానే సెప్టెంబర్‌లో జరిగే ఏషియా కప్‌కు ఆయన అందుబాటులో ఉండరని తెలుస్తోంది. అక్టోబర్ 2 నుంచి మొదలయ్యే వెస్టిండీస్‌తో జరిగే టెస్టు సిరీస్‌లో కూడా పంత్ ఆడటం కష్టం అని రిపోర్ట్స్ చెబుతున్నాయి. రిషభ్ పంత్ ఆస్ట్రేలియా పర్యటనతో తిరిగి జట్టులోకి వచ్చే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆస్ట్రేలియా పర్యటనలో భారత్ మూడు వన్డేలు, ఐదు టీ20 మ్యాచ్‌లు ఆడనుంది. ఒకవేళ ఆ పర్యటనకు కూడా పంత్ అందుబాటులో లేకపోతే, దాని తర్వాత భారత్‌కు వచ్చే దక్షిణాఫ్రికా జట్టుతో జరిగే రెండు టెస్టుల సిరీస్‌లో ఆయన తిరిగి మైదానంలోకి వచ్చే అవకాశం ఉంది.

## భారత్, ఇంగ్లాండ్ మధ్య మరో హెూరాహెూరీ పోరు..



భారత్, ఇంగ్లండ్ మధ్య జూలై 2026లో ఐదు టీ20 మ్యాచ్‌ల సిరీస్ జరగనుంది. ఇంగ్లండ్‌లోని దర్హమ్, మాంచెస్టర్, నాటింగ్‌హామ్, బ్రిస్టల్, సౌతాంప్టన్‌లలో ఈ సిరీస్ జరుగుతుంది. ఈ సిరీస్‌కు సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా ఉండవచ్చు, హార్దిక్ పాండ్యా, సంజు శాంసన్, రింకూ సింగ్ వంటి ఆటగాళ్లకు చోటు లభించవచ్చు. టెస్ట్ సిరీస్‌లో డ్రా అయిన తర్వాత భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య మరోసారి ఉత్కంఠ పోరుకు రంగం సిద్ధమైంది. ఈసారి రెండు జట్లు టీ20 ఫార్మాట్‌లో మరోసారి తలపడనున్నాయి. టెస్ట్ సిరీస్ 2-2తో డ్రాగా ముగిసిన తర్వాత, ఇప్పుడు టీమిండియా జూలై 2026లో ఇంగ్లాండ్‌లో పర్యటించనుంది. ఈ పర్యటనలో ఇరు జట్ల మధ్య ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ జరగనుంది. ఈ సిరీస్ షెడ్యూల్‌ను ఇంగ్లాండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు విడుదల చేసింది. ఈ సిరీస్ 2026 టీ20 వరల్డ్ కప్ సన్నాహాలకు చాలా కీలకం కానుంది. ఈ సిరీస్ జూలై 1, 2026 నుంచి జూలై 11, 2026 వరకు దర్హమ్, మాంచెస్టర్, నాటింగ్‌హామ్, బ్రిస్టల్, సౌతాంప్టన్‌లలో జరగనుంది. ఈ సిరీస్ ద్వారా 2026లో జరగబోయే టీ20 వరల్డ్ కప్ కోసం ఇంగ్లండ్ తమ జట్టును సిద్ధం చేసుకోవాలని చూస్తోంది. అదే విధంగా, భారత జట్టు కూడా యువ ఆటగాళ్లను పరీక్షించడానికి, కొత్త వ్యూహాలను రూపొందించుకోవడానికి ఇది మంచి అవకాశం. ఈ సిరీస్‌లో టీమిండియాలో పలువురు యువ ఆటగాళ్లకు, టీ20 స్పెషలిస్టులకు చోటు దక్కవచ్చు. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా వ్యవహరించే అవకాశం ఉంది. ఆల్‌రౌండర్‌గా హార్దిక్ పాండ్యా జట్టుకు బ్యాలెన్స్ ఇస్తాడు. ఓపెనర్లుగా సంజు శాంసన్, అభిషేక్ శర్మ ఆడే అవకాశం ఉంది. రింకూ సింగ్ ఫినిషర్‌గా రాణించవచ్చు. బౌలింగ్‌లో అర్షదీప్ సింగ్, యుజ్వేంద్ర చాహల్, రవి బిష్ణోయ్ వంటి ఆటగాళ్లు ఉండవచ్చు. ఐపీఎల్‌లో బాగా రాణించిన మరికొందరు యువ ఆటగాళ్లకు కూడా ఈ అంతర్జాతీయ వేదికపై తమను తాము నిరూపించుకోవడానికి అవకాశం లభించవచ్చు.

## బీసీసీఐలో అసలేం జరుగుతోంది.. వరుసగా రాజీనామా చేస్తున్న కోచ్‌లు..?



బీసీసీఐ ప్రస్తుతం బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో ఖాళీగా ఉన్న కోచ్ పదవుల కోసం వెతుకుతోంది. ఇటీవల, బౌలింగ్ కోచ్ ట్రాయ్ కూలీతో పాటు, మరికొందరు కోచ్‌లు తమ పదవుల నుంచి తప్పుకున్నారు. దీంతో, బీసీసీఐ బ్యాటింగ్, బౌలింగ్, మెడికల్, స్పోర్ట్స్ సైన్స్ విభాగాల్లోని ఉన్నత పదవుల కోసం దరఖాస్తులు కోరుతోంది. భారత క్రికెట్‌లో కీలకమైన బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్?లో భారీ మార్పులు జరుగుతున్నాయి. కోచింగ్ సిబ్బందిలో చాలామంది వెళ్లిపోవడంతో బీసీసీఐ ఇప్పుడు కొత్త కోచ్‌ల కోసం దరఖాస్తులు కోరుతోంది. కోచ్‌లు, సపోర్ట్ స్టాఫ్ రాజీనామా చేయగా, సీఓఈ హెడ్ వీవీఎస్ లక్ష్మణ్ కూడా తన పదవిని వదిలేయాలని నిర్ణయించుకున్నారని వార్తలు వస్తున్నాయి. భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) ప్రస్తుతం బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో ఖాళీగా ఉన్న కోచ్ పదవుల కోసం వెతుకుతోంది. ఇటీవల, బౌలింగ్ కోచ్ ట్రాయ్ కూలీతో పాటు, మరికొందరు కోచ్‌లు తమ పదవుల నుంచి తప్పుకున్నారు. దీంతో, బీసీసీఐ బ్యాటింగ్, బౌలింగ్, మెడికల్, స్పోర్ట్స్ సైన్స్ విభాగాల్లోని ఉన్నత పదవుల కోసం దరఖాస్తులు కోరుతోంది. ఈ కీలక సమయంలో ఎన్‌సీఏ హెడ్‌గా ఉన్న మాజీ క్రికెటర్ వీవీఎస్ లక్ష్మణ్ కూడా తన పదవి నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకున్నారని సమాచారం. దీంతో, భారత క్రికెట్ వర్గాల్లో ఈ విషయం చర్చనీయాంశంగా మారింది. గత కొంతకాలంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నుంచి పలువురు కోచ్‌లు రాజీనామా చేశారు. బౌలింగ్ కోచ్‌గా ఉన్న ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ ట్రాయ్ కూలీ మూడేళ్ల కాంట్రాక్ట్ పూర్తవడంతో నిష్క్రమించారు. అతని స్థానంలో భారత మాజీ ఫాస్ట్ బౌలర్ వీఆర్‌వీ సింగ్ వచ్చే అవకాశం ఉంది. అలాగే, మెడికల్ టీమ్ హెడ్ నితిన్ పటేల్ మార్చిలో రాజీనామా చేశారు. స్పిన్ బౌలింగ్ కోచ్ సాయిరాజ్ బహుతులే కూడా ఐపీఎల్ టీమ్ రాజస్థాన్ రాయల్స్ స్టాఫ్‌లో చేరారు. జనవరి 2025లో భారత నేషనల్ టీమ్ బ్యాటింగ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన సితాంషు కోటక్ కూడా గతంలో సీఓఈలోనే పనిచేశారు.సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ హెడ్‌గా ఉన్న భారత మాజీ క్రికెటర్ వీవీఎస్ లక్ష్మణ్ పదవీ కాలం కూడా ఈ ఏడాది చివరిలో ముగుస్తోంది. లక్ష్మణ్ తన పదవీ కాలాన్ని పొడిగించుకోవడానికి ఆసక్తి చూపడం లేదని మీడియా నివేదికలు చెబుతున్నాయి. బీసీసీఐ 2027 వరల్డ్ కప్ వరకు ఆ పదవిలో కొనసాగాలని కోరినా, ఆయన ఒప్పుకునే అవకాశం తక్కువగా ఉందని తెలుస్తోంది. బీసీసీఐ ప్రధానంగా మూడు ముఖ్యమైన పదవుల కోసం అభ్యర్థులను ఆహ్వానించింది.

## నార్త్ జోన్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్..



భారత స్టార్ క్రికెటర్లు దేశవాళీ బాట పడుతున్నారు. ఈ నెలాఖరులో జరిగే దులీప్ ట్రోఫీ ఆడేందుకు సిద్ధమవుతున్నారు. టీమిండియా టెస్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కూడా ఈ టోర్నీలో భాగంకానున్నాడు. కెప్టెన్ తొలి టెస్టు సిరీస్‌లోనే గిల్ ఇంగ్లాండ్ గడ్డపై ఆకట్టుకున్న విషయం తెలిసిందే. అతని నాయకత్వంలో భారత జట్టు ఐదో టెస్టుల సిరీస్‌ను 2-2తో డ్రాగా ముగించింది. ఇప్పుడు దులీప్ ట్రోఫీలో నార్త్ జోన్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించబోతున్నాడు. 2019-20లో దులీప్ ట్రోఫీలో భారత బ్లూ జట్టుకు గిల్ సారథిగా వ్యవహరించాడు. జట్టులో గిల్‌తోపాటు పలువురు అంతర్జాతీయ ప్లేయర్లు ఉన్నారు. అర్షదీప్ సింగ్, హర్షిత్ రాణా, అన్షుల్ కాంబోజ్‌లను నార్త్ జోన్ సెలెక్టర్లు జట్టులో చేర్చారు. హర్యానా బ్యాటర్ అంకిత్ కుమార్‌ను వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేశారు. సెప్టెంబర్ 9 నుంచి జరిగే ఆసియా కప్‌కు గిల్, అర్షదీప్, హర్షిత్ రాణాలను ఎంపికయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే సెలెక్టర్లు వారికి రిప్లేస్‌మెంట్లను కూడా ప్రకటించారు. గిల్ స్థానంలో శుభమ్ రోహిల్లా, అర్షదీప్ స్థానంలో గుర్నూర్ బ్రార్, హర్షిత్ రాణా స్థానాలో అనుజ్ థక్రాల్ జట్టులోకి రానున్నారు. ఈ నెల 28 నుంచి క్వార్టర్ ఫైనల్స్‌తో దులీప్ ట్రోఫీ ప్రారంభంకానుంది. అదే రోజు ఈస్ట్ జోన్‌తో నార్త్ జోన్ ఎదురుపడనుంది.

## రాజస్థాన్ రాయల్స్‌కు శాంసన్ గుడ్ బై?



రాజస్థాన్ రాయల్స్, ఆ జట్టు కెప్టెన్ సంజూ శాంసన్ మధ్య విభేదాలు తలెత్తినట్టు కొంతకాలంగా వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే శాంసన్ రాజస్థాన్ వీడాలని నిర్ణయించుకున్నట్టు ప్రముఖ జాతీయ మీడియా సంస్థ పేర్కొంది.జట్టు నుంచి తనను రిలీజ్ చేయాలని మేనేజ్‌మెంట్‌ను కోరినట్టు తెలిపింది. మేనేజ్‌మెంట్ ముందు శాంసన్ రెండు ఆప్షన్లు ఇచ్చాడని, తనని ట్రేడ్ చేయాలని లేదా వేలంలోకి వదిలేయాలని రిక్వెస్ట్ చేసినట్టు సదరు మీడియా సంస్థ తెలిపింది. 'శాంసన్, రాయల్స్ మేనేజ్‌మెంట్ మధ్య తీవ్రమైన విభేదాలు తలెత్తాయి. ఎంతగా అంటే శాంసనే తనను ట్రేడ్ చేయాలని లేదా వేలంలోకి రిలీజ్ చేయాలని అభ్యర్థించాడు. రాయల్స్‌తో కొనసాగడం ఇష్టం లేదని శాంసన్ కుటుంబ సభ్యులు బహిరంగంగానే చెబుతున్నారు. అతనికి సన్నిహితంగా ఉన్న ఐపీఎల్, అంతర్జాతీయ ప్లేయర్లు కూడా ఫ్రాంచైజీతో శాంసన్‌కు ఉన్న సంబంధం గతంలోలాగా లేదని చెబుతున్నారు. 'అని సదరు మీడయా సంస్థ తమ కథనంలో పేర్కొంది. రాజస్థాన్ ఫ్రాంచైజీ శాంసన్ ట్రేడ్ చేస్తే అతన్ని తీసుకోవడానికి చెన్నయ్ సూపర్ కింగ్స్ ఆసక్తిగా ఉన్నట్టు వార్తలు వస్తున్నాయి. ఐపీఎల్ కాంట్రాక్ట్ ప్రకారం.. ప్లేయర్‌ను ట్రేడ్ చేయాలా లేదా వేలంలోకి వదలివేయాలా అనేది పూర్తిగా ఫ్రాంచైజీ నిర్ణయం. నవంబర్‌లో ఐపీఎల్ రిటెన్షన్ ఉండగా నిర్ణయం తీసుకోవడానికి ఇంకా రెండు నెలల సమయం ఉంది. ఈ సీజన్‌లో గాయం కారణంగా శాంసన్ కేవలం 9 మ్యాచ్‌లే ఆడాడు. రియాన్ పరాగ్ తాత్కాలిక కెప్టెన్‌గా వ్యవహరించాడు. పేలవ ప్రదర్శన చేసిన జట్టు 9వ స్థానంతో సరిపెట్టింది. 2013 నుంచి రాజస్థాన్‌తో శాంసన్‌కు అనుబంధం ఉంది. 2021లో కెప్టెన్ అయిన అతను 2022లో జట్టును ఫైనల్‌కు చేర్చాడు.




# ఆరోగ్యం



## రాత్రిపూట మజ్జిగ తాగితే సన్నబడతారా?



మజ్జిగ అనేది ప్రాచీన కాలం నుంచి ఆరోగ్యానికి మేలు చేసే పానీయంగా ప్రసిద్ధి చెందింది. ఇందులో కాల్షియం, ప్రోటీన్, విటమిన్ దీ2, దీ12, అలాగే పొటాషియం, ఫాస్పరస్, జింక్, అయోడిన్, ప్రోబయోటిక్స్ వంటి పుష్కలమైన పోషకాలు ఉంటాయి. ఇవన్నీ శరీరానికి అవసరమైన ముఖ్యమైన పోషకాలుగా పరిగణించబడతాయి. ప్రోబయోటిక్స్ పేగుల ఆరోగ్యానికి తోడ్పడతాయి. మజ్జిగలో ఉండే ప్రోబయోటిక్స్ శరీరంలో మంచి బ్యాక్టీరియాను పెంపొందించి, పేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడతాయి. దీని వల్ల జీర్ణక్రియ మెరుగవుతుంది, ఇన్‌ఫెక్షన్లకు తట్టుకోగల శక్తి పెరుగుతుంది. మజ్జిగలో ఉన్న కాల్షియం మరియు ప్రోటీన్ ఎముకలకు బలం ఇస్తాయి. దీనివల్ల ఒస్టియోపోరోసిస్ వంటి ఎముకల సమస్యలకు దూరంగా ఉండవచ్చు. మజ్జిగను రోజూ తీసుకోవడం ద్వారా శరీరం మొత్తం ఆరోగ్యంగా ఉంటుంది. పలువురు నిపుణుల అభిప్రాయం ప్రకారం, రాత్రిపూట నిద్రకు ముందు మజ్జిగ తాగడం వల్ల అనేక ప్రయోజనాలు ఉంటాయి. మజ్జిగలో ఉండే ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం శరీరాన్ని రిలాక్స్ చేసి, మంచి నిద్రకు తోడ్పడుతుంది. దీని వల్ల నిద్రలేమి సమస్య తగ్గుతుంది. బరువు తగ్గాలనుకునేవారు రాత్రిపూట మజ్జిగ తీసుకుంటే, దానిలోని ప్రోటీన్ మరియు కాల్షియం వలన ఎక్కువసేపు ఆకలి వేయదు. ఇది రాత్రుళు అనవసరంగా తినకుండా అడ్డుకుంటుంది. అంతేకాదు, మజ్జిగ తాగిన తర్వాత కడుపు నిండినట్టు అనిపిస్తుంది, తద్వారా కలరీలు తగ్గిపోతాయి. వేసవి కాలంలో మజ్జిగ తాగడం శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. ఇది శరీర ఉష్ణోగ్రతను నియంత్రించి, డీహైడ్రేషన్ నుండి రక్షిస్తుంది. వేసవిలో రోజుకు ఒకసారి మజ్జిగ తాగితే, శరీరానికి తడి, తేలికపాటి శక్తి లభిస్తుంది. మజ్జిగలో జీలకర్ర, నల్ల మిరియాలు కలిపి తీసుకుంటే జీర్ణక్రియ బాగా మెరుగవుతుంది. ఇది వాంతులు, అజీర్ణం, గ్యాస్ వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. మెటాబాలిజాన్ని పుంజించటం ద్వారా బరువు తగ్గించడంలో కూడా ఇది ఓ అద్భుతమైన సహాయకారి. రోజూ మజ్జిగను మన ఆహారంలో భాగంగా చేసుకోవడం ద్వారా ఆరోగ్యానికి అనేక లాభాలు పొందవచ్చు. ముఖ్యంగా రాత్రిపూట తగిన మోతాదులో తీసుకుంటే నిద్ర, బరువు తగ్గింపు, జీర్ణక్రియ వంటి విషయాల్లో ఎంతో మేలు జరుగుతుంది. అయితే, ఏ ఆహారాన్ని అయినా పరిమితిగా, సరైన సమయానికి తీసుకోవడమే ఉత్తమం.

## బొప్పాయి గింజలతో ఎన్ని ప్రయోజనాలున్నాయో



బొప్పాయి పండును ఆరోగ్యకరమైన ఫలంగా మనందరం గుర్తించాం. ఇందులో ఫైబర్, విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండటం వల్ల జీర్ణవ్యవస్థకు, చర్మ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. కానీ ఈ పండులోని గింజలు కూడా అదే స్థాయిలో, అంతకంటే ఎక్కువగా ఔషధ గుణాలు కలిగి ఉంటాయి. సాధారణంగా మనం వాటిని వాడకుండా పారేస్తాం, కానీ ఆరోగ్య నిపుణుల చెబుతూనే ఉన్నారు - బొప్పాయి గింజలను కూడా ఆహారంలో భాగంగా వాడితే అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. బొప్పాయి గింజల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఈ ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరిచి, పేగు కదలికలను క్రమబద్ధీకరిస్తుంది. ఇది మలబద్ధకం వంటి సమస్యలను దూరం చేస్తుంది. అలాగే, గింజల్లో ఉండే 'కార్పైన్' అనే పదార్థం పేగుల్లోని బ్యాక్టీరియా, పరాన్నజీవులను చంపి, జీర్ణవ్యవస్థను శుభ్రంగా ఉంచుతుంది. బొప్పాయి గింజల్లోని ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరచి, శరీరంలోని విషపదార్థాలను బయటకు పంపుతుంది. ఇవి శరీరంలో కొవ్వు పేరుకుపోకుండా నిరోధించి, బరువు తగ్గుదలకు సహాయపడతాయి. వీటిలోని ఒలీక్ యాసిడ్ చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. బొప్పాయి గింజల్లో పాలిఫెనాల్స్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ నుండి శరీరాన్ని రక్షించి, క్యాన్సర్ కణాలు పెరగకుండా నిరోధిస్తాయి. ముఖ్యంగా, 'ఐసోథియోసైనేట్' అనే పదార్థం క్యాన్సర్ కణాల అభివృద్ధిని అడ్డుకుంటుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం, బొప్పాయి గింజలు కిడ్నీలలో వాపు, ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి వాటి పనితీరును మెరుగుపరుస్తాయి. వీటిలోని యాంటీఆక్సిడెంట్లు కిడ్నీ కణాలకు నష్టం జరగకుండా కాపాడతాయి. అలాగే బొప్పాయి గింజలు డెంగీ వ్యాధిలో తగ్గే ప్లేట్‌లెట్ల సంఖ్యను పెంచడంలో సహాయపడతాయని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఈ గింజలను పొడి చేసి తీసుకుంటే డెంగీ నుండి త్వరగా కోలుకోవచ్చు. వీటితో పాటు, బొప్పాయి గింజలు పీరియడ్స్ నొప్పిని తగ్గించడానికి, కాలేయ సమస్యలను నివారించడానికి, ఫుడ్ పాయిజనింగ్‌కు కారణమయ్యే బ్యాక్టీరియాను నాశనం చేయడానికి కూడా ఉపయోగపడతాయి. వీటిని పొడిగా చేసి సలాడ్లలో లేదా జ్యూస్‌లలో కలుపుకొని తీసుకోవచ్చు. అయితే, ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉన్నవారు వీటిని వాడే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది. విత్తనాలలోని కొన్ని సమ్మేళనాలు, ఫ్లేవనాయిడ్లు మరియు ఫినోలిక్ ఆమ్లాలు వంటివి కాలేయ ఆరోగ్యం మరియు పనితీరుకు తోడ్పడతాయి. బొప్పాయి గింజలు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉండే బయోయాక్టివ్ సమ్మేళనాలను కలిగి ఉంటాయి. ఈ సమ్మేళనాలు శరీరంలో మంటను తగ్గించడంలో మరియు తాపజనక పరిస్థితుల నుండి ఉపశమనం కలిగించడంలో సహాయపడతాయి.

## బాన పొట్ట కరగాలంటే అవిసె గింజలు ఇలా తినండి..

మీరు తినే కూరగయాలు, పండ్ల సలాడ్స్‌లో కూడా అవిసె గింజలను యాడ్ చేసుకోవచ్చు. అవిసె గింజలు యాడ్ చేసిన సలాడ్స్ తింటే జీర్ణ సమస్యలు రావు. బరువు తగ్గొచ్చు. అవిసె గింజల నూనెలో ఆల్ఫా లినోలెనిక్ యాసిడ్ ఎక్కువగా ఉంటుంది. ఇది బరువు నియంత్రణలో సహాయపడుతుంది. వంటల్లో, సలాడ్స్‌లో ఈ నూనెను యాడ్ చేసుకోవచ్చు. అవిసె గింజల్లో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, లిగ్నాన్స్, ఫైబర్, ప్రోటీన్ పుష్కలంగా లభిస్తుంది. వీటిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. అవిసె గింజలు తినడం వల్ల సులభంగా బరువు తగ్గొచ్చు. అవిసె గింజలతో తయారు చేసిన టీ తాగడం వల్ల బెల్లీ ఫ్యాట్ వేగంగా కరుగుతుంది. ఫ్లాక్స్ సీడ్స్, దాల్చిన చెక్క, తేనెతో ఈ టీ తయారు చేస్తారు. ఉదయాన్నే మేల్కొన్న వెంటనే అవిసె గింజల నీటిని తాగండి. వారానికి రెండు లేదా మూడు సార్లు అవిసె గింజల నీటిని తాగడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయి. అవిసె గింజలను వివిధ రకాల స్మూతీల్లో యాడ్ చేసుకోవచ్చు. స్మూతీల్లో అవిసె గింజలు కలిపి తీసుకోవడం వల్ల కడుపు నిండిన ఫీల్ వస్తుంది. దీంతో బరువు తగ్గేందుకు, పొట్ట కరిగేందుకు అవకాశం లభిస్తుంది. పెరుగులో అవిసె గింజలు యాడ్ చేసి తినడం వల్ల బరువు తగ్గొచ్చు. ఈ రెండిటీని కలిపి తినడం వల్ల జీవక్రియ రేటు పెరుగుతుంది. దీంతో కేలరీలు వేగంగా బర్న్ అవుతాయి. కొవ్వు కరుగుతుంది. మీరు తినే కూరగయాలు, పండ్ల సలాడ్స్‌లో కూడా అవిసె గింజలను యాడ్ చేసుకోవచ్చు. అవిసె గింజలు యాడ్ చేసిన సలాడ్స్ తింటే జీర్ణ సమస్యలు రావు. బరువు తగ్గొచ్చు. అవిసె గింజల నూనెలో ఆల్ఫా లినోలెనిక్ యాసిడ్ ఎక్కువగా ఉంటుంది. ఇది బరువు నియంత్రణలో సహాయపడుతుంది. వంటల్లో, సలాడ్స్‌లో ఈ నూనెను యాడ్ చేసుకోవచ్చు. ఫ్లాక్స్ సీడ్ బాల్స్ తినడం వల్ల శారీరానికి కావాల్సిన శక్తి లభిస్తుంది. ఇవి బరువు

## నగలు, మఖానా ఏది ఆరోగ్యానికి మేలు?



మనలో చాలా మందికి మఖానా వంటకాలు, స్నాక్స్ చేసుకుని ఆరగించ అయితే ఇవి రుచికే కాదు ఆరోగ్యానికి వరం లాంటివని నిపుణులు అంటున ఇది పోషకాల నిధి. అందుకే ఆహ రకాలుగా తీసుకుంటూ ఉంటారు. కానీ ఎక్కువగానే ఉంటుంది. మఖానా గుర వారుండరు. అదేనండీ తామర గిం రకరకాల వంటకాలు, స్నాక్స్ చేసు ఉంటారు. అయితే ఇవి రుచికే కా కూడా గొప్ప వరం లాంటివని అంటున్నారు. నిజానికి ఇది పోషకాల ఆహారంలో వివిధ రకాలుగా తీసుకుం కానీ వీటి ధర కాస్త ఎక్కువగానే ఉంట చాలా మంది వీటిని కొనడానికి కొంచె ఉంటారు. అలాగే శనగలు కూడా ఆర మేలు చేస్తాయి. అయితే ఈ రెండింటిలో ఏది ఆరోగ్యానికి మంచిదనే సందేహం చాలా మందికి ఉంటుంది. నిజానికి మఖానా, శనగలు రెం ఎంతో సహాయపడతాయి. మఖానాలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇక శనగల్లో మాత్రం ఐరన్ కాస్త ఎక్కువగానే ఉంటుంది. రెండూ ఆరోగ చాలా మందికి ఉదయం బ్రేక్ ఫాస్ట్ కింద మఖానాను తీసుకోవడం అలవాటు. దీనితో పాటు రాత్రిపూట నానబెట్టిన శనగలను కూడా ఉదయ కోసం తీసుకుంటారు. వేయించిన మఖానా, నానబెట్టిన శనగలు.. ఈ రెండూ ఆరోగ్యానికి మేలు చేసేవే. కానీ ఏది మంచిది అనే ప్రశ్న తల శనగలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వవల్సి ఉంటుంది. నిజానికి.. ఈ రెండూ ఆరోగ్యానికి మంచివే. కానీ పోషకాలు, ఉపయోగ పద్ధతుల్లో ఉన్నాయి. వేయించిన మఖానాలో ఫైబర్, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం పుష్కలంగా ఉంటాయి. వీటిని తక్కువ నూనెతో లేదా నూనె లేకుండా అంతేకాదు, ఇది సులభంగా జీర్ణమవుతుంది కూడా. బరువు తగ్గాలనుకునే వారికి, డయాబెటిస్ ఉన్నవారికి ఇది మంచి ఎంపిక. ఎందుక కేలరీలు కూడా తక్కువగా ఉంటాయి. ఎక్కువ కాలం కడుపు నిండిన అనుభూతిని ఇస్తుంది. నానబెట్టిన శనగల్లో ప్రోటీన్, ఐరన్, భాస్వరం, దీ6 వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అంతే కాదు శనగలు శరీరానికి శక్తిని అందిస్తాయి. కండరాలకు పోషణ ఇస్తాయి. అవి రక్త నియంత్రించడంలో సహాయపడతాయి. శనగలను నానబెట్టడం వల్ల శరీరంలో పోషకాల శోషణ పెరుగుతుంది. అంతే కాదు, అవి జీర్ణం సులభం. జీర్ణ సమస్యలు లేని వారు ఉదయం నానబెట్టిన శనగలను తినవచ్చు, ముఖ్యంగా పిల్లలకు, వృద్ధులకు మంచిది.

## గర్భిణీలు కొబ్బరి నీళ్లు తాగితే..?



గర్భధారణ సమయంలో కొబ్బరి నీ పనిచేస్తాయి. గర్భిణీలు డైలీ కొబ్బరి నీ అనారోగ్య సమస్యలు నయం అవుతా పోషకాల నిల్వ. ఇందులో మెగ్నీషియ విటమిన్లు, ఫైబర్, యాంటీ-ఆక్సిడెం పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. దీ తల్లి, గర్భంలో పెరుగుతున్న ప్రయోజనకరంగా ఉంటుంది. కొ తీసుకోవడం వల్ల శిశువుకు అవసర లభిస్తాయి. గర్భధారణ సమయం తరచుగా అనారోగ్యానికి గురవుతా మొదలైన సమస్యలతో బాధపడుతుం సమయంలో కొబ్బరి నీరు శరీరానికి బ దీంతో పాటు ఇది మహిళల రోగ పెంచుతుంది. అలసట, బలహీన సమస్యలను తొలగించడంలో సహా గర్భధారణ సమయంలో మహిళల్లో సమస్య చాలా సాధారణం. ప్రతిరోజూ కొబ్బరి నీరు తాగడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు లభిస్తాయి. మలబద్ధకం నుండి ఉపశమ కొబ్బరి నీరు మీ జీర్ణవ్యవస్థను బలపరుస్తుంది. కొబ్బరి నీళ్లు మహిళల శరీరంలో డీహైడ్రేషన్ సమస్యను నివారిస్తుంది. డీహైడ్రేషన్ వల్ల తలనొప్పి మొదలైన సమస్యలు వస్తాయి. కొబ్బరి నీళ్లు క్రమం తప్పకుండా తీసుకుంటే ఈ సమస్యలు అదుపులో ఉంటాయి. అలాగే, శ అవుతుంది. ఇది మూత్ర నాళాల ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. కడుపులో గ్యాస్, పుల్లని త్రేనుపు, ఆమ్లత్వం మొదలైన సమస్యలు ఉన్న కూడా కొబ్బరి నీళ్లు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. ఇది కడుపులో ఆమ్లం ఏర్పడకుండా నిరోధిస్తుంది. మీరు గర్భధారణ సమయం నియంత్రించాలనుకుంటే, కొబ్బరి నీరు తీసుకోవడం వల్ల మీకు ప్రయోజనం ఉంటుంది. కొబ్బరి నీటిలో పొటాషియం ఉందని, ఇది గర్భధార అలసటను తగ్గిస్తుందని మీకు తెలియజేద్దాం.

## దానిమ్మ రోజూ తింటే ఆరోగ్యానికి మంచిదా..?

దానిమ్మ ఆరోగ్యానికి వరం లాంటిది. ఈ పండును ఆహారంలో చేర్చుకుంటే ఎన్నో అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టవచ్చు. రక్త లోపం ఉన్న దివ్యఔషధంగా పనిచేస్తుంది. క్యాన్సర్ సహా ఎన్నో వ్యాధులను ఇది నయం చేస్తుంది. దానిమ్మ పండు రుచికరమైనది మాత్రమే కాదు.. ఆరోగ్యా నిధి లాంటిది. దానిమ్మతో ఎన్నో అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టవచ్చు. దానిమ్మలో ఉండే యాంటీఆక్సిడెంట్లు గుండె ఆరోగ్యానికి ఒక వరం ధమనులలో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. ఇది రక్తపోటును నియంత్రణలో ఉంచుతుంది. దాని తప్పకుండా తినడం వల్ల గుండెపోటు, స్ట్రోక్ వంటి గుండె జబ్బుల ప్రమాదం చాలా వరకు తగ్గుతుంది. దానిమ్మలో కనిపించే పాలీఫెనాల్స్ వె ప్రయోజనకరంగా ఉంటాయి. అవి మెదడు కణాలను దెబ్బతినకుండా కాపాడతాయి. జ్ఞాపకశక్తిని మెరుగుపరచడంలో సహాయపడతాయి. ము పెరుగుతున్న వారికి, దానిమ్మ వినియోగం అల్జీమర్స్ వంటి వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అనేక అధ్యయనాలు దానిమ్మలో క్యాన్సర్ నిర ఉన్నాయని తెలిపాయి. దానిమ్మలో ఉండే కొన్ని ఎంజైమ్‌లు క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించడంలో సహాయపడతాయి. ముఖ్యంగా క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో దానిమ్మ చాలా ప్రభావవంతంగా పరిగణించబడుతుంది. దానిమ్మ ఫైబర్ యొక్క అద్భుతమైన మూలం. ఫై జీర్ణం కావడానికి సహాయపడుతుంది. ఇది మలబద్ధకం వంటి సమస్యలను దూరంగా ఉంచుతుంది. కడుపును ఆరోగ్యంగా ఉంచుతుంది. మీ సమస్యలు ఉంటే, దానిమ్మ తినడం మీకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. దానిమ్మ ఐరన్‌కు మంచి మూలం. రక్తహీనత ఉన్నవారికి.. అ ఉన్నవారికి దానిమ్మ చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచడంలో సహాయపడుతుంది. బలహీన తొలగిస్తుంది. దానిమ్మలో విటమిన్-సి, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి రక్షిస్తా క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మీ చర్మం యవ్వనంగా, ప్రకాశవంతంగా ఉంటుంది. ఇది ముడతలు, వృద్ధాప్య సంకేతాలను కూడా తగ్గ



# వ్యాపారం



## 4,600 ఉద్యోగులను తొలగించిన పేటీఎం




ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ గత ఆర్థిక సంవత్సరంలో దాదాపు 4,600 మంది ఉద్యోగులను తొలగించినట్టు ప్రకటించింది. గురువారం కంపెనీ విడుదల చేసిన తన వార్షిక నివేదిక ప్రకారం, 2023-24లో కంపెనీలో మొత్తం 43,960 మంది ఉద్యోగులు ఉన్నాయని, 2024-25 నాటికి ఇది 39,368కి తగ్గించినట్టు పేర్కొంది. సంస్థను మరింత లాభదాయకంగా, చురుగ్గా కార్యకలాపాలు నిర్వహించే వ్యూహాత్మక ప్రయత్నంలో భాగంగా ఉద్యోగుల సంఖ్యను తగ్గించినట్టు కంపెనీ వివరణ ఇచ్చింది. సిబ్బంది తగ్గించే ఈ నిర్ణయం కారణంగా కంపెనీ రూ. 651 కోట్ల వరకు ఖర్చులను తగ్గించేందుకు వీలైంది. ఈ అంశంపై పేటీఎం వ్యవస్థాపకుడు, సీఈఓ విజయ్ శేఖర్ శర్మ మాట్లాడుతూ. పెట్టుబడుల ఉపసంహరణ, వ్యాపారాల తగ్గింపు వంటి కఠిన నిర్ణయాల వల్లనే ఉద్యోగుల సంఖ్యను తగ్గించాం. కంపెనీ ఖర్చులను తగ్గించుకుంటూనే, కొత్త అవకాశాల్లో పెట్టుబడుల కోసం కృషి చేస్తున్నట్టు వాటాదారులకు రాసిన లేఖలో పేర్కొన్నారు. మొత్తం ఉద్యోగల సంఖ్యను తగ్గించినప్పటికీ, పేటీఎం తన నెట్‌వర్క్‌ను విస్తరించడానికి ఇప్పటికీ తన సేల్స్ విభాగంలో పెట్టుబడులను కొనసాగిస్తోందని శర్మ వెల్లడించారు.

## జీవితకాల గరిష్ఠాలకు చేరిన బంగారం



దేశీయంగా మరోసారి బంగారం ధరలు రికార్డు గరిష్ఠాలను చేరాయి. అమెరికా ప్రభుత్వం భారత దిగుమతులపై 25 శాతం అదనపు సుంకాన్ని ప్రకటించిన తర్వాత పెట్టుబడిదారులు సురక్షిత పెట్టుబడులపై ఆసక్తి చూపడంతో అంతర్జాతీయంగా పసిడికి గిరాకీ ఊపందుకుంది. ఈ క్రమంలోనే దేశీయంగా కూడా గురువారం ధరలు రూ.3,600 పెరిగి రికార్డు స్థాయిలో రూ.1,02,620కి చేరుకున్నాయి. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం, దేశ రాజధాని ఢిల్లీలో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పసిడి పది గ్రాములు రూ. 1,02,620(అన్ని పన్నులు కలిపి) జీవితకాల గరిష్ఠ స్థాయికి చేరుకుంది. హైదరాబాద్ మార్కెట్లోనూ దాదాపు ఇంతే ఉంది. ఆభరణాల తయారీలో వాడే 22 క్యారెట్ల బంగారం రూ. 94,000కు చేరుకుంది. వెండి ధరలు సైతం కిలో రూ. 1,500 పెరిగి రూ. 1,14,000కి చేరుకున్నాయి(అన్ని పన్నులు కలిపి). దీనికి ప్రధానంగా ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న వాణిజ్య ఉద్రిక్తతలే కారణమని పరిశీలకులు చెబుతున్నారు. ముఖ్యంగా భారత్‌పై అమెరికా అదనపు సుంకాన్ని ప్రకటించడంతో రెండు దేశాల మధ్య పరిస్థితులు మరింత ముదిరాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ అన్నారు. చిప్ దిగుమతులపైనా 100 శాతం సుంకాలు ఉంటాయని ట్రంప్ బెదిరించడంతో బంగారానికి గిరాకీ ఒక్కసారిగా పెరిగింది. వీటికి తోడు అమెరికా ఫెడ్ వడ్డీ రేట్ల కోత, డాలర్ విలువ క్షీణత వంటి అంశాలు కూడా దోహదపడ్డాయి. ఫలితంగా గ్లోబల్ మార్కెట్లలో ఔన్స్ బంగారం 3,379.15 డాలర్లకు చేరుకుంది.

## దేశంలో డేటా భద్రతకు అయ్యే సగటు ఖర్చు రూ. 22 కోట్లు



దేశంలో డేటా ఉల్లంఘనలకు సంబంధించి కంపెనీలు చేసే ఖర్చు గణనీయంగా పెరిగిందని ఓ నివేదిక వెల్లడించింది. 2025లో సగటున ఒక్కో సంస్థ చేసే ఖర్చు 13 శాతం పెరిగి రూ. 22 కోట్లకు చేరుకుందని, గతేడాది ఇదే సమయంలో ఈ వ్యయం రూ. 19.5 కోట్లుగా ఉందని గురువారం ప్రకటనలో టెక్ దిగ్గజం ఐబీఎం తెలిపింది. అయితే, ఉల్లంఘనలు జరగకుండా డేటా భద్రత కోసం అయ్యే ఖర్చులు పెరిగినప్పటికీ, కృత్రిమ మేధ(ఏఐ) భద్రత ఇప్పటికీ బలహీనంగానే ఉందని ఐబీఎం నివేదికలో పేర్కొంది. ఫిషింగ్, వ్యక్తిగత సమాచారాన్ని సేకరించేందుకు మోసపూరిత మెసేజ్ లేదా మెయిల్ వంటి ఘటనలే ఎక్కువగా జరుగుతున్నాయని, మొత్తం సైబర్ దాడుల్లో వీటి వాటాయే 18 శాతం ఉందని నివేదిక తెలిపింది. దీని తర్వాత థర్డ్ పార్టీ అమ్మకాలు, సరఫరా హామీ మోసాలు 17 శాతం, వ్యవస్థలపై దాడి 13 శాతంగా ఉన్నాయి. దేశంలో రీసెర్చ్ రంగాలు ఇలాంటి డేటా ఉల్లంఘనలను ఎదుర్కొనేందుకు ఎక్కువ ప్రభావితం అవుతున్నాయని నివేదిక స్పష్టం చేసింది. ఈ రంగంలోని సంస్థలు దీనికోసం అత్యధికంగా రూ. 28.9 కోట్ల వరకు ఖర్చు చేస్తుండగా, రవాణా పరిశ్రమ రూ. 28.8 కోట్లు, పారిశ్రామిక రంగం రూ. 26.4 కోట్లను ఖర్చు చేస్తున్నాయి. మరోవైపు, ఏఐ విస్తృతంగా వాడుకలో ఉన్న నేపథ్యంలో, దాదాపు 60 శాతం సంస్థలు ఇంకా ఏఐ పాలసీని సిద్ధం చేసుకోలేదని, కొన్ని కంపెనీలు అటువంటి పాలసీని అభివృద్ధి చేస్తున్న దశలో ఉన్నాయని నివేదిక తెలిపింది. చాలా కంపెనీలు మళ్లీ అవకాశం ఉండదనే హడావుడిలో ఏఐని ఉపయోగించడంపై దృష్టి సారించాయి కానీ ఏఐ భద్రత, పాలసీని దాటవేస్తున్నాయని అభిప్రాయపడింది. వ్యాపార కార్యకలాపాల్లో ఏఐని విరివిగా వాడుతున్నప్పటికీ, భద్రత, పాలసీ విషయంలో కంపెనీలు వెనుకబడిపోతున్నాయని ఐబీఎం ఇండియా, దక్షిణాసియా టెక్నాలజీ వైస్ ప్రెసిడెంట్ విశ్వనాథ్ రామస్వామి అన్నారు.

## 'యూనివర్సల్ లైసెన్స్' పొందిన ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్




స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ రంగంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇప్పటివరకు ఈ విభాగంలో ఉన్న ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్(ఏయూఎస్ఎఫ్‌బీ) ఇకపై పూర్తిస్థాయిలో వాణిజ్య బ్యాంకుగా మారనుంది. దీనికి సంబంధించి భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) ఏయూఎస్ఎఫ్‌బీకి యూనివర్సల్ లైసెన్స్ మంజూర్ చేసింది. దీంతో గత దశాబ్ద కాలంలోనే తొలిసారి ఈ లైసెన్స్ పొందిన బ్యాంకుగా నిలిచింది. దేశంలో పనిచేస్తున్న 11 చిన్న ఫైనాన్స్ బ్యాంకులలో అతిపెద్దదైన ఏయూ బ్యాంక్ గురువారం 'సూత్రప్రాయంగా' ఆమోదం పొందింది. ఇది బ్యాంకు ప్రయాణంలో ఒక మైలురాయిగా ఉండనుంది. దీనివల్ల దేశంలోని ఇతర చిన్న బ్యాంకులు కూడా పెద్ద బ్యాంకులుగా మారడానికి తలుపులు తెరుస్తుంది. ఇప్పటికే ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు కూడా యూనివర్సల్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్నాయి. చివరిసారిగా 2014లో ఆర్‌బీఐ బంధన్ బ్యాంక్, ఐడీఎఫ్‌సీ(ఇప్పుడు ఐడీఎఫ్‌సీ ఫస్ట్) బ్యాంకులకు ఈ తరహా బ్యాంకింగ్ లైసెన్స్ మంజూరు చేసింది. కేంద్ర బ్యాంకు మార్గదర్శకాల ప్రకారం, కనీస నికర విలువ రూ. 1,000 కోట్లతో పాటు ఇతర నిర్దిష్ట ప్రమాణాలు కలిగి ఉన్న లిస్టెడ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు సాధారణ, కమర్షియల్ బ్యాంకుల తరహాలో సేవలందించేందుకు అర్హత సాధిస్తాయి.

## అధిక సుంకాలతో వృద్ధికి దెబ్బ..!



భారత ఉత్పత్తులపై అమెరికా ప్రకటించిన అధిక సుంకాలు మన ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపనున్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు అన్నారు. యుఎస్ సుంకాలతో భారత ఆర్థిక వ్యవస్థ తన వృద్ధి రేటులో 50 బేసిస్ పాయింట్ల (0.5 శాతం) తగ్గుదలను చవి చూడనుందన్నారు. అయితే.. భారత్ ఈ తగ్గుదలను ఒక సంవత్సరం వరకు మాత్రమే తట్టుకోగల సామర్థ్యాన్ని కలిగి ఉందన్నారు. ఇది ఒక సంవత్సరం కంటే ఎక్కువ కాలం కొనసాగితే ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని ఫైనాన్సియల్ ఎక్స్‌ప్రెస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సుబ్బారావు అన్నారు. "భారత ఆర్థిక వ్యవస్థ బలమైన పునాదులపై ఉంది. 50 బేసిస్ పాయింట్ల వృద్ధి తగ్గుదలను ఒక సంవత్సరం పాటు తట్టుకోగలదు. కానీ అది ఎక్కువ కాలం కొనసాగితే ముఖ్యంగా ఎగుమతులు, ద్రవ్యోల్బణం, విదేశీ మారక ద్రవ్యం స్థిరత్వంపై ఒత్తిడి పెరుగుతుంది." అని సుబ్బారావు అన్నారు. ప్రస్తుతం భారత్ 7 శాతం మేర వృద్ధిని నమోదు చేస్తోందని సుబ్బారావు తెలిపారు. ట్రంప్ విధించిన అధిక సుంకాలు, అంతర్జాతీయ వాణిజ్య ఆందోళనలు, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, భౌగోళిక రాజకీయ అనిశ్చితులు భారత వృద్ధిని ప్రభావితం చేసే అవకాశం ఉందన్నారు. యుఎస్ అధిక సుంకాలు ఎగుమతి ఆదాయాన్ని తగ్గించి, ద్రవ్యోల్బణాన్ని పెంచే అవకాశం ఉందన్నారు. అయితే.. ఫార్మాస్యూటికల్స్, ఎలక్ట్రానిక్స్ వంటి రంగాలు ఈ టారిఫ్‌ల నుంచి మినహాయింపు ఉండటం.. భారత్‌కు కొంత ఊరటనిస్తుందన్నారు. ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి భారత్ కొత్త వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకోవాలని సూచించారు. దేశీయ తయారీని ప్రోత్సహించాలని, ఇతర ఇంధన మార్కెట్లను అన్వేషించాలని సుబ్బారావు సూచించారు. ఆసియా, ఆఫ్రికా, యూరోపియన్ దేశాలతో కొత్త వాణిజ్య ఒప్పందాలపై దృష్టి పెట్టాలన్నారు.

## ట్రంప్ టారిఫ్ భయాలు నష్టాల్లో దేశీయ మార్కెట్లు



దేశీయ స్టాక్ మార్కెట్లను ట్రంప్ టారిఫ్ భయాలు వెంటాడుతున్నాయి. సుంకాలపై వాణిజ్య చర్చలు ఉండబోవని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన ప్రకటన మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపింది. అటు అంతర్జాతీయ పరిణామాలూ సూచీల సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. దీంతో శుక్రవారం నాటి ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 300 పాయింట్లకు పైగా నష్టంతో ట్రేడ్ అవుతోంది. నిఫ్టీ 24,600 మార్క్ కోల్పోయింది. ఉదయం 9.30 గంటల సమయంలో సెన్సెక్స్ 305.11 పాయింట్లు పడిపోయి 80,318.15 వద్ద కొనసాగుతోంది. నిఫ్టీ 79.2 పాయింట్ల నష్టంతో 24,516.95 వద్ద ట్రేడ్ అవుతోంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 2 పైసలు తగ్గి 87.60గా కొనసాగుతోంది. నిఫ్టీలో ట్రెంట్, బజాజ్ ఫైనాన్స్, ఎన్టీపీసీ, హీరో మోటార్స్, టైటాన్ కంపెనీ షేర్లు రాణిస్తున్నాయి. భారతీయ ఎయిర్‌టెల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, హిందాల్కో, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు ఒత్తిడికి గురవుతున్నాయి. ఆసియా పసిఫిక్ మార్కెట్లు శుక్రవారం మిశ్రమంగా కదలాడుతున్నాయి. జపాన్ నిక్కీ 2 శాతం మేర లాభాల్లో రాణిస్తోంది. హాంకాంగ్ హాంగ్‌సెంగ్ సూచీ 0.76 శాతం, దక్షిణకొరియా కోస్పి 0.13శాతం, ఆస్ట్రేలియా ఏఎస్ఎక్స్ సూచీ 0.29శాతం మేర నష్టాల్లో ట్రేడ్ అవుతున్నాయి. అమెరికా మార్కెట్లు గురువారం మిశ్రమంగా ముగిశాయి. డోజోన్స్ 0.5శాతం, ఎస్అండ్‌పీ 500 సూచీ 0.1శాతం కుంగాయి. నాస్‌డాక్ మాత్రం 0.3 శాతం లాభపడింది

వార్తాతరంగాలు
శనివారం 09 ఆగస్టు 2025

# జీవో నెంబర్ 2 ను రద్దు చేయాలి




**నాగర్ కర్నూల్ ఆగస్టు 8 (స్పైన్యూస్):** ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లో నష్టం కలిగిస్తున్న జీవో నెంబర్ 2రద్దు చేయాలని జిల్లా విద్యాధికారి ఏ రమేష్ కుమార్ కు అడక్వసి వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల పదోన్నతుల్లో జీవో నెంబర్ 02ను అడక్వసిఅమలు చేయడం వలన పదోన్నతులు పొందకుండా తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని అన్నారు.ఉద్యోగ నియామక సమయంలో ఎస్సీ,ఎస్టీలు జనరల్ క్యాటగిరిలో ఉద్యోగం పొందినప్పటికి ప్రమోషన్లు సమయంలో సదురు ఉద్యోగిని జనరల్ క్యాటగిరిలో పదోన్నతి ఇవ్వకుండా రిజర్వేషన్ క్యాటగిరిలో ప్రమోషన్ ఇవ్వడం జరుగుతున్నదని, అలా చేయడం వలన ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులు ప్రమోషన్ లో నష్టపోతున్నారని, ప్రమోషన్లు ఇస్తున్న ప్రతి సారి సంఖ్యను యూనిట్ గా తీసుకొని అడక్వసితో సంబంధం లేకుండా రిజర్వేషన్ కోటాను అమలు చేయాలని,జనరల్ క్యాటగిరిలో నియామకమైన ఉద్యోగిని పదోన్నతుల్లో జనరల్ క్యాటగిరిలోనే పదోన్నతులు కల్పించాలని కోరారు.ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులకు పదోన్నతుల్లో తీవ్ర నష్టం కల్గిస్తున్న జీవో నెంబర్ 02ను అడక్వసి రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖలో పనిచేస్తున్న ఎస్ సి,ఎస్టి ఉద్యోగులు పాల్గొన్నారు.

## లక్ష్యం చేదించడంతో అంతర్జాతీయ అవార్డు

**అవార్డులు అందుకోవడం మరింత బాధ్యతను పెంచుతాయి.**

**హకీమ్ విశ్వ ప్రసాద్.**



**నాగర్ కర్నూల్ ఆగస్టు 7 (స్పై న్యూస్)** జిల్లాలో లయన్స్ క్లబ్ నిర్దేశించిన సభ్యత్వ నమోదు ను ఒక్క నెలలోనే పూర్తి చేసిన సందర్భంగా జిల్లా సభ్యత్వ నమోదు కోఆర్డినేటర్ హకీం విశ్వప్రసాద్ కు అంతర్జాతీయ ప్రెసిడెంట్ అప్రిసియేషన్ అవార్డును ఫాస్ట్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఫ్రాంక్ మోర్ అందజేశారు హైదరాబాదులో జిల్లా క్యాబినెట్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన ఆవార్డును అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ మహేంద్ర కుమార్ రెడ్డి లయన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్ బాబు రావు పాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ సునీల్ కుమార్ ఏరియా లీడర్స్ దీపక్ భట్టాచార్య గోపాల రావు వైస్ గవర్నర్ సురేష్ శశికాంత్ మాజీ జిల్లా గవర్నర్ రాధాకృష్ణ జోన్ చైర్మన్ దొడ్ల రాదారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## డీఎం & హెచ్ ఓ కార్యాలయంలో జరిగిన శిశు మరణ సమీక్ష సమావేశం



**కొత్తగూడెం ఆగస్టు (స్పై న్యూస్):** భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా ఐడిఓసి కార్యాలయంలో శుక్రవారండాక్టర్ ఎస్. జయలక్ష్మి అధ్యక్షతన జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డీఎం %డ% హెచ్ ఓ , ఐ డీ ఓ సి పాల్వంచ కార్యాలయంలో శిశు మరణ సమీక్ష సమావేశం జరిగింది.ఈ సమావేశంలో కమిటీ సభ్యులు డాక్టర్ ముకుందేశ్వర్ రావు, డాక్టర్ వి. వీరబాబు (శిశు వైద్యుడు), డాక్టర్ సాగరిక (గైనకాలజిస్ట్), ప్రోగ్రామ్ ఆఫీసర్ యు. తేజశ్రీ, డాక్టర్ పుల్లా రెడ్డి పాల్గొన్నారు. జిల్లాలో శిశు మరణాలను తగ్గించే వ్యూహాలను చర్చించడం ఈ సమావేశంలో ముఖ్య ఉద్దేశ్యం.ఈ సమావేశంలో ప్రసంగించిన డాక్టర్ ఎస్. జయలక్ష్మి, డీఎం %డ%హెచ్ ఓ , ముందస్తు గర్భధారణను నివారించడానికి జంటలలో కుటుంబ నియంత్రణ అంతర పద్ధతులను ప్రోత్సహించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు, ఇది శిశు శిశు మరణాలకు గణనీయంగా దోహదపడుతుంది. పిల్లల మరణాలకు ప్రధాన కారణమైన పోషకాహార రక్తహీనతను ఎదుర్కోవడానికి తల్లి శిశు పోషకాహారాన్ని మెరుగుపరచాల్సిన అవసరాన్ని కూడా ఆమె హైలైట్ చేశారు.ఈ సమావేశంలో పిఎచ్సీ మెడికల్ ఆఫీసర్లు, ఫ్రంట్‌లైన్ హెల్త్ వర్కర్లు జీ . నాగబుష్ణం, సి హెచ్ ఓ కూడా చురుకుగా పాల్గొన్నారు, వారు తమ క్షేత్రస్థాయి అనుభవాలు సూచనలను పంచుకున్నారు

## శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి



**దేవరకద్ర, కౌకుంట్ల ఆగస్టు 8 (స్పై న్యూస్):** కౌకుంట్ల మండలం తిరుమలపూర్ గ్రామంలో శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో అమ్మవారిని దర్శించుకున్న దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి . ఆలయ నిర్వాహకులు పూజారులు ఎమ్మెల్యే కు స్వాగతం కలిపారు. ఎమ్మెల్యే అమ్మవారికి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఎమ్మెల్యేని ఆలయ నిర్వాహకులు, పూజారులు, గ్రామ పెద్దలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే నిర్వాహకులను పూజారులను ఆలయ విశిష్టత గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా యాత్ర..



**జోగులాంబ గద్వాల,ఆగస్టు8(స్పై న్యూస్):** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని డికె.బంగ్లాలో హర్ ఘర్ తిరంగా జిల్లా కార్యా శాల జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడమైనది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో జిల్లా కార్యాశాల నిర్వహించుకున్నామని అలాగే ప్రతి మండలం9,10 తేదీలలో నిర్వహించాలని అన్నారు..ఈనెల ఆగస్టు 10 నుండి 14 వరకు ప్రతి మండలంలో తిరంగా యాత్ర నిర్వహించాలని బిజెపి నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని అన్నారు...ఎంతో మంది ఈ దేశం కోసం పోరాటాలు చేసి ప్రాణాలు అర్పించారు ఈ సందర్భంగా వారిని స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన ఈ దేశ చరిత్రను, స్వాతంత్ర పోరాటం పరిస్థితులను ఈ తరం తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు..ఆగస్టు 13 నుంచి 15 వరకు పార్టీ కార్యకర్తలు అందరి ఇళ్లపై త్రివర్ణ పతాకం ఎగరవేయాలని సాధ్యమైనంత వరకు పిల్లల చేత జెండాలు ఎగరవేయాలని ఆగస్టు 15 సాయంత్రం త్రివర్ణ పతాకాన్ని గౌరవప్రదంగా అవనతం చేయాలని అన్నారు..ఈ నెల 12 ఆగస్టు 14 స్వాతంత్ర పోరాట స్మారక చిహ్నాలు పరిశుద్ధ కార్యక్రమం చేపట్టాలని ,ఎంతో మందికి గాయాలు మిగిల్చిన రోజు యుద్ధ గాయల స్మారక ఎంతో మంది ఈ దేశం కోసం పోరాటాలు చేసి ప్రాణాలు అర్పించారు.. ఈ సందర్భంగా స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ దేశ చరిత్రను, స్వాతంత్ర పోరాటం పరిస్థితులను ఈ తరం తెలుసుకోవాల్సిన అవసరం ఉంది అన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బో టే, జిల్లా ఉపాధ్యక్షుడు రెడ్డి ,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ అక్కల రమదేవి, అసెంబ్లీ పోటీ చేసిన అభ్యర్థి బలిగేర శివారెడ్డి ,హర్ ఘర్ తీరంగా కన్వీనర్లు శ్యామ్ రావ్, నాగేశ్వర్ రెడ్డి, సమత గౌడ్,పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ, జిల్లా మోర్చాలు మల్లెందొడ్డి వెంకటేశ్వర్ రెడ్డి,దాస్ తదితరులు ఉన్నారు..

# ధార్మికత తోనే సమాజ సంస్కరణ సాధ్యం

**జవాబుదారీతనం తోనే ఉత్తమ శాంతియుత సత్సమాజ నిర్మాణం**

**జమాతే ఇస్లామి హింద్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు**

**డాక్టర్ ఖాలిద్ ముబష్షిరిల్ జఫర్**



**లక్ష్మీదేవి పల్లి ఆగస్టు 8 (స్పై న్యూస్ ):**భౌతిక వాద దృక్పథంతో నేడు సమాజంలో మానవతా విలువలు మంట కలిసి పోతున్నాయి అని జమాతే ఇస్లామి హింద్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఖాలిద్ ముబష్షిరుల్ జఫర్ అన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండలం మదువన్ కన్వేషనల్ హాల్ లో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.శాస్త్ర సాంకేతిక రంగాల్లో మనం ఎంతగా అభివృద్ధి చెందిన సమాజం లో చెడులు కూడా అంతే వేగంగా సమాజం వినాశం వైపు కొనిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు మంచి నీళు ్ల లభించడం చాలా కష్టం.కానీ మద్యం ఏరులై పారుతుంది.వివాహ బంధాలు విచ్చిన్నం అవుతున్నాయి.ఆన్లైన్ వ్యవస్థ నేడు యువతను చెడు నడత వైపు .స్వాతంత్ర్య వచ్చి 78 సంవత్సరాలు గడిచిపోయినా నేటికీ 80 శాతం మంది పేదరికం లో ఉండడం సిగ్గుపడాల్సిన విషయం.. దీనికి కారణం ప్రజా సేవ పేరుతో నేడు రాజకీయ నేతలు అధిక శాతం ధనవంతులే. స్వార్థ పరులే, .జమాతే ఇస్లామి హింద్ కార్యకర్తలు సమాజ సంస్కరణ కోసం కృషి చేయాలని కోరారు.దేవుడు ఉన్నాడు అని ఆయన ఒక్కడని నమ్మే ముస్లింలు కుల మతాలకు అతీతంగా సమాజం లోని చెడును దూరం కోసం కృషి చేయడమే నిజమైనా దైవ భక్తి అని అన్నారు. సమాజం లోని ప్రతి రంగంలో ముఖ్యం గా పేదరికానికి దిగువ నున్న వారి అవసరాలు తీర్చే ప్రయత్నం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఫహీముద్దీన్, జిల్లా అధ్యక్షులు తాజుద్దీన్ ఖాన్, షరీఫ్, పట్టణ అధ్యక్షులు షారుఖ్ యజ్దానీ, జహంగీర్ షరీఫ్, రబ్బానీ, అబ్దుల్ బాసిత్, ఆబీద్ , షేహనాజ్ , సఫూరా, పర్వీన్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు ద్రోహం చేస్తున్న బిజెపి..!

**బీజేపీ తీరుపై బీసీ జేఏసీ నేతల ఆగ్రహం.!**

**బీసీలకు స్థానిక సంస్థల్లో విద్య ఉద్యోగాల కొరకై 42% రిజర్వేషన్ కల్పించడానికి పార్లమెంట్ లో చట్టం చేయాలనీ డిమాండ్!**




**షాద్నగర్ 8(స్పైన్యూస్):**సమాజంలో 56% పైగా ఉన్న బీసీలు రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని 78 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో బీసీలకు దక్కిన వాటా చాలా తక్కువగా ఉందని రాజకీయంగా బిసిల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అనేటట్లు ఉండి మారుతున్న రాజకీయ కారణాలవల్ల కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో 42 శాతం బీసీలకు జనాభా ప్రకారం కాకుండా విద్యా ఉద్యోగ స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పింది దానికి అనుగుణంగానే రాష్ట్ర అసెంబ్లీలో 42 శాతం బిల్లును ప్రవేశపెట్టి ఆమోదం తెలిపింది ఈ బిల్లును తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి పార్లమెంటులో బిల్లును పెట్టి పాస్ చేయాలని చెప్పింది ఇక్కడ ఉన్నటువంటి బిజెపి నాయకులు అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టేటప్పుడు చప్పుడు చేయకుండా ఒప్పుకొని పార్లమెంట్లో బిల్లు పెట్టి పాస్ చేయాల్సిన సమయంలో 42 శాతం లో ముస్లింలకు 10% పోతాయి అని వితండ వాదాన్ని ముందుకు తీసుకొచ్చి బిల్లు పాస్ కాకుండా చేస్తున్నారని ఈ వంకతో బీజేపీ బీసీలకు మోసం చేస్తుందని బీజేపీ పార్టీ బండి సంజయ్ కిషన్ రెడ్డి రామచంద్ర రావులు వాళ్ళ అసలు రూపాన్ని బీసీ వ్యతిరేకతను చెప్పకనే చెబుతున్నారని కొన్ని ముస్లిం కులాలు మైనార్టీ కులాలను బీసీలుగా గుర్తించి మీరు పాలిస్తున్న గుజరాత్ రాజస్థాన్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో రిజర్వేషన్లు ఇస్తున్నారు కదా అంటే దానికి సమాధానం లేదని బిజెపి ద్వంద వైఖరిని అవలంబిస్తుందని ఈ వైఖరిని బిజెపి ఎన్డీఏ కూటమి పార్టీలు బీసీ బిల్లులు పార్లమెంటులో పెట్టి చట్టం చేసి అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం 6% కూడా లేని ఓసీలకు 10 శాతం రిజర్వేషన్ ఇవ్వడం ఎంతవరకు సమంజసమని బీజేపీ పార్టీ తీరుపై బీసీ జేఏసీ నేతలు టీజీ శ్రీనివాస్ కర్ణకోట రవీంద్రనాథ్ కరుణాకర్ నక్క బాలరాజ్ నర్సింలు గౌడ్ యాదగిరి శ్రీధర్ ఎల్లోజి ప్రజా సంఘాల నాయకులు బిజిలి సత్యం తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు..

## బిజెపి ఎమ్మెల్యే రమణారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన నందునామాజీ



**నారాయణపేట ఆగస్టు 8 ( స్పై న్యూస్ ):**ఇద్దరు ముఖ్యమంత్రులను ఓడించిన డబుల్ షూటర్ కామారెడ్డి బిజెపి ఎమ్మెల్యే వెంకట రమ ణారెడ్డి ని శుక్రవారం నారాయ ణపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్,జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందునామాజీ మ ర్యాద పూర్వకంగా కలిశా రు.ఒక కేసు విషయంలో కామారెడ్డికి వెళ్లిన నందునా మాజీ ఎమ్మెల్యే వెంకట రమ ణారెడ్డి నివాసానికి వెళ్లి కలు సుకున్నారు.ఈ సందర్భంగా పార్టీ పరిస్థితులపై కొద్దిసేపు చర్చించారు.

## నేడు శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయంలో గంప జాతర





**జోగులాంబ గద్వాల, ఆగస్టు 8 (స్పై న్యూస్):**ఆదిశిలాక్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పవిత్ర శ్రావణ మాస శనివారం సందర్భంగా శనివారం గంప జాతర జరుగుతుందని ఆలయ ఈవో సత్య చంద్రారెడ్డి తెలిపారు. ఉదయం దేవాలయంలో శ్రీ స్వామి వారి కళ్యాణం జరుగుతుందని, సాయంత్రం ఉత్సవ విగ్రహాలతో పల్లకి సేవలో దేవరగట్టు దగ్గరకు వెళ్లి పూజల అనంతరం దశమి కట్టవరకు మంగళ వాయిద్యాలతో స్వామివారి ఊరేగింపు, గంప జాతర జరుగుతుందని ఆయన తెలిపారు.

# ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలి

**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్,మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మున్సిపల్ చైర్మన్ దేవేందర్ యాదవ్**

**జంగోనిగూడ పృథ్వి కాలని హనుమాన్ దేవాలయ వార్షికోత్సవంలో ప్రత్యేక పూజలు**

**అంజయ్య యాదవ్ చేతులమీదుగా నవగ్రహ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం**

**షాద్నగర్8(స్పై న్యూస్):** నందిగామ మండలం అంతిరెడ్డిగూడ గ్రామపంచాయతీ జంగోని గూడా పృద్వికాలనిలోని హనుమాన్ దేవాలయ మొదటి వార్షికోత్సవం, నవగ్రహ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ చేతుల మీదుగా నవగ్రహ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ.. భగవంతుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పండి రైతులు ప్రజలు అభివృద్ధి చెందాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ఈట గణేష్, కొత్తూరు మున్సిపల్ చైర్మన్ దేవేందర్ యాదవ్,కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్,బిఆర్ఎస్ నాయకులు తుమ్మల జగన్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో ఇరిగేషన్ ఏఈ

**గద్వాల:**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో రోజుకొకరు ఏసీబీ వలలో పడుతున్నారు. మొన్న ఒక ఆర్ఐ. నిన్న ఇరిగేషన్ ఏఈ ఇవాళ ఇరిగేషన్ డిఈ. ఇంత దాడులు జరుగుతున్న నేను కాదులే అనుకుని లంచాలు తీసుకోవడానికి అలవాటు పడి ఏసీబీ ట్రాప్ లో పడిపోతున్నారు. జోగులాంబగద్వాలజిల్లా అలంపూర్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కు చెందిన డి ఈ శ్రీకాంత్ 11 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా దొరికిపోయాడు...యం బి బుక్ మెజర్మెంట్ చేయడానికి ఓ కాంట్రాక్టర్ నుండి 11వేలు రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు శ్రీకాంత్ నాయుడు చిక్కాడు..

## తెలంగాణలో క్రీడల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి

**స్పోర్ట్స్ అకాడమీలపై మంత్రి వాకిటి శ్రీహరి సమీక్ష**

**దేవరకద్ర ఆగస్టు 8 (స్పై న్యూస్):**తెలంగాణ రాష్ట్రంలోని క్రీడా అభివృద్ధి లక్ష్యంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా అకాడమీలు మరియు క్రీడా పాఠశాలలపై సమీక్షా సమావేశం శుక్రవారం హైదరాబాదులో జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి పాల్గొన్నారు.సమావేశంలో పాల్గొన్న ముఖ్యులు: టి పి సి సి కల్లు గీత సెల్ డిపార్ట్మెంట్ చైర్మన్ కేశం నాగరాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దైవ ఆశీస్సులతో సుఖ సంతోషాలు

**నాగర్ కర్నూల్ ఆగస్టు 8( స్కై న్యూస్)** జిల్లా కేంద్రంలోని భగవాన్ శ్రీ సత్యసాయి మందిరంలో శ్రావణ 3వశుక్రవారం నాడు శాస్త్రోక్తంగా వేద మంత్రోచ్ఛారణల మధ్య సామూహిక వరలక్ష్మీ వ్రతాలు వైభవంగా భక్తిశ్రద్ధలతో మహిళలు నిర్వహించినట్లు సత్యసాయి సేవా సమితి కన్వీనర్ హకీమ్ విశ్వప్రసాద్ తెలిపారు.సత్యసాయి మందిర ఆలయ ప్రధాన పూజారి వావిలాల రాజశేఖర్ శర్మ వరలక్ష్మీ వ్రతాలను వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ క్షీర సాగరం నుండి జన్మించిన మహాలక్ష్మి దేవి, సోదరుడు చంద్రుడు, పూర్ణ కాంతి సమయంలో పరమ శివుని పార్వతి దేవి వరంగా కోరిన వ్రతమే వరలక్ష్మీ వ్రతం అని ఆయన అన్నారు. వరలక్ష్మి వ్రత విశిష్టతను తెలుపుతూ శ్రీ సూక్తం ఆధారంగా చారుమతి బ్రాహ్మణ మహిళ మొదట ఆచరణతోపూజించి, భారతీయులకు అందించిన వరమని ఆయన తెలిపారు.అమ్మవారిని వివిధ విశేష పూజాద్రవ్యాలు, ప్రత్యేక మంత్రములతో పూజించిన వారికి అష్టైశ్వర్యాలు వారి కుటుంబం సౌభాగ్యం, ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు.ధన,ధాన్య ,ధైర్య, సిద్ధి , శౌర్య,విద్య , సంతానం, ఆరోగ్యం, వరాలు,ఐశ్వర్యాలు పొందుటకు అత్యంత



సులభమైన మార్గం వరలక్ష్మీ వ్రతం అనిఅన్నారు. శ్రావణ మాసంలో మహా విష్ణువు జన్మనక్షత్రమైన శ్రవణా నక్షత్రం, శ్రావణ పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారం నాడు అమ్మవారిని వరలక్ష్మీ రూపంలో పూజించడం విశిష్ట పుణ్య ఫలితం అందుతుందని ఆయన అన్నారు. అమ్మవారిని కొలచడం, కొలిచిన వారికి కొంగు బంగారంగా వరాలు ప్రాప్తి, అందజేస్తుందని అన్నారు.అనంతరం ఆలయంలో బాబా వారి భజనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.63 కుటుంబాల మహిళలు ఒకరికి ఒకరు సాంప్రదాయంగా,వాయనాలు,



పసుపు,కుంకుమలు, అందజేస్తుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.అనంతరం సామూహిక భోజనాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సత్యసాయి మహిళా సభ్యులు శారదమ్మ, కొండూరు లలిత, ఎలిమి సునీత, నాగమణి బాలమణి ,అరుణ,శివమ్మ శ్రీసాయి ప్రశాంతి చారిటబుల్ సేవ ట్రస్ట్ కన్వీనర్ ఎలిమ ఈశ్వరయ్య,సభ్యులు మన్యపు రెడ్డి,వెంకట్ శెట్టి, విజయ భాస్కర్,పాండురంగారెడ్డి,రాజు, మహిళలు చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు....

## ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలి

**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

**జంగోనిగూడ పృద్వి కాలనీ హనుమాన్ దేవాలయ వార్షికోత్సవంలో ప్రత్యేక పూజలు**

**అంజయ్య యాదవ్ చేతులమీదుగా నవగ్రహా విగ్రహా ప్రతిష్ట మహోత్సవం**





**షాద్నగర్ 8(స్కై న్యూస్):**నందిగామ మండలం అంతిరెడ్డిగూడ గ్రామపంచాయతీ జంగోనిగూడ పృద్వి కాలనీలోని హనుమాన్ దేవాలయ మొదటి వార్షికోత్సవం, నవగ్రహా విగ్రహా ప్రతిష్ట మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ చేతుల మీదుగా నవగ్రహా విగ్రహా ప్రతిష్ట మహోత్సవం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ.. భగవంతుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పండి రైతులు ప్రజలు అభివృద్ధి చెందాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, నాయకులు దేవేందర్ యాదవ్, కోస్గి శ్రీనివాస్, కుమార్ గౌడ్, తుమ్మల జగన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు..

## కొత్త మండలాల ఏర్పాటు పట్ల

# సీఎంకు కృతజ్ఞతలు



**రంపచోడవరం, ఆగస్టు 8(స్కైన్యూస్)**కొత్త మండలం ఏర్పాటు కు క్యాబినెట్ నిర్ణయంతో మా చిరకాల కల నెరవేరిందనీ ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ ట్రైబ్స్ కమిషన్ చైర్మన్ సొల్ల బొజ్జి రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అల్లూరి సీతారామ రాజు రంపచోడవరం నియోజ కవర్గంలో గల వై రామవరం మండలాన్ని రెండు మండ లాలుగా విభజించేందుకు క్యాబినెట్ ఆమోదం తెలపడం చాలా సంతోషంగా ఉందని, ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ ట్రైబ్స్ కమిషన్ చైర్మన్ సొల్ల బొజ్జి రెడ్డి గురువారం తెలిపారు.వై.రామవరం చేరుకోవడానికి గిరిజనులు పడుతున్న కష్టాలను దృష్టిలో ఉంచుకుని గతంలో చంద్రబాబును కలిసి భారతీయ జనతా పార్టీ తరపున వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, గతంలో చంద్రబాబు ఇచ్చిన హామీని చంద్రబాబు దృష్టిలో పెట్టడం జరిగిందని, కొత్త మండలం ఏర్పాటు ప్రక్రియ వేగవంతంగా జరుగుతుందని బొజ్జి రెడ్డి తెలిపారు. 2019లో ప్రభుత్వం మారిపోవడంతో ఈ ప్రక్రియ జరగలేదని, చంద్రబాబు వెంటనే స్పందించి సమగ్ర నివేదిక ఇవ్వాలని కలెక్టర్ను ఆదేశించడంతో కలెక్టర్ నివేదికను పరిశీలించి క్యాబినెట్ ఆమోదం తెలపడం చాలా సంతోషంగా ఉందని ఈసందర్భంగా సీఎం చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తు న్నామని ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ ట్రైబ్స్ కమిషన్ చైర్మన్ సొల్ల బుజ్జి రెడ్డి తెలిపారు. అదేవిదంగా భారతీయ జనతా పార్టీ నాయకులు కారం సీతారామన్న దొర (ఢిల్లీ బాబు ) మాజీ అసెంబ్లీ కన్వీనర్ ఈక బుల్లి కొండల దొర ఒక ప్రకటనలో ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# లబ్ధిదారుల చేతికే సంక్షేమ మంజూరు పత్రాలు...







**క్షేత్రస్థాయిలో కార్యకర్తలు అవగాహన కల్పించాలి**

**ముఖ్యమంత్రి సహాయానికి పేదలకు ఆశాదీపం**

**ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి**

**నాగర్ కర్నూల్ ఆగస్టు 8 (స్కై న్యూస్)** దళారుల ప్రమేయాన్ని అరికడుతూ నిజమైన లబ్ధిదారులకే సంక్షేమ పథకాలు అమలు జరిగే విధంగా నియోజకవర్గంలో తాను చేస్తున్న కృషికి అధికారులు మరియు నాయకులు కార్యకర్తలు అండగా నిలవాలని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి కోరారు శుక్రవారం తిమ్మాజిపేట మండల పరిధిలోని ఇప్పలపల్లి సూర్య నాయక్ తండాలో నూతనంగా మంజూరు అయిన అంగన్వాడీ కేంద్ర భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు అనంతరం ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్న గృహప్రవేశ కార్యక్రమానికి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు ఎన్నికలలో ప్రకటించని అనేక హామీలను అమలు చేస్తూ కొనసాగిస్తున్న ప్రజా పాలనను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అమృత్ పథకం లో భాగంగా 36 కోట్లు వదులతో చేపట్టిన వాటర్ ట్యాంకులను పైప్ లైన్ పనులకు శంకుస్థాపన చేశారు. నీటి కోసం ప్రజలు ఇలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఈ పథకం ద్వారా ఇస్తామని అన్నారు అనంతరం మూడు కోట్ల నిధ్ర వేయడంతో చేపట్టిన పలు సిసి రోడ్డు పనులను ఆయన శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అవసరాలను గుర్తించి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళిక ప్రకారం నిధులను మంజూరు చేయడం జరుగుతుందని వివరించారు. ప్రతి పథకం క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించినప్పుడే రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి లబ్ధి చేకూరుతుందని ఆ దిశగా పార్టీ శ్రేణులన్నీ కృషి చేయాలని కోరారు. అనంతరం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో బిజినేపల్లి మండలానికి చెందిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు నేరుగా వచ్చి చెక్కులను తీసుకుని వెళ్లాలని సూచించారు. ఎక్కడైనా అవినీతికి పాల్పడినట్లు తెలిస్తే సహించేది లేదని హెచ్చరించారు ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు అదేవిధంగా మునిసిపాలిటీ పరిధిలోని 16వ వార్డుకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం సాయి గార్డెన్ లో ఏర్పాటు చేసిన రేషన్ కార్డుల లబ్ధిదారులకు కార్డులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి వినోద్ కుమార్ పార్టీ వివిధ మండలాల అధ్యక్షులు ముఖ్య నాయకులు అధికారులు మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు

## కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ మరియు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామ్ చందర్ రావు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆహ్వానం





**షాద్ నగర్8(స్కైన్యూస్)** బిజెపి సీనియర్ నాయకులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి సోదరుడి కుమార్తె వివాహానికి కేంద్ర మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ గారిని మరియు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావుని ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ నెల 13న జరగనున్న వివాహానికి పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలకు, ప్రముఖులకు ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ గారు మరియు రామ్ చందర్ రావు విష్ణువర్ధన్ రెడ్డి కుటుంబంలో జరుగుతున్న వివాహ కార్యక్రమానికి తప్పకుండా హాజరవుతామని చెప్పారు..

## కొత్తగూడెం ఏరియాలో పర్యటించిన సింగరేణి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ,చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్

**సింగరేణి ఆగస్ట్ 8( స్కై న్యూస్):**కొత్తగూడెం ఏరియాలోని కిష్టారం ఓసి, జెవిఆర్ ఓ.సి, జెవిఆర్ సి.హెచ్.పి కొత్తగూడెం జిఎం కార్యాలయం నందు వివిధ విభాగాధిపతులతో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్), చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బాధావత్ వెంకన్న, ఐఆర్ టిఎస్ సమీక్ష నిర్వహించారు. వారు సింగరేణి నందు బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారిగా కొత్తగూడెం ఏరియాను సందర్శించడం జరిగింది ముందుగా వారిని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు కొత్తగూడెం ఏరియా తరపున పూల మొక్క శాలువాతో ఘనంగా స్వాగతించారు.అనంతరం కిష్టారం ఓసీ అలాగే జేవిఆర్ఓసి ఉపరితల గనుల యొక్క మ్యాపుల ద్వారా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సంబంధిత ప్రాజెక్ట్ ఆఫీసర్లు ఉపరితల గనుల యొక్క వివరాలను వివరించారు.ఈ సందర్భంగా జిఎం నూతనంగా అనుమతులు వచ్చిన ప్రాజెక్టు వికే ఓ.సి ఉపరితల మైన్ వివరాలను, వాటి యొక్క రికార్డులను వివరించారు.అనంతరం వారు కిష్టారం ఓసీ, జెవిఆర్ ఓ.సిలను సందర్శించి వ్యూ పాయింట్ నుండి బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించి అక్కడ జరుగుతున్న రోజు వారి బొగ్గు ఉత్పత్తి రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను జి.ఎం ఎం.షాలేం రాజుగారిని అడిగి తెలుసుకున్నారు. బొగ్గు యొక్క నాణ్యతను పరిశీలించి వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని,



బొగ్గు ఉత్పత్తి రవాణా రోజు వారి లక్ష్యాలను అధికమించి రవాణాకు ఎటువంటి ఆటంకములు కలుగకుండా ముందస్తు జాగ్రతలతో బొగ్గు నాణ్యత సామర్థ్యం ఉత్పతి ఐయే లాగా చూడాలని అలాగే ఉపరితల గనుల్లో ఉద్యోగులకు రక్షణ పరమైన జాగ్రత్తలతో బొగ్గు ఉత్పత్తి తీయాలని సూచించారు. అనంతరం కిష్టారం ఓసి %డ% జేవిఆర్ ఓసిల నందు ప్లాంటేషన్ చేశారు.అనంతరం జెవిఆర్ సి.హెచ్.పి లోడింగ్ పాయింట్ ను సందర్శించి సి.హెచ్. పి నందు రైలు మార్గం ద్వారా జరుగుతున్న బొగ్గు రవాణా గురించి, సైలో బంకర్ నుండి దుమ్ము ధూళి వెలువడకుండా తీసుకుంటున్న జాగ్రత్తలను పరిశీలించారు బొగ్గు రవాణాను చేయాలని, బొగ్గు యొక్క గ్రేడ్ లను పరిశీలించి నాణ్యమైన బొగ్గును సరఫరాచేయాలనీ సంబంధిత అధికారులకు సూచించారు.అనంతరం వారు కొత్తగూడెం ఏరియా జనరల్



మేనేజర్ కార్యాలయం సందర్శించారు ఈ సందర్భంగా వివిధ విభాగాల శాఖాధిపతులు, అధికారులు వారిని పరిచయం చేసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణిలో ప్రతి ఒక్కరూ అంకితభావం పనిచేసి, సంస్థ పురోభివృద్ధిలో భాగస్తులు అవ్వాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో జిఎం తో పాటు ఎస్ ఓటు జిఎం జి.వి. కోటి రెడ్డి, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జేవిఆర్ ఓసి ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్, కిష్టారం ఓసి ఎంవి. నరసింహారావు,జేవిఆర్ సి.హెచ్.పి డీజీఎం (ఈ%డ%ఎం) కె. సోమశేఖర్, డీజీఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, డీజీఎం (ఐఈడి) ఎన్. యోహాన్ కొత్తగూడెం ఏరియా ఇతర విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

## అష్టలక్ష్మి వేషాధారణలో చిన్నారులు



**నారాయణపేట ఆగస్టు 8 (స్కై న్యూస్)** పట్టణంలోని శ్రీ హంసవాహిని పాఠశాలలో శ్రావణమాస పౌర్ణిమ ముందు శుక్రవారం పురస్కరించుకొని వరలక్ష్మీ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పలువురు మహిళ ఉపాధ్యాయులు, పోషకులు వ్రతాన్ని ఆచరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అష్టలక్ష్మి వేషాధారణతో అలరించారు. సరస్వతీ దేవిగా కల్పన, ధైర్యలక్ష్మిగా నందిని, గజలక్ష్మిగా రేణమ్మ, విజయలక్ష్మి గా అనురాధ, సంతానలక్ష్మి గా శిరీష, ధాన్యలక్ష్మిగా నవిత, జయలక్ష్మి గా త్రివేణి, ధనలక్ష్మి గా జానకి వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయా దేవతామూర్తులకు సంబంధించి ప్రత్యేకతలను వివరించారు. అనంతరం విద్యార్థులకు ప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజేష్ కుమార్, ఉపాధ్యాయులు నమ్రత, అమల, విజయ, షమీనా, ఉషారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదప్రజల సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

**జోగులాంబ గద్వాల, ఆగస్టు 8 (స్కై న్యూస్):** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గద్వాల టౌన్ వివిధ వార్డ్ లకు సంబంధించిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయం నిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు సీఎం సహాయం నిధి ద్వారా 13 మందికి లబ్ధిదారులు 7 లక్షల 42 వేల 500 రూపాయలు మంజూరు కావడం జరిగినదిలి రవి ప్రకాష్ రెడ్డి కు (చికిత్స) నిమిత్తం 400000 లక్ష రూపాయల చెక్కును.టి వెంకట రాములు కు (చికిత్స) నిమిత్తం 60000 రూపాయల చెక్కును. వి . ప్రశాంత్ కు (చికిత్స) నిమిత్తం 60000 రూపాయల చెక్కును. సయ్యద్ యూసుఫ్ కు (చికిత్స) నిమిత్తం 58,000 రూపాయల చెక్కును.ఇందిరమ్మ కు (చికిత్స) నిమిత్తం 36,000 రూపాయల చెక్కును. సుమలత కు (చికిత్స) నిమిత్తం 23,000 రూపాయల చెక్కును. ఎండీ. మన్సూర్ హుస్సేన్ కు (చికిత్స) నిమిత్తం 18,500 రూపాయల చెక్కును. అమీన్న కు (చికిత్స) నిమిత్తం 17,000 రూపాయల చెక్కును. వినోద్ కు (చికిత్స) నిమిత్తం 17,000 రూపాయల చెక్కును. సాబ్ బేగం కు (చికిత్స) నిమిత్తం 16,000 రూపాయల చెక్కును. ఆథర్ ఫాతిమా కు (చికిత్స) నిమిత్తం 16,000 రూపాయల చెక్కును. ఖలీల్ పాషా కు (చికిత్స) నిమిత్తం 13,500 రూపాయల చెక్కును. శ్రీ సదానంద రావు కు (చికిత్స) నిమిత్తం 7,500 రూపాయల చెక్కును ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా



సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, జి వేణుగోపాల , మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, మాజీ కౌన్సిలర్స్ మురళి శ్రీను ముదిరాజ్ , నరహరి గౌడ్, రిజ్వాన్, సుదర్శన్ , నాగులు యాదవ్ ఆలయం కమిటీ డైరెక్టర్ వెంకటేష్ , నాయకులు ఉరుకుందు , ధర్మ నాయుడు, గంట రమేష్,రామాంజనేయులు, నాగేంద్ర యాదవ్, లక్ష్మన్న, ఓం ప్రకాష్ , ఫయాజ , వీరేష్ , బాలాజీ , షాషా , రాజు నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వార్తాతరంగాలు



# 42శాతం బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం

## - ఉమ్మడి జిల్లా ఒలింపిక్ సంఘ అధ్యక్షులు, కాంగ్రెస్ నేత ఎన్పీ.వెంకటేశ్

**మహబూబ్ నగర్ ఆగస్టు 8(స్త్రైన్యూస్):**42 శాతం బీసీ రిజర్వేషన్లు సాధించుకునే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని ఉమ్మడి జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు, కాంగ్రెస్ నేత ఎన్పీ.వెంకటేశ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ లు బీసీలను మోసం చేసే పార్టీలు అని ఆరోపించారు. గతంలో హడావిడిగా ఒక్కనెలలోనే 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను కేంద్రం ప్రభుత్వం తీసుకొచ్చిందని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అసెంబ్లీలో తీర్మానం చేసి ఢిల్లీకి పంపినా ఎందుకు చేయడం లేదని బీజేపీ నాయకులకు ప్రశ్నించారు. ఈడబ్ల్యూఎస్ పై ఉన్న ప్రేమ బడుగులపై లేదా అని అన్నారు. ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు




కల్పించాలని ఢిల్లీలో జరిగిన ధర్నాకు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గం నుంచి తరలివెళ్లినట్లు తెలిపారు. బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటుందని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో బీసీ రిజర్వేషన్ల కోసం పోరాటం చేస్తామని అన్నారు. మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ బీసీలందరూ ఏకమై ధర్నాకు వెళ్లడం జరిగిందన్నారు. బీసీలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో రాహుల్ గాంధీ ఆలోచన మేరకు సీఎం రేవంత్ రెడ్డి కులగణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఢిల్లీలో జరిగిన ధర్నాకు ఇండియా కూటమి ఎంపీలు పాల్గొని మద్దతు తెలిపినట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు చంద్రకుమార్ గౌడ్, మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పండుగసాయన జయంతి

**కోస్గి ఆగస్టు 8(స్త్రైన్యూస్):**కొడంగల్ నియోజకవర్గం లోని కోసిగి పట్టణంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పండుగసాయన జయంతిని జరుపుకున్నారు.స్థానిక శివాజీ చౌక్ లో జరిగిన కార్యక్రమంలో జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఎస్ వేణుగోపాల్ ముదిరాజ్ మండల అధ్యక్షుడు తుడుం శ్రీనివాస్ ముదిరాజ్ పట్టణాధ్యక్షుడు వెంపటి అనంతయ్య ముదిరాజ్ మాట్లాడుతూ పాలమూరు మట్టిలో పుట్టిన ముదిరాజు ముద్దుబిడ్డ పండుగ సాయన్న సేవలు అమోఘమని వారన్నారు ఆకలితో అలమటిస్తున్న పేద ప్రజల కడుపునివ్వడానికి పోరాటాలు చేస్తూ అమరుడైన గొప్ప త్యాగదనుడు పండుగ సాయన్న అని వారు కొనియాడారు పండుగ సాయన్న 165 వవ జయంతి అయినప్పటికీ నేటికి కూడా పాలమూరు జిల్లాతో పాటు తెలుగు రాష్ట్రాల లో ని ప్రజల హృదయాల్లో పండుగ సాయన్న చిరస్థాయిగా నిలిచిపోయారని వారన్నారు పండుగ సాయన్న సేవల్ని ఎప్పటికీ మరిచిపోలేమని వారు అన్నారు నిజం నిరంకుశపాలను భూస్వాముల పెతందారుల దొరల దోపిడీలను ఎండగట్టిన గొప్ప వీరుడు పండుగ సాయన్న అని వారన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు మాస్టర్ శ్రీనివాస్ నరేష్ బీడీల చంద్రశేఖర్ వీటిలో రాము దస్తయ్య కొంద్రు అంజి అజయ్ తిమ్మాయపల్లి రాములు నరసప్ప బుగ్గప్ప వేణు మల్లేష్ చిన్నప్ప నాగప్ప రాము చింటూ కోట గడ్డవెంకట్ మార్కెట్ వెంకట్ హనుమంతు వెంకట్ మల్లేష్ ఆంజనేయ రాములు చెన్నప్ప ఆశప్ప శంకర్ పద్మ లతోపాటు ముదిరాజ్ యువకులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు మండల పరిధిలోని అన్ని గ్రామాల ముదిరాజ్ సంఘం ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. జై పండుగ సాయన్న జై జై పండుగ సాయన్న. జై పెద్దమ్మతల్లి జై జై పెద్దమ్మతల్లి



## రాఖీ వేడుకల్లో పాల్గొన్న కందుల సంధ్యారాణి

**కమాన్ పూర్:**భారతీయ జనతా పార్టీ రామగుండం ఇన్చార్జి కందుల సంధ్యారాణి ఎనిమిదవ కాలనీలోని రాఖీ వేడుకల్లో పాల్గొన్నారు.భారతీయ జనతా పార్టీ, 8వ కాలనీ మండల అధ్యక్షులు ఆకుల శశి కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం రక్షా బంధన్ కార్యక్రమం స్థానిక ఆర్ జి -2 జనరల్ మేనేజర్, బండి వెంకటయ్య కి రామగుండము బీజేపీ ఇంచార్జి కందుల సంధ్య రాణి రాఖీ కట్టటం జరిగింది అదేవిదంగా బీజేపీ నాయకులు గోదావరిఖని టూ టౌన్ టౌన్ పోలీస్ స్టేషన్ లోని సిబ్బందికి %డ% విద్యా సంస్థ లలో విద్యార్థిని, విద్యార్థులకు,ఉపాధ్యాయులకు, రాఖీలు కట్టి మీరు మాకు రక్ష మేము మీకు రక్షా, మనమందరం దేశానికి రక్ష అనే నినాదంతో రక్షా బంధన్ నిర్వహించడం జరిగింది.సంస్కృతి సాంప్రదాయాలకు రక్షాబంధన్ ప్రతీక అని అన్నారు.అనంతరం 8వ కాలనీ జయశంకర్ నగర్ లోని నల్లపోచమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్ఠ లో బీజేపీ నాయకురాలు కందుల సంధ్యారాణి మరియు బీజేపి సీనియర్ నాయకులు మూకిరి రాజు,లక్ష్మీ నగర్ మండల అధ్యక్షురాలు ఉరగొండ అపర్ణ,మహిళా మోర్చా నాయకురాలు మీనుగు మనోహర,ఆకుల కుమార్ గౌడ్,లింగం నాయక్,అయిలవేని అనిల్ కుమార్, ఎస్ కె పాషా,దూడపాక కుమార్,జంజర్ల శ్రీనివాస్,కండె సాగర్, నాగేందర్,అంకం కుమార్,మండ సాయి ప్రణీత్ లు పాల్గొన్నారు.



## పద్మశాలి విద్యార్థులకు సన్మానం, ప్రశంస పత్రాలు అందజేత

**కమాన్ పూర్:**జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా మంథని డివిజన్ కమాన్ పూర్ మండల పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం రాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చేనేత కార్మికులకు సన్మానం, గత సంవత్సరం పదవతరగతి ఫలితాలలో ప్రతిభచూపిన ఉమ్మడి కమాన్పూర్ (రామగిరి మరియు కమాన్పూర్) మండల పద్మశాలి విద్యార్థులకు ప్రశంస పత్రాల జ్ఞాపికలు అందజేస్తూ వారిని తల్లిదండ్రులతోసహా ఘనంగా సన్మానించారు. కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామంలోని పద్మశాలి భవనంలో గత ఐదు సంవత్సరాల నుండి క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న నిర్వాహకులు, మండల పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కుందారపు బాపు అధ్యక్షతన గురువారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు కొలిపాక సత్తయ్య, గుండేటి రాజేష్ గారు, ప్రముఖ కవి, గాయకులు, జిల్లా పద్మశాలి సంఘం కార్య నిర్వాహక కార్యదర్శి అందె సదానందంతోపాటు పలువురు ముఖ్యతిథులుగా హాజరై ప్రసంగించినారు. మొదట కులదైవం మార్కండేయ పటానికి పూలమాల అలంకరణ, పూజా నమస్కారంతో ప్రారంభించిన ఈ వేడుకలలో జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ఆరుగురు చేనేత



పద్మశాలియులు కుందారపు చంద్రయ్య, శంకరయ్య, రాజయ్య, నర్సయ్య, నామని రాయలింగు, బంగారి గట్టయ్యలను శాలువాలతో ఘనంగా సన్మానించినారు. ఈ శుభసందర్భంగా 2024-25 విద్యా సంవత్సరంలో 10వ తరగతి ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ సాధించిన రామగిరి మండలంలోని ఐదుగురు పద్మశాలి విద్యార్థులు సిరిపురం వర్షిత బేగంపేట(587), చిప్ప సాత్విక్ సెంటినరీ కాలనీ (581), వొడ్నాల అరవింద్ రాంనగర్-రత్నాపూర్(574), సూరం అక్షిత కల్వచర్ల(573), పులి రేవర్షిని కల్వచర్ల(568), కమాన్ పూర్ మండలంలోని ముగ్గురు బండి అక్షర జూలపల్లి(556), కొండి రాకేష్ రొంపికుంట(552), బండి రఘునాథ్ నాగారం(550), వారి తల్లిదండ్రులను శాలువాలతో ఘనంగా సన్మానించి, ప్రశంస పత్రాల జ్ఞాపికాలను అందజేయడం జరిగినది. సీనియర్ జర్నలిస్టు, జనం సాక్షి మంథని ఆర్.సి మాటేటి కుమార్, తన డిగ్రీ ముగిసిన వెంటనే మంచి ప్యాకేజ్ తో క్యాప్ జెమినీ కంపెనీలో ఉద్యోగం పొందిన వొడ్నాల ఇందు, సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న పద్మశాలి ఫోటోగ్రాఫర్ కొండి అనిల్, డెకరేషన్ సౌండ్స్ కుందారపు శేఖర్ లను అభినందిస్తూ శాలువాలతో ఘనంగా సన్మానించారు. వక్తలు మాట్లాడుతూ అందరూ చేనేత వస్త్రాలు ధరించి, చేనేతదారులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. గత ఐదు సంవత్సరాలనుండి కుందరపు బాపు ఆధ్వర్యంలో పద్మశాలిలకు అందజేసిన ప్రతిభ పురస్కాలను గుర్తుచేస్తూ, ప్రతి యేడు ఇలాగే ఆనవాయితిగా నిర్వహించడం అభినందనీయమని, ఇలాంటి కార్యక్రమాలద్వారా మన పద్మశాలిల ప్రతిభను గుర్తించి, ఆదరించి ప్రోత్సహించడం, సంఘాలద్వారా ఐక్యత చాటడం చాలా సంతోషాన్నిస్తుందని అన్నారు.అనంతరం నిర్వాహకులు అతిథులను చేనేత తువ్వాలులతో ఘనంగా సన్మానించి గౌరవించారు.

## అప్పటివరకు భారత్‌తో ఎలాంటి వాణిజ్య చర్చలు జరిపేదిలేదు..

### తేల్చిచెప్పిన ట్రంప్



**వాషింగ్టన్ ఆగస్టు 8:**వ్యవసాయం, డెయిరీ రంగాల్లో తమ కంపెనీల రాకను అడ్డుకుంటుండంతో భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రగిలిపోతున్నారు. ప్రతీకార సుంకాలతో దారికి తెచ్చుకోవాలని చూశారు. అయినప్పటికీ తగ్గకపోవడంతో రష్యా చమురు కొనుగోళ్లను సాకుగా చూపి భారత్ ఎగుమతులపై 50 శాతం సుంకాలు విధించి తన అక్కసును వెళ్లగక్కారు. భారత ప్రభుత్వం కూడా అంతే స్థాయిలో స్పందిస్తుండటంతో ట్రంప్ మరింతగా రెచ్చిపోతున్నారు. సుంకాలపై వివాదం పరిష్కారమయ్యే వరకు భారతదేశంతో ఎటువంటి వాణిజ్య చర్చలు ఉండవని స్పష్టం చేశారు. 50 శాతం టారీఫ్‌ల నేపథ్యంలో ఇరు దేశాల మధ్య చర్చలు తిరిగి ప్రారంభమవుతాయని ఆశించారా అని మీడియా అగిన ప్రశ్నకు 'లేదు, వివాదం పరిష్కారం అయ్యేవరకు చర్చల ప్రసక్తే లేదంటూ సమాధానమిచ్చారు. కాగా, భారత్‌పై మరో విడత ట్రారీఫ్‌లు వడ్డిస్తానని ట్రంప్ ఇప్పటికే హెచ్చరించిన విషయం తెలిసిందే. రష్యా నుంచి చమురును దిగుమతి చేసుకుంటున్నారనే సాకుతో 25 శాతం చొప్పున వరుసగా రెండుసార్లు విధించిన టారిఫ్ ఇప్పటికే 50 శాతానికి చేరింది. రష్యా నుంచి చైనా కూడా చమురును కొంటున్నప్పటికీ, కేవలం భారత్‌ను మాత్రమే ఎందుకు లక్ష్యం చేసుకున్నారని విలేకర్లు ప్రశ్నించినపుడు ట్రంప్ స్పందిస్తూ, "ఇప్పటికి ఎనిమిది గంటలే అయింది. చూద్దాం ఏం జరుగుతుందో" అన్నారు. "మీరు మరిన్ని చూడబోతున్నారు. మీరు తదుపరి ఆంక్షలను చూడబోతున్నారు" అని చెప్పారు.అయితే ట్రంప్ టారీఫ్‌లపై ప్రధాని మోదీ కూడా ధీటుగా స్పందించారు. దేశంలోని రైతులు, మత్స్యకారులు, పాడి రైతుల ప్రయోజనాలను కాపాడటంలో రాజీ పడబోమని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. అందుకోసం వ్యక్తిగతంగా ఎంత మూల్యం చెల్లించడానికైనా సిద్ధమేనని చెప్పారు. హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్ జయంతి సందర్భంగా గురువారం జరిగిన కార్యక్రమంలో మోదీ మాట్లాడుతూ.. 'రైతుల ప్రయోజనాలకే మా అగ్ర ప్రాధాన్యత. రైతులు, పాడి రైతుల ప్రయోజనాలను పరిరక్షించడంతో భారత్ ఎన్నడూ రాజీపడదు' అని అన్నారు.

# రాష్ట్ర రవాణా శాఖ నిర్లక్ష్యం.. వాహన దారులకు శాపం

### మన వాహనాలను 'వాహన్' డాటాబేస్‌లో చేర్చని వైనం

### రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో తెలంగాణను పక్కన పెట్టిన కేంద్ర ప్రభుత్వం

**హైదరాబాద్, ఆగస్టు 8) :** రాష్ట్ర రవాణా శాఖ నిర్లక్ష్యం తెలంగాణలోని వాహనదారుల పాలిట శాపంగా మారనున్నది. టోల్ ప్లాజా ఫీజులను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'యాన్యువల్ టోల్‌పాస్ స్కీమ్'లో తెలంగాణ నేటికీ చేరకపోవడం రాష్ట్రంలోని వాహనదారులకు మరింత భారంగా పరిణమించనున్నది. ఈ నెల 15న ప్రారంభించనున్న ఈ పథకంలో తెలంగాణ మినహా మిగతా రాష్ట్రాలన్నీ చేరాయి. ఈ పథకం కింద కారు, జీప్, వ్యాన్ తదితర వాణిజ్యేతర వాహనదారులు ఏడాదికి రూ.3 వేలు చెల్లించి 'ఫాస్టాగ్' ఆధారిత టోల్‌పాస్‌ను తీసుకుంటే జాతీయ రహదారులపై 200 సార్లు టోల్-ఫ్రీ క్రాసింగ్‌లను అనుమతిస్తారు. ఆ తర్వాత 200 క్రాసింగ్‌లు పూర్తయితే డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది.

**కేంద్రం 3 నెలల క్రితమే వివరణ కోరినా..**

దేశంలోని అన్ని రాష్ట్రాలు టోల్‌పాస్ పథకంలో చేరినప్పటికీ తెలంగాణ నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో కేంద్ర రవాణా శాఖ కార్యదర్శి వీ ఉమాశంకర్ ఈ ఏడాది మే నెలలో



తెలంగాణ చీఫ్ సెక్రటరీతోపాటు రాష్ట్ర రవాణాశాఖ అధికారుల వివరణ కోరారు. తెలంగాణలోని వాహనాలను కేంద్ర ప్రభుత్వం నిర్వహించే 'వాహన్ పోర్టల్'లోకి తీసుకోవాలంటే రాష్ట్ర ప్రభుత్వం నుంచి పరిపాలన అనుమతులు తప్పనిసరి. ఆ మైగ్రేషన్ ప్రక్రియ తీవ్రంగా ఆలస్యమవుతున్నది. మే నెల నుంచీ గత వారం వరకూ ఎలాంటి పురోగతి లేకపోవడంతో కేంద్ర రవాణా శాఖ కార్యదర్శి మరోసారి తెలంగాణ ప్రధాన కార్యదర్శికి లేఖ రాశారు. రాష్ట్రంలోని వాహనాల డాటాను 'వాహన్ పోర్టల్'కు తరలించే ప్రక్రియను వేగవంతం చేయడం ద్వారా రహదారి వినియోగదారులకు దేశవ్యాప్తంగా ఒకే విధమైన వెసులుబాటు కల్పించేందుకు తెలంగాణ నుంచి అధికారిక జోక్యం అవసరమని ఆ లేఖలో పేర్కొన్నారు. ఆ లేఖకు ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో పథకం నుంచి రాష్ట్రాన్ని పక్కనపెట్టినట్టు తెలిసింది.ఉన్నతాధికారుల నిర్లక్ష్యానికి తోడు సాంకేతిక సిబ్బంది కొరత, వాహన రిజిస్ట్రేషన్ డాటా అసంపూర్తిగా ఉండటం, పాత రికార్డులు డిజిటలైజ్ కాకపోవడం తదితర సమస్యలతో రాష్ట్ర రవాణాశాఖ సతమతమవుతున్నది. తెలంగాణలోని వాణిజ్యేతర వాహనాల రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు, వాహనదారుల డ్రైవింగ్ లైసెన్సులతోపాటు రిజిస్టర్లను జాతీయ రిజిస్టర్లయిన సారథి, వాహన్‌లో విలీనం చేయడం సాంకేతిక అంశాలతో కూడుకున్న అంశం.

## బీబీనగర్ పిహెచ్సిని పరిశీలించిన కలెక్టర్

**యాదాద్రి:**యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం కేంద్రంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీ చేసారు.డాక్టర్, సిబ్బంది విధులకు హాజరు అయ్యారా లేదా ని రిజిస్టర్ ని పరిశీలించారు. ఈరోజు ఓపి లో ఉన్న ఎంత మంది వచ్చారు అని సిబ్బంది ని అడిగారు. గత నెల లో ఎన్ని నార్మల్ డెలివరీ అయ్యాయని విచారించారు. ఈ నెలలో ఎన్ని ఈ డి డి లు ఉన్నాయి అని అడిగారు. ప్రభుత్వ ఆసుపత్రి లో నార్మల్ డెలివరీ ల సంఖ్య పెరగాలని అన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల్లోనే కాదు చట్టసభల్లో కూడా కల్పించాలి

### -మంథని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోటికార్ కిషన్ జీ

**మంథని:**బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల్లోనే కాదు చట్టసభల్లో కూడా కల్పించాలని మంథని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోటికార్ కిషన్ జీ డిమాండ్ చేశారు. తెలంగాణ శాసనసభలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఏకగ్రీవ తీర్మానం ఆమోదించి కేంద్రానికి పంపిస్తే ఇప్పటికీ కేంద్రం ఉలుకు పలుకు లేకుండా ఉండడం సోచనీయమని ఆయన అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం తెలంగాణ ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసి గవర్నర్ కు, రాష్ట్రపతికి పంపించిన దీనిపై స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. అందువల్లే తెలంగాణ కు చెందిన ప్రజాప్రతినిధులు, బీసీ నాయకులు ఢిల్లీలో ధర్నా చేసిన కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం, రాష్ట్రపతి అపాయింట్మెంట్ ఇవ్వకపోవడం యావత్తు తెలంగాణ సమాజాన్ని అవమానించినట్టుగానే భావించాలన్నారు. శాసనసభ ఏకగ్రీవ తీర్మానంలో పాలుపంచుకున్న బిఆర్ఎస్, బిజెపిలు ఢిల్లీలో చేసిన ధర్నాకు రాకపోగా అవహేళనగా మాట్లాడడం వారి చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. 42 శాతం రిజర్వేషన్లు విద్యా ఉద్యోగ ఉపాధి రాజకీయ రంగంలో కల్పించడంలో టిఆర్ఎస్కు చిత్తశుద్ధి లేదన్నారు. మంథని నియోజకవర్గంలో బీసీ నినాదం ఎత్తుకున్న బిఆర్ఎస్ నాయకులు మీ వైఖరి స్పష్టం చేయాలన్నారు. మీ నాయకత్వం మీద ఒత్తిడి తెచ్చి ఢిల్లీ లో పోరాటానికి సిద్ధం కావాలన్నారు. బిజెపి ముస్లింలను బీసీల్లో చేర్చినట్టు కుంటి సాకులు చెబుతున్న మీరు గుజరాత్ లో, ఉత్తరప్రదేశ్ మొదలగు రాష్ట్రాల్లో ముస్లింలో ఉన్న బీసీలను గుర్తించి రిజర్వేషన్లు కల్పించలేదా అని ప్రశ్నించారు. బిజెపి ద్వందనితిని ఖండించి బిసి రిజర్వేషన్లు 42 శాతం కోసం పార్టీలకు అతీతంగా బీసీలు అంతా ఏకమై పోరాడేందుకు సమయం ఆసన్నమైందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోటికార్ కిషన్ జి అన్నారు

వార్తాతరంగాలు
శనివారం 09 ఆగస్టు 2025

## ఘనంగా వరలక్ష్మి వ్రతం
# పూజలందుకున్న దేవత

**ఇస్తినమ్మ వాయునం పుచ్చుకుంటినమ్మ వాయునం**



**మణుగూరు:** మండలంలోని మహిళ మూర్తులు కుటుంబ సభ్యులతో వరలక్ష్మి వ్రతం పూజలు ఇంట్లోనే ఘనంగా నిర్వహించుకున్నారు. శ్రావణమాసం శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారాన్ని వరలక్ష్మీ వ్రతంగా జరుపుకోవడం మన ఆచారం. ఈ శుక్రవారం ఉదయాన్నే మహిళలు లేచి ఇంటిముందు కలాపు చల్లి రంగు రంగు ముగ్గులు వేసి ఇంటికి తోరణాలు కట్టి తలంటు స్నానాలు చేసి భక్తి శ్రద్ధలతో కుటుంబ సభ్యులతో కలిసి పూజలు నిర్వహిస్తారు. అమ్మవారి కలశాన్ని తొమ్మిది రకాల పూలతో అలంకరిస్తారు. పసుపు ముద్దతో గౌరమ్మను తయారుచేసి గణపతి స్తోత్రాన్ని పటిస్తారు. పలు రకాల పండ్లు, పిండివంటలు, పులిహొర, పాయసం, పంచామృతం, వడపప్పు, ఉడకబెట్టిన శనగలు వంటివి లక్ష్మీదేవికి నైవేద్యంగా సమర్పిస్తారు. అనంతరం ఐదుగురు ముత్తైదువులకు వాయనం సమర్పించి ఇస్తినమ్మ వాయునం పుచ్చుకుంటినమ్మ వాయునం అంటూ వారి దగ్గర ఆశీర్వాదాలు తీసుకుంటారు. వరలక్ష్మీ దేవత విష్ణు మూర్తి భార్య. అందువలన ఈ పండగ విశిష్టమైనదిగా భావిస్తారు. వరాలు యిచ్చే దేవతగా వరలక్ష్మీ దేవిని కొలుస్తారు. ఈ పూజలు తెలుగు రాష్ట్రాల్లో అధికంగా స్త్రీలు కొలుస్తారు. ఈపండగను ముఖ్యంగా వివాహమైన స్త్రీలు నిర్వహిస్తారు. ఈ రోజున దేవతను పూజిస్తే అష్టలక్ష్మీ పూజలకు సమానం అనే నమ్మకంతో కుటుంబసభ్యులు కూడా పాలుపంచుకుంటారు. ముఖ్యంగా పెళ్లి కాని అమ్మాయిలు మంచి భర్త రావాలని, పెళ్ళైన మహిళలు సంతానం కలగాలని కూడా పూజిస్తారు. ఈ దేవతను పూజిస్తే అష్టశ్వర్యాలు, సిరిసంపదలు, భోగభాగ్యాలు, ఆయురారోగ్యాలతో సంతోషం, శక్తి వంటివి లభిస్తాయని ప్రగాఢ విశ్వాసంతో అమ్మవారిని కొలుస్తారు.

## పట్టణ ప్రకృతి వనాన్ని అభివృద్ధి చేయాలి

**: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్** నగరంలోని కరీంనగర్ సిరిసిల్ల బైపాస్ రోడ్ లో గల బృహత్ పట్టణ ప్రకృతి వనాన్ని అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మున్సిపల్ అధికారులకు సూచించారు.ఈ వనాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మున్సిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ వనాన్ని మరింత అభివృద్ధి చేయాలని, ఇక్కడ ఉన్న నీటి కొలనులను అభివృద్ధి చేసి కలువ మొక్కలతోపాటు రకరకాల పూల మొక్కలు నాటాలని సూచించారు. కొత్తగా నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని, ఖాళీ స్థలంలో మరిన్ని మొక్కలు నాటాలని అన్నారు. పట్టణ ప్రకృతి వనాన్ని సందర్శకులకు అనుకూలంగా తీర్చిదిద్దాలని అన్నారు. అనంతరం ఈ వనంలో కలెక్టర్, కమిషనర్ మొక్కలు నాటారు.

## ప్లాస్టిక్ నియంత్రణకు
# ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**పట్టణంలో ఆకస్మిక పర్యటన చేసిన ఇన్చార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో**



**మహబూబాబాద్:** శుక్రవారం ఉదయం ఇంచార్జ్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో మహబూబాబాద్ పట్టణంలోని వార్డులను, మార్కెట్, జక్షన్ల ప్రాంతాలలొ జరుగుతున్న శానిటేషన్ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పట్టణంలో ప్లాస్టిక్ నియంత్రణకు మున్సిపల్ సిబ్బంది, ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ, షెడ్యూల్ ప్రకారం ప్రతీ రోజూ వార్డులు మార్కెట్ జక్షన్లు ప్రాంతాలలొ శానిటేషన్ చెయ్యాలని, నీరు నిలువ ఉండే ప్రదేశాలలో ఆయిల్ బాల్స్ వేయాలని, వ్యర్థాలను వెంట వెంటనే తరలించి, తడి చెత్త, పోడి చెత్త ను వేరు చేసి సెగ్రిజేషన్ చేయాలన్నారు.ప్రస్తుతం వర్షాలు కురుస్తునందున, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలని, ప్రజలు మున్సిపల్ ఆస్తి పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. పెండింగ్ లో ఉన్న జంక్షన్లు, అంతర్గత రోడ్ల నిర్మాణం, కాలువలు, తదితర అభివృద్ధి పనులను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి. రాజేశ్వర్, శానిటరీ ఇన్ఫెక్టర్ సుధాకర్, తదితరులు ఉన్నారు.

## రాఖీ పండుగ వేళ
# బస్టాండ్లలో రద్దీ..

**బస్సులు లేక ప్రయాణికులు పడిగాపులు**



**హైదరాబాద్ :** ఈ నెల 9వ తేదీన రాఖీ పండుగ నేపథ్యంలో అక్కాచెల్లెళ్లు తమ సోదరుల వద్దకు వెళ్లేందుకు పయనమయ్యారు. దీంతో ఆడబిడ్డలందరూ ఆయా బస్టాండ్లకు చేరుకుంటున్నారు. కానీ సరిపడా బస్సులు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నగరంలోని ఎంజీబీఎస్ బస్టాండ్‌లో జిల్లాలకు వెళ్లే బస్సుల కోసం ప్రయాణికులు గంటల తరబడి వేచి చూస్తున్నారు. కానీ బస్సులు సమయానికి రాకపోవడంతో ఆర్టీసీ అధికారులపై ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం చేస్తున్నారు. పండుగల వేళ ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సులు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఇవాళ శ్రావణ శుక్రవారం, రేపు రాఖీ పండుగ, ఎల్లుండి ఆదివారం కావడంతో విద్యార్థులు, ఉద్యోగులు కూడా తమ సొంతూర్లకు వెళ్లేందుకు బస్టాండ్లకు చేరుకోవడంతో ప్రయాణికులతో బస్టాండ్ ప్రాంగణాలు కిటకిటలాడుతున్నాయి. మొత్తంగా బస్సులు తగినన్ని లేకపోవడంతో ప్రయాణికులందరూ ఆర్టీసీ అధికారులపై కస్సుమంటున్నారు.

## ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ ఐ ఆర్
# ఎన్నికల ప్రజాస్వామ్యానికి ప్రమాదం:సిపిఎం

**ఆత్మకూర్ :** బీహార్ లో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ఐఆర్ ఎన్నికల పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థకు తీవ్ర ప్రమాదం అని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, మండల కార్యదర్శి పి సుధాకర్ లు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ముందర సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ ఐ ఆర్ ఎన్నికల ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని దొడ్డి దారిన అమలు చేస్తున్న పౌరసత్వ చట్ట సవరణ వ్యతిరేకించాలని నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు సిపిఎం పార్టీ పట్టణ నాయకులు డి. రామ్ నాయక్ అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా ఏ. రణధీర్, పి సుధాకర్ లు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల క్రితం దేశవ్యాప్తంగా ప్రజలు తిరస్కరించిన పౌరసత్వ చట్ట సవరణ జాతీయ పౌరసత్వ రిజిస్టర్ ఎన్సిఆర్ చట్టాలను ఎన్ఐఆర్ పేరుతో దొడ్డిదారిన అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమైందని అందుకు కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆయుధంగా చేసుకుంది బిజెపి మతతత్వ అజెండాలో భాగంగా అమలు చేస్తున్న ఎస్ఐఆర్ను వ్యతిరేకించాలని ప్రజల కు సిపిఎం పార్టీ పిలుపునిస్తున్నది. నేడు బీహార్ రేపు దేశమంతా ఓటర్ల జాబితా




ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ పరిశీలన చేయనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం 2025 జూన్ 24న ఉత్తర్వులు ఇచ్చిందని బూత్ స్థాయి అధికారులు బిఎల్వోలు ఫారాలు ఇంటింటికి పంపిణీ చేసి ఓటర్లు భర్తీ చేసిన తర్వాత సేకరించి పరిశీలిస్తారని పై స్థాయి అధికారులు వాటిని మరోసారి పరిశీలించిన నిర్ధారిస్తారని ముసాయిదా ఓటర్ జాబితాలను 2025 ఆగస్టు ఒకటిలోగా ప్రచురించి తుది జాబితా 2025 సెప్టెంబర్ 30లోగా సిద్ధం చేస్తామని పేర్కొన్నారని అన్నారు తాను భారత పౌరుడునని నిరూపించుకోవాల్సిన బాధ్యతను ఓటర్ల పై పెట్టడం అంటే రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కు నిరాకరించడమేనని ఓటర్ ల జాబితా పూర్తిగా పరిశీలన కాకముందుకే బీహార్ లో పెద్ద ఎత్తున విదేశీ ఓటర్లు ఉన్నట్లు బయటపడ్డాయని కొన్ని మీడియా సంస్థలు ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థలు ప్రచారాన్ని ప్రారంభించాయి ఈ ప్రచారాన్ని కేంద్ర ఎన్నికల సంఘం ఖండించకపోవడం అనేక అనుమానాలకు తావిస్తుందని అన్నారు. ఓటర్లు నమోదుకు పౌరసత్వంతో ముడి పెట్టరాదని తెలుగుదేశం తమ ఆందోళనను ఎన్నికల సంఘం ముందు వ్యక్తం చేసింది ఈ విషయంలో వైసీపీ బీజేపీని బలపరిచే వైఖరి తీసుకుంది బీహార్ లాగానే ఎస్ ఐ ఆర్ ను మన రాష్ట్రంలో కూడా అమలు చేయాలని డిమాండ్ చేసింది బీహార్ అనుభవంతో నైనా వైసీపీ తన వైఖరిని పున సంరక్షించుకోవాలని మత ప్రాతిపదికరణ పౌరులను విభజించే బిజెపి కుట్లను ప్రజలు ఐక్యంగా ప్రతిఘటించాలని సిపిఎం పార్టీగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఏ సురేంద్ర,వీరన్న, జి నాగేశ్వరావు, మా భాష, పాల శివుడు, గణపతి, నూర్, తుమ్మలూరు శివకుమార్, రవి, మల్లయ్య, కలిముల్లా, వలి, శీను, భాస్కర్, రియాజ్,రాము, బుజ్జి,విజయ్ తదితరులు పాల్గొన్నారు

## మంథని లో వైభవంగా
# వరలక్ష్మి వ్రతాలు, కుంకుమార్చనలు

**-శ్రీ మహాలక్ష్మి దేవాలయానికి పోటెత్తిన మహిళా భక్తులు**

**మంథని:** శ్రావణ మాసంలో అత్యంత పవిత్రమైన రోజు వరలక్ష్మి శుక్రవారాన్ని పురస్కరించుకుని మంథని పట్టణంలోని పలు ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. . భారీ సంఖ్యలో మహిళా భక్తులు శ్రీమహాలక్ష్మి, శ్రీకన్యకాపరమేశ్వరి, శ్రీలలితాంభిక అమ్మవార్ల ఆలయాల్లో సామూహిక కుంకుమార్చనలు, తమ ఇండ్లలో వరలక్ష్మి వ్రతాన్ని వైభవంగా నిర్వహించుకున్నారు.మంథని పట్టణంలోని ఎంతో మహిమాన్వితం కలిగిన శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో ఉదయం 3 గంటలకు అమ్మవారి మూల విగ్రహమునకు ఫల పంచామృతాలతో అభిషేకం చేయించే కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. అలాగే శ్రీ చక్రమునకు ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. మహాలక్ష్మి అమ్మవారిని పూలతో అందంగా అలంకరించారు. సహస్రనామ త్రిషధి నామ ఖడ్గనామ, కుంకుమార్చన అనంతరం హారతి కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం 9:30 గంటల నుండి మహిళలచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకునేందుకు దేవాలయానికి మహిళా భక్తులు పోటెత్తారు. సాయంత్రం 5 గంటలకు సామూహిక లలిత సహస్రనామ పారాయణము, రాత్రి 9 గంటలకు భజన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. అనంతరం తొమ్మిది గంటలకు పూజా కార్యక్రమం నిర్వహించి తలయింపు సేవతో వరలక్ష్మి శుక్రవారం కార్యక్రమాలు శాస్త్రోప్తంగా నిర్వహించినట్లు ఆలయ అర్చకులు మారుపాక ప్రశాంత్ తెలిపారు. అనాదిగా ఎంతో విశిష్టత కలిగిన అమ్మవారిని దర్శించుకోవడానికి ఉదయం 5 గంటల నుండి భక్తుల సందడి మొదలయింది. వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకోవడానికి మంథని పట్టణంతో పాటు



పరిసర గ్రామాలనుంచి అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయంలో పండుగ వాతావరణ నెలకొంది. శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయం ముందు ఉన్న పోచమ్మ తల్లి ఆలయం కూడా భక్తులతో కిటకిటలాడింది. అందుకు తగిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు.

## ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలు తెలుసుకోవడం
# కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

## కార్డెన్ అండ్ సెర్చ్ ముఖ్య ఉద్దేశం: ఏసిపి సదానందం

**కోహెడ:** ప్రజల రక్షణ మరియు ప్రజలకు సెన్సాఫ్ సెక్యూరిటీ భద్రతాభావం కలిగించడం గురించి కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం.పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం బస్వాపూర్ గ్రామపంచాయతీ మధిర గ్రామం జ్యోతి రామ్ నాయక్ తండాలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం హుస్నాబాద్ ఏసిపి సదానందం, ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించి. ఈ సందర్భంగా తండా ప్రజలతో మాట్లాడి రక్షణ పరంగా తీసుకోవలసిన చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా హుస్నాబాద్ ఏసిపి సదానందం మాట్లాడుతూ. ప్రజలకు భద్రతాభావం సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి మరియు ప్రజల యొక్క సమస్యలు నేరుగా తెలుసుకొనే అవకాశం ఉంటుందని, పట్టణాలలో కాలనీలో గ్రామంలో ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు కానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని, కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని తెలిపినారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరియు సైబర్ నేరాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.



మహిళల రక్షణకు చట్టాలు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. నూతన చట్టాల గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎలాంటి పేపర్లు లేని మోటార్ సైకిల్స్ 22, స్వాధీనం చేసుకోవడం జరిగింది.వాటికి సంబంధించిన పత్రాలు చూపించి తీసుకొని వెళ్లవచ్చని సూచించారు.ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వారి యొక్క వాహనాలకు ఆర్ సి, ఇన్సూరెన్స్, మరియు డ్రైవింగ్ లైసెన్స్ కలిగివుండాలని తెలిపారు, ఎలాంటి పత్రాలు లేని వాహనాలు నడపవద్దని నడిపేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపినారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, ఈ మధ్యకాలంలో హెల్మెట్ లేక కొందరు యువకులు రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగిందని హెల్మెట్ భారంగా కాకుండా బాధ్యతగా భావించి ధరించాలని సూచించారు.గ్రామంలోఎవరైనా అనుమానస్పదంగా తిరుగుతూ, తిరుగుతున్న మరియు గ్రామంలో చుట్టుపక్కల గ్రామంలో ప్రభుత్వం నిషేధించిన గంజాయి, గుట్కాలు అమ్ముతున్నా కలిగి ఉన్న వారి సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలపాలని లేద డయల్ 100 కాల్ కు ఫోన్ చేసినాచో వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.వాట్సఅప్ లలో అనుమానాస్పదంగా వచ్చే బ్లూ కలర్ మెసేజ్లను క్లిక్ చేయకూడదు సైబర్ నేరం జరిగిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్లు 1930 డయల్ 100, కాల్ వివరాలు తెలియపరచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, కోహెడ ఎస్ఐ అభిలాష్, సర్కిల్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పి-4 విధానాన్ని అధికారులు ప్రత్యేక శ్రద్ధతో అమలు చేయాలి

**కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**

**బద్వేలు :** కడప జిల్లాలో పీ-4 పథకానికి సంబంధించి నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం బంగారు కుటుంబాల మ్యాపింగ్,దత్తత ప్రక్రియను అధికారులు ప్రత్యేక శ్రద్ధతో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులకు సూచించారు.రాష్ట్ర రాజధాని అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో.. పలు అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక కాలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు జేసి అదితి సింగ్ తో కలసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి హాజరయ్యారు. వీసీ ద్వారా..రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ కావేటి విజయానంద్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న %ూ%4 పాలసీ,గ్రామ సభలు అసెస్మెంట్ సర్వేలు, వంటి అంశాలపై జిల్లా కలెక్టర్లు చొరవ చూపాలన్నారు.పి 4 బంగారు కుటుంబాల దత్తత, మండలాల దత్తత,గ్రామాల దత్తత,ఆర్థిక అవసరాలు తీర్చే విధంగా యాక్షన్ ప్లాన్ తయారు చేయడం జరిగిందన్నారు.ఆగస్టు 15 తేదీ నాటికి



15లక్షల బంగారు కుటుంబాలు గుర్తించడానికి లక్ష్యంగా నిర్దేశించుకోగా ఇప్పటికీ 10.10 లక్షల బంగారు కుటుంబాలు, మార్గదర్శులను 1.12 లక్షలు గుర్తించి 67% పూర్తయిందని ఈ సందర్భంగా కలెక్టర్లకు అభినందనలు తెలిపారు. మిగిలి ఉన్న లక్ష్యాన్ని సకాలంలో పూర్తి చేయాలన్నారు.ఎన్టీఆర్ బరోసా పెన్షన్, రెవెన్యూ సేవలు,వైద్య సేవలు,దేవాలయాలు సేవలు వంటి ప్రభుత్వ పథకాలు సేవలపై ఐ వి ఆర్ ఎస్, ద్వారా ప్రజల నుంచి సేకరిస్తున్న ప్రజాస్పందనపై ఆయా జిల్లాల వారిగా సమీక్షలు చేసి పాజిటివ్ పర్సెప్షన్ పెంచాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు.జిల్లాలలో పారిశ్రామిక అభివృద్ధి కి అవరోధాలు రాకుండా అందుకు సంబంధించిన ఎన్ ఓ సిలు,ఇతర రెవెన్యూ అంశాలలో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలన్నారు.యూరియా పంపిణీ లో ఎక్కడా సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు.వీసి అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ....జిల్లాలో గ్రామసభల ద్వారా నిర్వహిస్తున్న అసెస్మెంట్ సర్వే త్వరతగతిన పూర్తి అవ్వాలన్నారు.డాక్యుమెంట్స్ అప్లోడ్ పెండింగ్ లేకుండా చూడాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతతో అమలు చేస్తున్న జీరో పావర్టీ, %ూ%4పాలసీ, బంగారుకుటుంబాలు, మార్గదర్శులు,గ్రామ సభలు వంటి అంశాలపై అధికారులు దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలో యూరియా లో పంపిణీ లో ఎక్కడా సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి రైతుల ఖాతాలో అన్నదాత సుఖీభవ పతక నగదు జమ కావాలని ఈ అంశంలో ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలన్నారు.ప్రభుత్వ పథకాలు సేవలు అందించడంలో ప్రజల నుంచి సానుకూలత పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

VaarthaTarangalu Printed Published Edited and Owned by K.A.Vijayaraju Printed at SR Publications,Amberpet,Hyderabad. Published from PRME Home.Old Bus Stand Road Mahabubnagar - 509001 ,Editor K.A.Vijayaraju Ph.08542-222208 ,Website: www.vaarthatarangalu.com,Email: vtarangalu_222208@rediffmail.com,RNI.NO:APTEL 2004/14137